ఆంధ్రసచిత్రవారపత్రిక



2-2-73

50 పైసలు


కృష్ణ సమర్పించు
శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ పిక్చర్స్
మంచివాళ్ళకు మంచివాడు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం:
కె.యస్.ఆర్.దాస్
నిర్మాత:
యస్.భావనారాయణ
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: వి.యస్.ఆర్.స్వామి W.I.C.A., సంగీతం: సత్యం
ఆంధ్ర: పూర్ణా పిక్చర్స్ సీడెడ్: నవభారత్ ఫిలిమ్స్ నైజాం: శ్రీ తారకరామ ఫిలిమ్స్ మైసూరు: విజయపిక్చర్స్ సర్క్యూట్
NVKR


బెంగాల్ లేంప్సు
ఫ్లూరసెంట్
ట్యూబులు
ఎక్క డెక్కడ ప్రకాశవంతమైన
వెలుగు కావాలో అక్కడంతా అవసరం
జి.ఏ.పరశురామ్ & కో., హైదరాబాద్-4(A.P.)

హైదరాబాద్ నోట్ బుక్

హైదరాబాద్ నోట్‌బుక్‌లో తిరుమల రామచంద్రగారు కొన్ని విషయాలు అతిశయోక్తులుగా రాస్తూ ఉంటారు. అసలు ఈ శీర్షిక ఉద్దేశం కొన్ని సంస్థలను, వ్యక్తులను పొగడటానికేనేమో!

ఒషీర్‌బాబాను గురించి 19—1—73 సంచికలో వ్రాశారు మన మనస్సును బాలశిక్షగా చదివేస్తారుట' ఇది శుద్ధ అతిశయోక్తి. బాబా గారితో ఒకటికి రెండుసార్లు పరిచయం ఉన్న తరువాతనే ఇది రాశాను. ముఖ్యంగా ప్రశ్నలకు సమాధానం ఇచ్చేటప్పుడు బాబాగారు ఏదో ఒకటి చెప్తూ ఉంటారు ఒకసారి చెప్పిన దానికి ఇంకోసారి చెప్పిన దానికి పొంతన ఉండదు బాబాలను గురించి డాక్టరు మిత్రాగారి పుస్తకం 'ఆలోచించండి' చదివితే అర్థం అవుతుంది

జె. భవాని, (హైదరాబాదు)

* జవాబు :—ఇది వారి అనుభవం కావచ్చు. (పలుపురి) అనుభవం నేను చెప్పినటిదే.

—తి రా

* * *

8—12—72 తేది సంచికలో తిరుమల రామచంద్రగారు చెన్నారెడ్డిగారిని గురించి కొన్ని వాక్యములు వ్రాసి తమ స్థితిని దిగజార్చుకొన్నారు రెడ్డిగారు పదవి భ్రష్టులగుటకు కారణము తెలంగాణా ఉద్యమము నడిపిన తీరు తెన్నులు. మళ్లీ కాంగ్రెసులో చేరిపోవడం తెలిసివుండీ కూడా ఇలాంటి

ఉత్తరాలు

నాయకులు దేశానికి అవసరం అని రాయటం శోచనీయం. రెండు నాలుకలతో మాట్లాడటం రాజనీతా! ఇలా వెంకట్రావుతో పోల్చి ఆయన ఆత్మకు శాంతి లేకుండా చేశారు.

—షేక్ మదార్ (గుంటూరు)

వ్యాసాలు

ప్రస్తుతం ఇందిరాగాంధిగారి ప్రవర్తన ఎలా ఉన్నది అనగా వెనుకటి కెవరో 'గోటితో పోవుదానికి గొడ్డలిని ఉపయోగించిరి' అన్న సామెతను మన ప్రధానిగారు అక్షరాలా పాటించిరి ఆంధ్రులు మొట్టమొదట ముల్కీ నిబంధనలను రద్దు చేయమని సౌమ్యంగా విన్నవించుకొనిరి. కాని అమ్మగారు ఒప్పుకొనక రద్దు పరచనట్లు కనపడగా ఆంధ్రులు ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని లేవదీరి. ఇదంతయు ఆమె, ఆమె నియమించిన ముఖ్యమంత్రిగారి 'ఢిల్లీ మంతనాలు' అనే వాటికి నిదర్శనము. ప్రధాని, ముఖ్యమంత్రిగార్ల ప్రవర్తనలు యాహ్యాఖాన్ టిక్కాఖాన్‌లను గుర్తుకు తెస్తున్నాయి నిదర్శనము అనంతపురం, తెనాలి, విజయవాడ, ఆదోని పట్టణములలో జరిగిన విచక్షణారహితమైన సి ఆర్ పి వారి కాల్పులు

ఇక ముఖ్యమంత్రిగారి అవస్థ ఎలా వున్నదనగా ప్రస్తుతము ఆయనగారు ఆంధ్రా అంతటికీ అనగా 21 జిల్లాలకు అధికారి. ఆంధ్రాను విడదీస్తే ఆంధ్రాలో ఆయననెవ్వరు పలుకరించరు పోతే తెలంగాణా 9 జిల్లాలకు వాళ్ళు ఎన్నుకుంటే ముఖ్యమంత్రిపదవి నలంకరించగలరు, లేదా ఇంట్లో ఉండవలసి వస్తుందేమోనన్న భయంతో ఆంధ్రాను విడదీయు ప్రశ్నే లేదని, తన జగన్నాథ రథచక్రాలకు ఎవరూ అడ్డు రాకూడదంటూ, వస్తే తను ప్రయోగించటానికి ఆయుధాలలాంటి ఇందిరమ్మ ఆర్డర్స్ ఉన్నాయంటూ, అవసరమని, అనవసరముగా అమ్మగారి ప్రభుత్వమిచ్చిన అనుమతి పత్రం సీజన్‌టిక్కెట్‌తో రెండు రాజధానులమధ్య విమానంలో తిరుగుతూ, ప్రత్యేక ఆంధ్రవాదులు తమమైఖరిని మార్చుకొనకపోతే, సామ, దాన, దండోపాయ విధానాలను అవలంభిస్తానని ప్రజలను భయపెట్టటం ఆయనకు ఎలా సబబుగా ఉన్నదో ఆంధ్రప్రజలకు అర్థము కాకున్నది.

మొన్నటివరకు ఊరుకున్న ఆంధ్ర కమ్యూనిస్టులు తమ ప్రత్యేకత గుర్తింపు చేసుకొనుటకు సమైక్యతావాదులమనే ముసుగు కప్పుకొనుట చాలా శోచనీయమైనది

మన ప్రధానిగారు కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభలలో ప్రసంగిస్తూ 'ప్రజలందరు మా యజమానులు మనమందరము వారి సేవకులము' అని ప్రసంగించారు కాని ఆమె ప్రస్తుతప్రవర్తన 'ప్రజలు మన సేవకులు మనము వారికి యజమానులమనే నాయకుల మన్నట్లు గా' ప్రవర్తిస్తూ ప్రవర్తింప చేయుచున్నదనుటకు ఆంధ్రాయే నిదర్శనము. రెండుప్రాంతాలవారూ మంచిగా విడిపోవ దలచుకొన్నారు. ఇలాగే ఇంకాస్త కాలము జరిగితే వారిద్దరు తగువులాడుకోవలసి వస్తుంది. కావున ఆమెగారు, ఆయనగారు ఇకనైనా ఈ అమానుష హింసాపద్ధతులను మార్చుకోవాలని కోరుతూ త్వరలో ఆంధ్రా తెలంగాణాలను వేరు పరచవలసినదిగా ప్రార్థిస్తున్నాను

—కామని వేణుగోపాలరెడ్డి, (కోవెలకుంట్ల)

* * *

మీరు ప్రచురించిన (29—12—72) 'లాలా దావిలో లంతోట' చాలా విపరీతంగా వుంది. దానిని వ్రాసిన మధుగారు వివరాలన్నింటిని ఎక్కడినుండి సేకరించారో, ఆధారాలు ఏవిటో తెలుపగలరు వివాన్ని మీరు మీ పత్రికలో ఈవిధంగా కప్పిపుచ్చడం ఏమంత ఆరోగ్యకరం కాదు. ముల్కీ రూలు యొక్క పుట్టు పూర్వోత్తరాలు ఆమూలాగ్రంగా తెలిసిన ఏ పత్రిక, ఏమనిషి ఈ విధంగా ప్రచురించరు. మరియు వ్రాయరు మాకు జరిగిన అన్యాయాలకు నిదర్శనం 1969 లో జరిగిన 'తెలంగాణా ఉద్యమం'ను అప్పుడే అందరూ మరచిపోయినట్లు వున్నది సినద్ది

రాచకొండ శ్రీధర్, కె. శ్రీనాథ్, యం రాజశేఖర్, (హైదరాబాదు)

* * *

కావలెను

ఈ క్రింది స్థలములలో ఆంధ్రపత్రిక, ఆంధ్రసచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు ధరావతు కట్టగల న్యూస్ ఏజంట్లు కావలెను.

ఊరు	జిల్లా
బూర్గంపహాడ్	ఖమ్మం.
నేలకొండపల్లి	,,
మణుగూరు	,,
అశ్వారావుపేట	,,
రామన్నపేట	నల్గొండ
ఆంధ్రవల్లి	
కల్వకుర్తి	మహబూబ్‌నగర్
వనపర్తి	,,
కోటగిరి	నిజామాబాదు

వివరములకు :

మేనేజరు

ఆంధ్రపత్రిక

మద్రాసు



రైతు సోదరులారా!

అధిక పంట!

అధిక లాభం!

అత్యధికమైన పోషక పదార్థాలు తగు పాళ్లతో, ఆదా చేకూర్చేలా

సరిక్రొత్త గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14

అన్ని పైరులకు అనువైనది. ఎరువు నిమిత్తం చేసే ప్రతి రూపాయి ఖర్చుకు అధికంగా పోషక పదార్థాలను అందించేది. చిన్న చిన్న గుళ్లగావుండి పొలంలో చల్లటానికి బహు వీలుగా వుండేది. రవాణా, నిల్వల విషయంలో ఆదా చేకూర్చేది.

లాభసాటి గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14

భాస్వరామ్లం ఎక్కువగా అవసరమైన, వేరుశెనగ వంటి పైరులు, మిర్చి, పొగాకు బంగాళాదుంప, కొన్ని దేశవాళీ వరి రకములు, ప్రత్తి మరియు చెరుకు గింజల పైరులకు సాటిలేని మేటి ఎరువు ఈ క్రొత్త గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14!

ఇతర వివరములకు
మీకు దగ్గరలోనున్న కోరమాండల్/
షా వ్యాలెస్ ప్రతినిధులను సంప్రదించండి.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్
లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3

వేనుకు
చేవ,
రైతుకు
రొఖ్ఖం —
గ్రోమోర్

AIYARS-CF. 369 TL

ఉత్తరాలు

పాఠకుల లేఖలలో (2..12.72) తెలంగాణా నుండి బహిష్కరింపబడిన యొక సోదరుడు వ్రాసిన లేఖను చదివి నేను చాలా చలించినాను. కాని అతను వ్రాసిన లేఖలకి ఇతరరాష్ట్ర ప్రజలను "ఆంధ్ర" నుండి బహిష్కరించి ప్రభుత్వం కళ్ళుతెరిపించాలని వ్రాసినారు. అతను పడ్డ బాధను బట్టి అతను అలా వ్రాసివుండవచ్చు. అదిమానవసహజం. అతన్నట్లు ఇతర రాష్ట్రాలనుండి మనకు సానుభూతి రావడం లేదు. ఇతర రాష్ట్ర ప్రజలను బహిష్కరిస్తే మరి ఇతర రాష్ట్రాలనుండి ఆంధ్రులను బహిష్కరించరా? ప్రతి రాష్ట్రంలోను ఆంధ్రులు వేలకు వేలున్నారు. అందుచే నాఉద్దేశ్యములో మనల్ని ఎవరయితే బాధపెట్టినారో వాళ్ళమీద ప్రతీకారం తీర్చుకొని పి. వి. అండ్ కంపెనీ కళ్ళు మరియు ఇందిరమ్మ కళ్ళు తెరిపించాలి.

ఈ ఉద్యమానికి మద్దతుగా రాజీనామా చేసిన మంత్రులకి, మద్దతు ప్రకటించిన ఎం. ఎల్.ఏ.లకు, ఎం. పి.లకు జిల్లా పరిషత్ అధ్యక్షులకు ఇతరులకు నా ధన్యవాదములు. ఇందిరమ్మని, పి. వి.ని ఎదిరించినను, విధికి ఎదురు తిరగలేక తను కనిన కలలు నిజమవకముందే స్వర్గస్థులైన కాకాని వెంకటరత్నం గారి ఆత్మకు శాంతి చేకూర్చుమని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఈ పోరాటములో తెనాలి, ఒంగోలు, ఆదోని, విజయవాడ, అనంతపురంలలో వీరస్వర్గము నలంకరించిన సోదరులకు నా జోహార్లు. ఈ ఉద్యమంలో పాల్గొన్న రాజకీయ నాయకులకు విద్యార్థి సోదరులకు, సోదరీమణులకు, ఎన్. జి. వో. లకు, డాక్టర్లకు, మరియు

(13వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 2-2-73
శ్రీపరిధావినామ సం॥ పౌష్య॥ బ॥ అష్టమి
సంపుటము : 66 సంచిక : 20
స్థాపితం 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1
విడి ప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం : నటి జయలలిత

(ఫొటో : శ్రీ అర్జునరావు)

తెల్లవెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ మా "కేశ్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల వెంట్రుకలు నల్లవిగామార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధి పరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

Prem Trading Co. (V.N.)
P.O. Katri Sarai (Gaya)

35 సం॥ అనుభవం

పరిబీజము బుడ్డలు బీజకుల్లు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును

రే అండ్ కో ఆసుపత్రి

గౌలిగూడ సిటీబస్ డిపో ఎదుట, దాన్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్ : 42870 ఇంటి ఫోన్ : 38544

బేబీటోన్
గ్రైప్ మిక్చర్



ఎంతో దేని మీదాదే. ఇంతలోనే ఆరు పళ్ళు వచ్చేశాయి. ఎంతో సరదాగా వున్నాడు.
ఆరోగ్యసూచకమైన ఆకలి. గాఢ నిద్రపోతాడు, కాని కడుపునొప్పా?
అది తగ్గటం ఎంతో సేపు కాదులెండి.
బేబీటోన్ గ్రైప్ మిక్చర్‌కు ధన్యవాదాలు.

స్టాకిస్టు : ABC వారి ఉత్పత్తి.
అమర్ శోబ పోస్టు బాక్సు 518, మద్రాసు-3
పోస్టు బాక్సు 16460 బొంబాయి-16

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేపనముతో చికిత్సను పొందండి - శస్త్రచికిత్స అవసరములేదు!

Bensons-2141.TEL


అయినా, ఆ ఓడ నిలుస్తుందా?
ఆంధ్ర ప్రజల ఆందోళన
ఆంధ్రలో కేంద్రం అసమర్థ విధానాలు
ఒకళ్ల చేతులలో కీలుబొమ్మలా ఉండేకంటే అధికారంలో లేకుంటేనే మంచిది
వేర్పాటు ఉద్యమం
ఆంధ్రలో నా పరిష్కారానికి తిరుగు లేదు
ప్రత్యేక రాష్ట్రం వీల్లేదు. మంత్రివర్గం మార్పు కుదరదు రాష్ట్రపతి పాలన పెట్టడానికి అంగీకరించను
ఆహా కాదు, రాష్ట్రపతి పాలన అవసరం
బహుశా ప్రత్యేక రాష్ట్రం కూడా అవసరమవుతుందేమో!
ఆంధ్రలో సంక్షోభం - ప్రధాన మంత్రి

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

ఆశా బలవతీ రాజన్...

అన్ని ఆందోళనలకు అగ్రస్థానమయినట్టే, అద్భుతాలకూ ఆటపట్టయింది, ఆంధ్రప్రదేశ్. ఒకరికి తెలియకుండా ఒకరు ఎత్తులపై ఎత్తులు వేయడం, పత్రికలవారడిగితే, ఆశ్చర్యాన్ని తప్పించుకోడానికి అబద్ధాలవంటివి చెప్పడం, లేకపోతే అప్పింపుక తిరగడం నాయకులయినవారికి అలవాటయిపోయింది. 'మిర్జా పర్దాలలో కూచుని అగ్రగ్రస్థానికి వెళ్ళి ఏవేవో వ్యాఖ్యలు చేయగా, చంద్రజిత్తు, రాజధానే వదలకుండా, ఆంధ్రప్రాంతాన్ని దివ్యదృష్టితో చూచి, ఇంద్రజిత్తులాగా మాయమైపోయి నర్మెలతో రిమార్కులు పాస్ చేశాడు పాపం!' అన్నారు ఒక విస్మృతపాతి అయిన నాయకుడు. ఇదేపోక్ కాంగ్రెస్ సంఘాన్ని రద్దుచేయడం, అత్యంతలోనే మంత్రివర్గంలోని ఖాళీలను నింపడం ఇదంతా మామగారి వైద్యం సామెతను జ్ఞాపకం చేస్తాయని ఒకరు అనగా, మరొకరు భారత శ్లోకం ఉదాహరించారు

> "గతే భీష్మే, హతే ద్రోణే
> కర్ణేచ విని పాతితే,
> ఆశా బలవతీ రాజన్
> శల్యో జేష్యతి పాండవాన్"

అని భీష్ముడు వెళ్ళిపోయాడు, ద్రోణుడు చచ్చాడు. కర్ణుడు కూలిపోయాడు, రాజా,- నీకు ఎంత ఆశ, శల్యుడు పాండవులను గెలుస్తాడు అని— అన్నాడట సంజయుడు ధృతరాష్ట్రునితో. సమైక్య స్థాపన ఎత్తులతో అవుతుందా? చంకలో దుడ్డు, శరణార్థి అన్న సామెతగా ఇతరులపై లేని ఆంక్షలన్నీ పాటి తెలుగువానిపైనే ఉండా! సమానంగా చూస్తాము అంటే ఎట్లా కుదురుతుంది? శ్రీ బసిరెడ్డిగారు చెప్పినట్లు తెలంగాణా నాయకుల సౌకర్య వాంఛలు పానకాలరాయని స్వరూపం ధరిస్తే, ఏలా? గొప్ప మార్పు జరుగబోయేప్పుడు కలిగేవన్నీ కలుగుతున్నాయి గనుక, విభజన తప్పదనడం ప్రతిహారి హృదయానికి తెలుస్తూనే వుంది.

శ్రీ సంజీవరెడ్డి మంచిమాట

శ్రీ సంజీవరెడ్డి ఇన్నాళ్ళ మౌనం వదలి ముత్యమట్లా మాట పలికినందుకు జంట నగరాల పౌరులు సంతోషం ప్రకటించారు. ఈ సమయంలోనే కాకతాళీయంగా భాషా రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం సభ్యుడు డాక్టర్ కుంజ్రూ చేసిన ప్రకటన కూడా అందరికీ ఆనందం కలిగించింది. ఆంధ్ర రాష్ట్రం విడదీస్తే, విదర్భరాదా?— అంటే, వస్తే కొంప మునిగిందేమన్నారు కుంజ్రూ. బలవంతపు మాఘస్నానాలూ, బలవంతపు బ్రాహ్మణార్థాలూ ఈ కాలంలోనూ ఎందుకు చెప్పండి? శ్రీ సంజీవరెడ్డి అన్నట్లు విడిపోదలిస్తే, సంతోషంతో విడిపోవడం భావ్యం



శ్రీ వేదాంతం సత్యనారాయణ బృందంవారు ఇటీవల హైదరాబాదులోని రవీంద్ర భారతిలో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు.

కాని, కొట్టుకొని, రక్కుకొని, ఆ గాయాలు మానేవరకు మూలుగుతూ, మానిన తర్వాత మచ్చలు చూసుకుంటూ తెచ్చిపోతూ— ఎందుకిదంతా? శ్రీ సంజీవరెడ్డి అన్నట్లు ఈ తరం కక్షలు, పక్షాలు లేకుండా వచ్చే తరం వారయినా సుఖశాంతులతో మనుగడ సాగించాలంటే, వేర్పాటు ప్రశాంతంగా జరుగడం అవసరం.

సంస్కృత జర్నలిస్ట్

పత్రికారచనే మనకు కొత్త వృత్తి: 'ఇదేమిటి వృత్తిరా?' ఒక పాండిత్యం 'దు. పచారీకొట్టులాగ ప్రతిదీ, పుచ్చింది చచ్చింది సేకరించుకోడం, గట్టిగా రెండు ప్రశ్నలు వేస్తే సమాధానం సున్న. నార్తల శీర్షికలు చూద్దామా, గ్రామీణ మహిళలకు పరపతి సౌకర్యాలువంటి అపభ్రంశాలు— అనేది మా అమ్మ జానకమ్మ. ఇక సంస్కృతంలో జర్నలిజమంటే, వింతే కదా! కాని, ఆ వింతను పంతంకొద్దీ వేయి ముక్కలు చేసినవాడు సంస్కృత పక్షపత్రిక 'శారదా' సంపాదకుడు శ్రీ వసంతగాడ్గిల్. గాడ్గిల్ అసలు సిసలైన జర్నలిస్ట్. అనర్గళంగా సంస్కృతంలో ప్రసంగిస్తాడు; గంటలతరబడి. బజారుగుంతలు మొదలుకొని, బ్రహ్మాండంవరకు ఉపన్యాస విషయాలు మనకు మాతృభాషలోనే తోచని దైనందిన వ్యవహారపదాలూ ఆయనకు సురభారతిలో తోస్తాయి. ఆయన రోడ్డు రవాణా వ్యవస్థ బాగోగులు పరిశీలించడానికి నియమించిన సంఘంలో సభ్యుడుగా భారతదేశం పర్యటిస్తూ, జనవరి మొదటివారంలో హైదరాబాద్‌కు వచ్చి, హిందీ ఆర్ట్స్ కాలేజీ భవనంలో సురభారతి సమితి ఏర్పాటుచేసిన సమావేశంలో 'సంస్కృత మందాకినీ' అనే విషయమై ప్రసంగించినప్పుడు, శ్రోతలు ఆ మందాకినిలో సగ్గ గంగతానాలు చేశారంటే ఏమీ అతిశయోక్తి

లేదు. అధ్యక్షత వహించిన మహా విద్వాం సుడు శ్రీ వీరేశ్వరశాస్త్రి డొంగ్రేగారే గాడ్గిల్ ప్రసంగ ప్రాభవానికి అబ్బుర పోయాడు.

స్వావలంబన ప్రదర్శనం

రాజధానిలో జరుగుతున్న ఎగ్జిబిషన్‌లో భాగంగా ఏర్పాటు చేయబడిన 'స్వావలంబనం వైపు 25 సంవత్సరాల యాత్ర' ప్రదర్శనం యువకులకు చాల ప్రోత్సాహమిస్తున్నది. ఈ ప్రదర్శనం స్వాతంత్ర్య రజతోత్సవం దృష్ట్యా ప్రత్యేకంగా ఏర్పాటు

...ఇంక ఇప్పుడు!



ఈ తలనొప్పి మాత్ర మాత్రమే కలిగి ఉంది — హెచ్చు శక్తి + రక్షణ

హెచ్చు శక్తి ఎందుకంటే, అవేదన్ ప్లస్‌లో బాధను తొలగించే అదనపు పదార్థములు ఉన్నాయి. అవి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా, ఉపశమనమును కలిగిస్తుంది.

రక్షణ ఎందుకంటే, అవేదన్ ప్లస్‌లో చాల కాలము వాడినా హానికరమైన చెడు ఫలితములను కలిగించే పదార్థములు ఏవీ లేవు.

తలనొప్పి, జలుబు, ఫ్లూ, ఒంటి నొప్పి, పంటి నొప్పి మరియు బహిష్టు రోజులలో
అవేదన్ ప్లస్‌ను వేసుకోండి.

మోతాదు: ఒకే ఒక బిళ్ల చాలును (నొప్పి తీవ్రముగా ఉంటే రెండు బిళ్లలు వేసుకోండి).
20 బిళ్లల కుటుంబ ప్యాకులో కూడ లభిస్తోంది.

Shilpi HPMA-2/72 Tel

SQUIBB® SARABHAI CHEMICALS

avedan® plus

ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని లైసెన్సుడు ఉపయోగదారులు: కరంచంద్ ప్రేమచంద్ ప్రైవేట్ లిమిటెడ్.

కార్యసిద్ధి దండకము

ఓహో 'సిఫార్సు' కార్యసిద్ధికి రాజా, నేనొక ఆంధ్రుడను, కార్య ధురంధరుడను. నా కార్యసిద్ధికై నిను వేడుచున్నాను, నీ మహత్వంబు నే నతి సులభముగన్ గ్రహించి, నీ మహిమలన్ నేను కళ్ళార తిలకించి, నీ ప్రతిభ నా చెవుల కానందమొందింప, నిన్నెదుర్కొనుశక్తి యిలలో లేదని యెంచి, నీ మీద నే దండకం బొక్కటం చెప్పనూహించితిన్, నాపై కృపన్ జూపవే నీ ప్రభావమున్ సరస్వతికి జూపించి వాక్సుద్ధి నాకు గలుగన్ జేయవే, నీశక్తి మూలముగా, విఘ్నాధిపతి కృప నాపైన కల్గగా, యీ దండకంబున కెట్టి అడ్డు లేకుండ జేయవే, నన్ను దయన్ జూడవే, నా కోర్కె తీర్పవే కలియుగంబును నడుపు శక్తి నీవేగదా, నీవు లేకున్న సర్వంబు పూజ్యంబు గాదే. దయామయా, నా శక్తి గొప్పదని విర్రవీగెడి జనులు నీ లీలన్ జూసి జడుసు కొందురుగాదే, కాగల కార్యంబు చెడగొట్టుటకుగాని చెడగల కార్యంబు చేకూర్చుటకుగాని, నిన్ను మించినవారు లెవ్వరున్నారొకో, కార్యముల చేకూర్చి కోర్కెలన్ తీర్చుటకు, కావలసిన దొక చిన్న సిఫార్సు చీటిగదా! కాలేజిలో సీటు తెప్పించుటకుగాని, పరీక్షలో పాసు చేయించుటకుగాని, నీ కృప వర్షించి చేసికొనుటను నూని కష్టపడి చదువుట కొరగాని పనిగాదే, ఆఫీసర్ల కృప గల్గుటకు వలసినది, అమ్మగా రొనరించు చిన్న సిఫార్సేకదా, షుగర్ పర్మిటు మొదలు పాస్‌పోర్టుల వరకు నీ దిక్కులేకున్న సాధించుటే సున్న, నిన్నెదుర్కొనగల మార్గమే పూజ్యంబు నీ కత్తి కెదురొడ్డు శక్తియే శూన్యంబు, కలియుగంబున కంత నీవె సామ్రాట్‌గదా, యీనాడు, యీయిలన్ నీ కటాక్షంబు యెవ్వరికైనను యెంతో ముఖ్యంబొకో, నిన్ను స్మరించిన చాలు స్వర్గసుఖములు దొరకు, నిన్ను వలదన్నచో నరకముల్ ప్రాప్తించు పంచాయితి మొదలు పార్లమెంటులో వరకు పదవుల నిచ్చేటి ప్రథమదేవత నీవు యీ యుగపు ట్రిక్కులలో ఆదిశక్తివి నీవు, దైవ దర్శనములు దేశయాత్రలు కూడ, నీ ప్రాపు వున్నచో అత్యంత సులభవౌ, నీ కృపే లేకున్న బహుకష్ట సాధ్యవౌ, విఘ్నముల కధిపతి వినాయకుడు గూడ నీ మహిమలన్ జూసి జడుసుకొనెగాదటె, ప్యూను పని మొదలుకొని మంత్రి పదవుల వరకు, నీ సాయమున్నచో యిట్టే చేజిక్కునే, నిన్ను కాదన్నచో అట్టే చేజారునే, ఆదిదేవుండయిన ఆ బొజ్జగణపయ్య నీశక్తిన్ గాదటే విఘ్నముల సడలించు, అతడు తలచిన పనుల నాపివేయుటగాని, తాను ఒల్లని పనుల జరిపించుటకుగాని, నీ శక్తికొక నిమిషమాత్రంబు వలయునా, అట్టి నీ మహిమలన్ తెలుప నాతరమా, నిన్ను స్మరించినన్ వుద్యోగముల్ దొరకు నిన్ను పూజించినన్ ప్రమోషనలు గలుగు, నిన్ను సేవించినన్ కార్యసిద్ధి జరుగు నిన్ను శరణనన్నచో స్వర్గ సుఖములు దొరకు, కాకాలు, సోపులు, లంచాలు, బహుమతులు, మామూళ్ళు, మ్యామ్యాలు, యిలలోన నీ పూజ ద్రవ్యములు గాదటే, నీవు అడుగిడనట్టి స్థలమెందుయును లేదు, నీ ప్రభావము లేక కార్యమేచటను గాదు, త్రికరణ శుద్ధిగా మూడువేళల యందు, నిన్ను ధ్యానించిన వాని పాపముల్ బాయునే, భయంబుల్ దీరునే, భాగ్యముల్ కల్గునే, సకల సంపదల్ కల్గునే, నాపైన్ కృపజూపి, దయాదృష్టి వీక్షించి నన్నేలు నాస్వామి ఓ కృపాకరా, ఓ దీన దయాళా, ఓ భక్తమందారా, ఓ పుణ్యసంచారా, ఓ ధీరా, నీవే సమస్తంబు నీవే, నమస్తే, నమస్తే నమః.

—దూర్జటి వాసంతి

చేశారు. స్వాతంత్ర్యాత్పూర్వ దుస్థితి భూమిక, స్వాతంత్ర్యానంతరం దేశం సాధించిన వివిధ విజయాల వర్ణనాత్మకంగా వున్న ఈ ప్రదర్శనం విజ్ఞాన వినోదాలు కలిగిస్తూ, ఎగ్జిబిషన్ నిర్వాహకుల సముచిత రుచికి తార్కాణగా వుంది

అనురూప దాంపత్యం పోటీ

ఆంధ్రప్రదేశ్ శిశుసంక్షేమ సంఘం జనవరి మొదటివారంలో సరూ బాగ్‌లో ఏర్పాటుచేసి అనురూప దాంపత్యం (మేడ్ ఫర్ ఈచ్ అదర్) తొలిదశ పోటీలో ప్రథములుగా వచ్చిన శ్రీ ప్రసన్నకుమార్ పాల్ దంపతులకు, ఇతరులకు ప్రముఖ చలనచిత్ర నటీమణి శ్రీమతి కాంచన బహుమతులు ఇచ్చారు. అనురూపతతోపాటు అనుగుణతకూడ ఉండడం అవసరమని ఒక ప్రేక్షకుడు వ్యాఖ్య చేశారు. 'కాదయ్యా అనురూపత మొదలు, తర్వాత తక్కినవి. సారూప్యం తర్వాతనే కదా, సాయుజ్యం' అన్నారు మరొకరు.

ఉపశ్రుతి

'కర్నూలువదలి హైదరాబాద్‌కు బాగ యిందే మనకు!' అని పశ్చాత్తాపం ప్రకటించాడు ఒక ఆంధ్రప్రముఖుడు 'అరసుణ్ణిసూచి, పురుసుణ్ణి వదులుకొన్నట్టు—' అన్న సామెత మనలాటివారివల్లే పుట్టిందేమో!' అన్నాడు మరొకరు.

అవి ఇవి

నాగపూర్ గణేశన్ కల్చరల్ ఫోరమ్ నిర్వహించిన బహుభాషా నాటక పోటీలో ఆంధ్ర అసోషియేషన్ సమర్పించిన జె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వం వహించిన 'పట్టాలు తప్పిన బండి'కి (రచయిత శ్రీ రావి కొండలరావు) ద్వితీయ బహుమతి అందులో నటించిన శ్రీ వి. త్రిమూర్తికి ఉత్తమ నటుని బహుమతి కుమారి ఎస్. విజయలక్ష్మి ఉత్తమ నటి బహుమతి లభించాయి. (ఒ. ఎ.)

భిలాయిలో నాటక పోటీలు

వెంకటేశ్వర నాటక కళా పరిషత్ ఆధ్వర్యాన భిలాయినగర్‌లో 1973 మే నెల 4, 5, 6 తేదీలలో నాటికల పోటీ జరుపబడును ఇందు ఆంధ్ర, ప్రవాసాంధ్ర ప్రాంతాల ఔత్సాహిక నాటక సమాజములవారు పాల్గొనవచ్చును దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ 28—2—73


వివరాలకి —తాతా అప్పారావు, జనరల్ సెక్రటరీ, డిప్యూటీ పి. ఎమ్. ఇ. (షాప్స్) ఆఫీస్, వర్క్సు ఆఫీస్ **బిల్డింగ్—2. భిలాయి స్టీల్ ప్లాంట్, భిలాయి—1 (మధ్యప్రదేశ్.)**

క్రికెటీర్ సోల్‌కార్ ఇంగ్లండ్ టూర్ ఆటగారు, దేహదార్ఢ్యాన్ని కాపాడుకోడానికి ఫిలిప్స్ సైకిలు త్రొక్కుతారు

సోల్‌కార్‌కు బాగా తెలుసు. ఆటలేని సమయంలో తన దేహసౌష్టవం ఎంత ముఖ్యమో. ఫిలిప్స్‌మీద ప్రతి దినం ఒకసారి తిరిగి రావడం వదలుకోడు. ఉత్సాహవంతులైన యువకులకే ప్రపంచ ప్రసిద్ధి పొందిన ఫిలిప్స్. దానికొక అందము, ఠీవి వుంది. నిరంతరాయంగా, సౌకర్యంగా తిరుగుతుంది.

ఇతర ఫిలిప్స్ రకాలు:

ఫిలిప్స్ ఒలింపియా (విశిష్టమైన రకము)
ఫిలిప్స్ లేడీస్ మోడల్
ఉత్సాహవంతులైన యువకులకు ఫిలిప్స్



ఇండియాలో తయారీ:
టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు, మద్రాసు-53
ప్రొప్రైటర్లు:
ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
మద్రాసు
(ఉపయోగించుటకు రిజిష్టరు కావింపబడినవారు)



TICPH-7020

సుఖమయకుటుంబజీవితం-స్త్రీపురుషులసమానత్వం

సోవియట్ యూనియన్‌లో మహిళల జీవితాలు, అక్టోబరు విప్లవం తరువాత, సోవియట్ యూనియన్ ఆవిర్భవించిన అనంతరం అత్యద్భుతంగా మారిపోయాయి. ఏ దేశ ప్రజలలోనైనా పూర్తిగా మార్పు తీసుకు రావడానికి 50 ఏళ్ల కాలం నిజానికి చాలా తక్కువ. మహిళల విషయంలో అయితే అసలు చెప్పనవసరం లేదు. కాని, రష్యాలోను, ఇతర సోషలిస్టు రిపబ్లిక్కులలో సోషలిస్టు పాలన ప్రారంభమైన 50 సంవత్సరాల కాలంలో, పరిపాలనలో సోషలిస్టు సూత్రాలను అమలు పర్చడం ద్వారా ప్రజలకు అక్టోబర్ విప్లవ ఫలితాలను అందించాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం కృషి చేసింది.

దేశంలోని పీడిత, దళిత ప్రజలకు హక్కుల ప్రకటించడంతో ప్రపంచ చరిత్రలో ప్రప్రథమంగా సోవియట్ యూనియన్ మహిళలకు నిజమైన విముక్తి లభించింది. ఆ దేశంలోని మహిళలు నిజమైన సమానత్వం, స్వేచ్ఛ సంపాదించుకున్నారు. ఈ రోజు వారు ఎంతో ఆత్మ స్థైర్యంతో నిలబడి, సమాజ వికాసానికి కృషి చేయగలిగిన స్థితిలో వున్నారు.

సోవియట్ యూనియన్‌లో 1970 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో మహిళలు 53. 9 శాతం మంది వున్నారు. అక్టోబర్ విప్లవానికి పూర్వం కూడా మహిళల శాతం దాదాపుగా ఇంతే వుంది. విప్లవానికి పూర్వం రోజుల్లో 80 శాతం శ్రామిక మహిళలు పట్టణాలలో సంపన్నుల ఇళ్లలో పని మనుష్యులుగానూ, పల్లెలలో వ్యవసాయ కూలీలుగానూ పనిచేసే వారు. గౌరవనీయమైన ఉద్యోగాలు చేసే అవకాశాలు వారికి అసలు లేనే లేవు. కాని ఈ రోజు మహిళలు, పురుషులతో సమాన సంఖ్యలో అన్ని రంగాలలో పని చేయడమేగాక, విద్య, ఆరోగ్యం, మొదలైన కొన్ని అభివృద్ధి చెందిన రంగాలలో పూర్తిగా ఆధిపత్యం వహిస్తున్నారు. మహిళల భాగం పరిశ్రమల్లో 47 శాతం, గృహ నిర్మాణ కార్యక్రమంలో 29 శాతం, పరిపాలనా కార్యాలయాల్లో 54 శాతం, విద్యా రంగంలో 72 శాతం, ఆరోగ్య శాఖలో 86 శాతం, రెస్టారెంట్, వాణిజ్య సంస్థలో 75 శాతం, సమిష్టి, ప్రభుత్వ, వ్యవసాయ క్షేత్రాల్లో 55 శాతం మంది వుంది. ఈ వివరాలన్నీ సోవియట్ మహిళల్లో వచ్చిన అద్భుతమైన మార్పుల్ని తెలియజేస్తాయి.

అనేక దేశాల్లో మహిళలు తమ హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు ఆందోళనలు జరుపుతున్న విషయం మనం వింటున్నాం. ఎందుచేత అంటే ఆ దేశాల్లో వారి శారీరక, లేక మేధాశక్తుల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయబడటమో లేక తక్కువగా ఉపయోగించుకోవడమో జరుగుతోంది. దీని మూలంగా సమాజంలో తమ ఉనికి నిర్లక్ష్యం చేయబడుతోందని, మహిళలు భావిస్తున్నారు. దేశ జనాభాలో మహిళలు సగం, అంతకన్నా ఎక్కువ భాగం వుండి కూడా వారిని వెనుకబడిన వృత్తులకు హీన వృత్తులకు పరిమితం చేస్తే, ఆ దేశ జనాభాలో అధిక భాగం వ్యక్తుల సామర్థ్యాన్ని పొందే అవకాశం కోల్పోతూందని భావించ వలసి వస్తుంది. సోవియట్ యూనియన్‌లో ఈ సమస్య పరిష్కరించబడింది. ఎందుచేత నంటే మహిళలు కూడా పురుషులతో సమాన స్థాయిలో వున్నారు. తాము తమ దేశంలో ఒక భాగం అన్న విషయం తెలియడం వల్ల సోవియట్ మహిళలకు పాదార్థిక మానసిక సంతృప్తి వుంది.


డబ్బు పట్ల యావ, స్వంత ఆస్తి పట్ల మోజు లేని సోవియట్ యూనియన్‌లో మహిళలు మానసికంగా విముక్తి చెందారు. సమిష్టి వాద పరమార్థం నిసలైన వైయుక్తిత్వం అన్న సూక్తి సోవియట్ యూనియన్‌లో అక్షరాలా పాటించ బడింది ఇది. సోవియట్ మహిళను ప్రపథమ మహిళా వ్యోమగామిగా లేదా ఒలంపిక్స్‌లో ఉన్నత క్రీడాకారిణిగా చేయగలదు లేదా వైద్య రంగంలో అగ్రస్థానంలో లేదా విద్యా రంగంలో ప్రముఖస్థానంలో వుంచగలదు. సుప్రీం సోవియట్‌లలో సభ్యురాండ్రుగా ఈ రోజు అనేకమంది శాస్త్ర వేత్తలు, నటీమణులు, ఉపాధ్యాయినులు, వైద్యులు, గృహిణులు, మహిళా కార్మికులు, సమిష్టి వ్యవసాయదారులు ఎన్నికవుతున్నారు.

సోవియట్ యూనియన్‌లో కూడా మహిళలకు సమస్యలు లేకపోలేదు. కుటుంబంలోని ఇతర సభ్యులతో ముఖ్యంగా భర్త అభిప్రాయాలతో సరిపుచ్చుకోవడం, కుటుంబ ఆదాయం, ఇతర సౌకర్యాలను దృష్టిలో వుంచుకుని, కుటుంబం యొక్క సైజు నిర్ణయించుకోవడం మొదలైనవి. మొదటి సమస్యను తీసుకుంటే సోవియట్ యూనియన్ దానిని విజయవంతంగా పరిష్కరించింది. కుటుంబ ప్రయోజనాల్ని పరి రక్షించాలని నిర్ణయం చేస్తూ 1968లో సోవియట్ ప్రభుత్వం ఒక చట్టం చేయడంతో అనేక మంది యువకులు తమకుటుంబ జీవితాలను ఎంతో హాయిగా గడుపు తున్నారు. ఇలా సుఖమయ జీవితాలు గడుపుతున్న కుటుంబాల సంఖ్య ఇదమిత్థంగా చెప్పడం చాలా కష్టం. ఎందుచేతంటే అలాంటి కుటుంబాలు ఎన్నో వున్నాయి. అలాగే వారి సంతోషాల్ని కొలవడం కూడా చాలా కష్టం. ఇది ఇలా వుండగా, ప్రతి వెయ్యి మందిలో 2. 7. శాతం మంది విడాకులు పుచ్చుకున్నవాళ్ళు వున్నారు. కాని వీళ్ళ పేర్లు రెండేసి సార్లు నమోదు అవుతున్నట్టు తెలుస్తోంది. విడాకులు తీసుకున్న



స్వెత్లానా జోరిన్స్కా కార్డ్ ఫైబర్ ఫ్యాక్టరీలోని నేతవిభాగంలో పని చేస్తున్న మహిళలు

రక్షణ



రక్షణపై మీరెంత
ఆధారపడతారో మీరెప్పుడైనా
ఆలోచించారా?
రక్షణ సమకూర్చేది
ముళ్ళతీగే కావచ్చు,
యంత్రాలను రక్షించేది
కావచ్చు లేక ఎంతో
చిన్నదైన తాళం, చెవీ కావచ్చు.

'టెరీన్'* ట్రేడ్‌మార్క్ కూడా అలాగే రక్షణ
సమకూర్చేదే. నాణ్యతను పరిరక్షించేది.
దేనిని మీరు ఆశిస్తారో అది మీకు లభ్యమవుతోందన్న
విషయాన్ని నిశ్చయ పరుస్తుంది.
బట్టలు 'టెరీన్'తో తయారయినవనే కాదు,
బట్టల తయారీ ఖచ్చితమైన ప్రమాణాలను
అనుసరించినదనీ, విశదీకరిస్తుంది.
అంతేకాదు, ముడతలు పడవనీ, వెలిసిపోవనీ,
ఇబ్బంది పెట్టవనీ కూడా.

అందుకే బట్టలపై 'టెరీన్' ట్రేడ్‌మార్క్ కోసం
చూడండి. ఒకే ఒక్కరి లాభంకోసం.
ఆ ఒక్కరూ ఎవరో కాదు, మీరేమరి!

TERENE

'టెరీన్'— ఉత్తమమైన మిల్లులతో... ఉత్తమమైన బట్టలపైన
* 'టెరీన్' కెమికల్స్ అండ్ ఫైబర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్.



MFGRS: PHARMA-MEDICO (INDIA) PVT. LTD. BOMBAY-60-NB

పిదెంట్లు: (1) పివి ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు,
బావనారాయణ వీధి, విజయవాడ—1 (ఆం ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్సు (హైదరాబాద్),
కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు (ఆం.ప్ర.)



మీ కేశ
సంపదకు

జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా-దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దానికదేసాటి.

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.

రీటా



✳ స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును

రీటో కంపెనీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు

సుఖమయకుటుంబ...

వారు రెండేసి జిల్లాంలో పేరు నమోదు చేయించు కున్నట్టు తెలిసింది. కనుక అసలు సంఖ్య ఇంక తెలియ వలసి వుంది

అప్పుడప్పుడు కుటుంబంలో భార్యా భర్తల మధ్య సంబంధాలు ఎంతగా బెడిసి పోతాయంటే వాళ్ళిద్దరూ కలిసి వుండటం న్యాయంగా వుండదు వాళ్ళ పిల్లలకి కూడా అన్యాయం చేసినట వుతుంది ఇలాంటి పరిస్థితికి కారణాలు ఎన్నో వుంటాయి వీటి మూలంగా వాళ్ళు విడిపోతారు

భర్తనుంచి విడాకులు తీసుకున్న భార్యా పిల్లలకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది భార్య గర్భిణిగా వున్నప్పుడు, లేక పుట్టిన శిశువు వయస్సు 12 నెలలలో వున్నప్పుడు విడాకులు కోరుతూ పెట్టే దరఖాస్తులు అంగీకరించబడవు ఈ సందర్భంగా ఇక్కడ గమనించవలసిన ముఖ్య విషయం ఒకటి వుంది ఆస్తి తగాదా మూలంగా విడాకులు పుచ్చుకున్న ఘటన అక్కడ ఒక్కటి కూడా కనిపించదు

తమకు ఎంత మంది పిల్లలు కావాలో నిర్ణయించుకోవలసింది దంపతులే. కుటుంబ సంఖ్యను పరిమితం చేసుకోనడానికి, పెంచుకోడానికి కుటుంబ నియంత్రణ ఉపయోగ పడుతుంది కుటుంబంలో పిల్లల సంఖ్య పరిమితం చేయాలన్న ధోరణి వున్నట్టుగా కనపడుతోంది. ఇందుకు ముఖ్య కారణం మాస్కోలోని లమన సోట్ ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో ప్రజా సమస్యలకు సంబంధించిన పరిశోధన విభాగపు డైరెక్టర్ డి. వాలంటీనా చెప్పినట్టుగా, దేశంలోని మహిళల హోదాలో మార్పు రావడమే మరొక కారణం ప్రజల అవసరాల స్వభావంలో మార్పు రావడం

దేశ ఆర్థిక ప్రగతికి కృషి చేస్తున్న ప్రతి వెయ్యి మహిళల్లో 651 మంది ఉన్నత విశ్వ విద్యాలయ విద్యను అభ్యసించిన వారున్నారు. వీళ్ళ కుటుంబ జీవితం ఎంత హాయిగా వున్నా, వీళ్ళు తమ పిల్లలతో వంటింటితో సంతృప్తి పడరు. ప్రగతి పథంలో ముందుకు సాగిపోవాలని, ఇంకా ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆశిస్తారు.

సోవియట్ యూనియన్‌లో మహిళలు ఎంతగా అభివృద్ధి చెందారంటే, రచయితల సంఘంలో 700 మంది మహిళలు వున్నారు పాత్రికేయుల సంఘంలో 4000మంది, కళాకారుల సంఘం 2500 మహిళలు వున్నారు మహిళలు అడుగు పెట్టని, పాల్గొనని రంగం ఏదీ లేదు

తాము దళిత, పీడిత వర్గానికి చెందిన వాళ్ళం అన్నభావం సోవియట్ మహిళలకు గతించిన విషయం.

—డాక్టర్ చిరంజీవినీకుమారి

అందరికి నా నూతన సంవత్సర శుభాకాంక్షలు. వారికి విజయము చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

"సైన్యంతో ప్రజలను భయపెట్టి తుపాకులు చూపెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధము"

"తుపాకులు, లాఠీలు నలభై మిలియన్ల ప్రజల నోళ్లను మూయించలేవు."

"జై ఆంధ్ర"

—కె. రాజేష్, (కలకత్తా)

* * *

మీరు ఇటీవల మల్కీ రూల్సు గురించి ప్రచురించుచున్న వ్యాసాలు చాలా గర్హనీయంగా ఉన్నవి ఇలాంటి పక్షపాత వైఖరి విడనాడాలి. మీరు కేవలం ఆంధ్రుల వివరాలనే ఎక్కువగా, బుద్ధిపూర్వకముగా ప్రచారము చేస్తున్నారు. ఈ విషయములోనే ఆంధ్రుల ఆధిక్యత తేటతెల్లమగుచున్నది అమాయకులైన తెలంగాణీయులపై సవారీ చేయుటయే ఆంధ్రుల లక్ష్యము కాబోలు. మాకు వరించే ఉద్యోగాలను వారు అడుగుటవ సబబా? మేము వారి ప్రాంతపు ఏ ఒక్క ఉద్యోగము కూడా ఆశించటము లేదు.

ఆర్. గంగాధర్, శ్రీమతి ఆర్. గంగా, సుశీల రాజమణి (జగిత్యాల)

ధర్మపథం

పత్రిక చేతికందగానే నేను మొదటగా చదివేది 'ధర్మపథం'. ఆధ్యాత్మికంగా ఎంతో వెనుకబడివున్న నేటి సమాజానికి ఇలాంటి శీర్షికలు, రచనలు ఎంతో అవసరం. మనం చేసే ప్రతి కర్మవెనుక ఏదో ఒక అంతరార్థం దాగి ఉందను సత్యాన్ని వారు ప్రతివారం చక్కగా వివరిస్తున్నారు. భులుసు వెంకట రమణయ్యగారికి మా నమస్సులు.

నాగులవరం శివానంద శర్మ, శ్రీమతి మాదే (యాపర్ల)

విడిపోవటం ఒక్కటే మార్గం

21 జిల్లాలుకల రాష్ట్రములో 12 జిల్లాల మెజారిటీకల ప్రజలు వారి రాజధానిలో వారికి ఉద్యోగ ప్రాముఖ్యత లేకపోవుట, వారు రెండవరకపు పౌరులుగా పరిగణింపబడుట వారి ఖర్మగాని అదృష్టము కాదు. వారిచే ఎన్నుకొనబడిన నాయకులను బడేవారి పదవి వ్యామోహానికి ఫలితము మాత్రమే

తెలంగాణా ప్రజలు వెనుకబడినవారనే వాదన సరిఅయినది కాదు. తెలంగాణా ప్రజలు పారిశ్రామికముగా మిగతా 12 జిల్లాలకంటే చాలా అభివృద్ధి చెందినారు. ఆంధ్ర జిల్లాలలో, రాయలసీమ ఎంత అభివృద్ధి చెందినదో ఆ పేరులోనే ఉన్నది ఇక కోస్తా జిల్లాలలో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు పూర్తిగాను, మిగతా జిల్లాలలో దాదాపు సగము వెనుకపడిన ప్రాంతములుగానే పరిగణించవచ్చు. పైన పేర్కొన్న ఆంధ్రలోని ప్రదేశాలన్నీ ఒక విధముగా తెలంగాణాకన్నా వెనుకపడినవే. మనము కూడా తెలంగాణాతో పారిశ్రామికముగా సమానం అవాలంటే విడిపోవటము ఒక్కటే మార్గము.

ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

తెలంగాణావాళ్ళు కూడా ప్రత్యేక రాష్ట్రము కావాలని అంటున్నారు.

శరీరావయములతో ఏదైనా ఒక భాగము వ్యాధితో ఉన్నప్పుడు మందులతో నయం చేయాలని ప్రయత్నిస్తాము. అలా నయం చేయలేనిచో ఒక్కసారి ఆ భాగాన్ని తీసివేయవలసి వస్తుంది. అదే విధముగా ఆంధ్రానుండి తెలంగాణాను విడికొట్టడం



మదరాసునగరంలో ఫుట్‌పాత్‌లమీద, ఎగ్జిబిషన్‌లు జరిగేచోట్ల ఇలాంటివి బాటసారుల్ని ఆకట్టుకొంటుంటాయి. తలని భుజాలవరకూ పూడ్చేసి ఉంటుంది. ముందొక అక్షయపాత్ర. అది కావాల్సినమేరకు నిండేవరకూ, సుమారు అరగంటసేపు అలాగే ఉండగలడతడు. కోటివిద్యలూ కూటికోసమే కదా!

(ఫోటో: సచిత్రకారుడు శ్రీ సంపత్‌కవార్)

ఉంచిది.

ఇక ముల్కీ సూత్రాలను అమలు పరిస్తే దాని పరిస్థితి ఏమిటి అని ఆలోచిస్తే ఈ పరిస్థితి ఈ క్రింది విధముగా ఉంటుంది.

ఒకే మెడికల్ కాలేజీనుండి ఒకేసారి పాస్ అయిన ఒక ఆంధ్ర, ఒక తెలంగాణా డాక్టర్లలో

ఉత్తరాలు

తెలంగాణా ప్రాంతంనుండి వచ్చిన తనికి వెంటనే ఉద్యోగం దొరుకుతుంది ఆంధ్రప్రాంతం నుండి వచ్చినతనికి బహుశా 5—6 సంవత్సరములు ఉద్యోగాన్వేషణలో ఉండవలసి వస్తుంది. దీనికి కారణం ఏమంటే ఆంధ్రులకు రాజధానిలోను, సమగ్ర ఆంధ్ర రాష్ట్రములో కొన్ని ప్రాంతాలలో ఉద్యోగార్హత లేకపోవటమే. ఇలాంటి పరిస్థితి అన్ని కోర్సుల గ్రాడ్యుయేట్లు ఎదుర్కొనవలసివస్తుంది ఆంధ్రులకు ఈ సమస్య 'సముద్రంలోనే కరువు' అన్నట్టుంది

ఆంధ్ర, తెలంగాణా ప్రజలమధ్య ద్వేషాలు పెంచే కంటే, ద్వేషంవంటి ఈ వ్యాధిని ముందే తుంచి వేయుట మంచిది

సురేంద్రనాద్ బెనర్జీ, లక్ష్మీ నారాయణ, సీతా రామరాజు, చిన్నబ్బాయి (బెల్గామ్)

* * *

ఈమధ్య మీ పత్రికలో ప్రచురించబడిన ఉత్తరములు చదివిన తరువాత నాకు ఈ ఉత్తరం రాయాలనిపించింది తెలంగాణా ఉద్యమంలో తెలంగాణావారు దవుర్జన్య కాండను ప్రోత్సాహించారని, వారు దవుర్జన్యపరులని ఒక ఆంధ్రప్రాంతీయుని అభిప్రాయము. సరే అది నిజమే! ఇప్పుడు జరుగుతున్న ముల్కీ వ్యతిరేక ఆందోళనలో ఆంధ్ర వారు మాత్రము రైల్వే స్టేషన్‌లు తగులబెట్టుట మొదలగు విధ్వంస చర్యలలో వారు మాత్రం పాల్గొనుట లేదా! తమ గురించి ముందు ఆలోచించుకుని తరువాత ఎదుట వారిని విమర్శించవలెనని నా అభిప్రాయం.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందు వారు మద్రాసులో కలిసియున్నప్పుడు వారు మద్రాసు వారి అవమానములకు గురియై, భాషా విభేదాల వలన విడిపోయి తెలుగు వారందరికి ఒక రాష్ట్రము ఉండవలెనను భావములో నిజాం ప్రభుత్వము కలిసినారు. అంటే వారు అప్పుడు తెలంగాణా వారికి తెలుగు వచ్చునను భావముతోనే చేరినారు కదా! అటువంటప్పుడు ఇప్పుడు తెలంగాణా వారికి తెలుగు రాదని పందెం వేసినట్లు మాట్లాడుటలో ఏమాత్రం అర్థము లేదు అని అనుకుంటున్నాను. మద్రాసు వారిచే మనం (ఆంధ్ర) మోసపోయాము కదా! తెలంగాణా వారితోనైనా న్యాయంగా వుందాము అన్న ఆలోచన లేకుండా వారు తెలంగాణాలోని అనేక ఉద్యోగములలో వారు ప్రవేశించి తెలంగాణా వారికి ఒకరకమైన ద్వేషభావము కల్పించి ఇప్పుడు విడిపోదామని మీరు కూడా అంటూనే ఉన్నారుకదా!


తాడూరి రామకృష్ణారావు (ఖమ్మం)

* * *

29—12—72, పత్రికలో ప్రచురించిన 'జీసస్ క్రీస్తు కాశ్మీరులో ఖననం చెయ్యబడెనా!' అన్న వ్యాసం చదివాక, నమ్మలేని నగ్నసత్యాన్ని మీ పత్రిక ద్వారా తెలుసుకున్నానేమో అనిపిస్తుంది.

పాశ్చాత్య దేశాల నుంచి ప్రాకి వచ్చిన ఈ మతం ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన పెద్దమతం. నేను, పుట్టింది క్రైస్తవుడుగానే కాని మా పితరులు హిందువులే, ఎందుకో నాకు చిన్నప్పటి నుంచి హిందూదేవతలపై ఎనలేని భక్తి. కాశీ, రామేశ్వరం, పండరిపురంలాంటి ప్రఖ్యాతపుణ్యక్షేత్రాలను చూశాను.

ఒకమతం వారు ఇంకో మతాన్ని వారి అవతార పురుషులను, ఆదారాలతో సహా విమర్శించటం



పరిపాలిస్తే, ఏ విమర్శ చదివినా నిజమేనేమో అని పిస్తుంది.

అన్ని విమర్శలూ నిజమైతే దేవాలయాల్లో పూజలకై వెచ్చించే ధనం వృధా ఖర్చవుతుంది. ఆ ధనాన్ని ఏం చెయ్యాలనే విషయం ఈ వ్యాస రచయితకు, పాఠకులకు వదిలేస్తే మంచిది.

జె. జార్జిప్రసాద్, (మద్రాస్).

1—12—72 సంచికలో ఫాలాక్షుడుగారు 'ఇప్పుడు— నైనా టిన్ తెలుగా— లేక తెలుగు భాషేం తక్కువైంది' అనే విషయంపై వ్రాస్తూ అమెరికాలోని పెద్ద చదువులు చదువుకుంటున్న ఉద్యోగాలు చేస్తున్న తెలుగువారు విజ్ఞానసంబంధ వ్యాసాలు, తదితర వ్యాసాలతో కథలతో 'తెలుగు భాషా పత్రిక'ను చక్కగా ప్రచురిస్తున్నారు. వ్రాస్తూ, అక్కడివారి కృషిని శ్లాఘించారు. సంపాదక వర్గం తరఫున ఫాలాక్షుడుగారికి, ప్రచురించిన మీకూ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను,

'తెలుగు భాషా పత్రిక' సంవత్సరానికి రెండు సంచికలు— చందా రు 4— ఉగాదికి, దీపావళికి వెలువడుతుంది. మన ఆంధ్రాలో ఆశించినంత ప్రోత్సాహము లభించ లేదు. కాపీలు కావలసినవారు ఈ దిగువ అడ్రసుకు వ్రాయగోర్తాను

రెడ్డి శేషగిరిరావు,
'తెలుగు భాషా పత్రిక' గౌరవ ప్రతినిధి,
బ్యాంకు ఆఫ్ ఇండియా, విశాఖపట్నం—1".

ఆర్. శేషగిరిరావు (విశాఖపట్నం)

సీరియల్

'అనగా అనగా ఒక తండ్రి' కథలో కొడుకులను కోడళ్ళను అంత నీచంగా చిత్రించడం సమంజసంగా కనబడలేదు. కోటికో ఎక్కడేనా అలాంటి కొడుకు ఒకడు ఉండవచ్చును కాని వారిని ఉదాహరణగా తీసుకొని అట్టి కథ రాయడం, అది చదివి, మంచిగా ఉండే పిల్లలు కూడా ఎదురు తిరగడం జరగవచ్చును కాబట్టి మధ్య తరగతి సమాజాన్ని ఉపయోగించే మీ పత్రిక అంతగా దిగజారిపోకుండా ప్రచురించకపోతే బాగుండును.

కొ. లక్ష్మణమూర్తి 'జెమ్ షెడ్పూర్'

* * *

'విద్యార్థి' నవల ముగింపు సహజంగా, మనసు నాకటు కుసెట్టుగా ఉన్నా, యీ నవల అగ్ర ముగించడానికి విచారం కలిగింది కొంచెం.

డి. ప్రభాకర్ రెడ్డి, (ఉత్తరపల్లి)

* *

శ్రీ 'ఆర్చ్యుడ' గారి ఆనాను ధేయుడి 'ఆత్మకథ' చాలా బాగుంది. ఆ వ్రాసే అయిపోయిందా అనిపించింది. రచయితకు ధన్యవాదములు.

వేమూరి సీతారామశాస్త్రి (శ్రీకాకుళం)

* * *

'విద్యార్థి' సీరియల్ అద్భుతంగా ఉంది. ఇంత మంచి సీరియల్ అయిపోయిందంటే నాకు చాలా బాధగా వుంది. అది చదివిన తరువాత మీకు ఉత్తరం వ్రాయకుండ ఉండలేక పోతున్నాను.

ఖాసిం షహీద్ (తేకులపల్లి)

ఉమెన్ కార్టూన

1—12—72 తేది పత్రికలో ఉమెన్‌గారి కార్టూను చూసి ఈ ఉత్తరం వ్రాయకుండా ఉండలేకపోయాను.

ఇందిరాగాంధి గారి శుష్క నినాదాలు నిజంగా కడుపు నింపవు.

ముల్కీని గురించి జరిగిపోయిన కాలాన్ని వెనక్కి త్రిప్పడం చాలా హాస్యాస్పదంగా చక్కగా వర్ణించారు. మన ముఖ్యమంత్రిగారు హైకోర్టుతో పోయిన దానిని సుప్రీంకోర్టులో వుంచి, జరిగిపోయిన నైజాం పాలనను మళ్లీ నేటి ప్రజా రాజ్యంలోకి తెచ్చిన ఘనులు: అసలు యీ అలజడికి ప్రాణ, ధన నష్టాలకు కారణం యిదే అనిపిస్తున్నది.

బి. వెంకట్రావు (పాలకొల్లు)



ఒలింపిక్ గేమ్స్‌లో రికార్డు సృష్టిస్తూ గొప్ప బంగారు పథకాన్ని పొందిన 22 ఏళ్ళ ఇండియానా డెంటల్ స్టూడెంటు మార్క్‌స్పిట్జ్ ఏడుసార్లు అతను ప్రపంచరికార్డును సృష్టించాడు.

ప్రశ్నలు

....కె. రామలక్ష్మి....

ఎన్. ఎమ్, విజయనగరం

కట్నం పుచ్చుకొనే వాళ్లంతా అమ్ముడుపోయారంటాను. మరి మీరేమంటారు ?

మధ్యన నేనేం అంటాన. నేను కట్నం పుచ్చుకోలేదు! కట్నం పుచ్చుకున్న వాళ్ళు ఏమంటారో తెలుసా? ఆ పెళ్లాలికే అమ్ముడు పోయింది!" అంటారు!

శ్రీ శుభ, రామచంద్రపురం

నాకు దేవుడు అనే పదార్థంమీద నమ్మకం లేదు.

అయితే యింకా ఆలస్యం ఎందుకు — పట పాటుకు ప్రయాణం అవు. అక్కడున్న నాస్తిక కేంద్రంలో చేరి గోరాగారి శిష్యురాలివి కా. వారు నీ 'నమ్మకంలేమి'కి శాస్త్రీయవాదం జతచేసి నిన్ను పునీతురాల్ని చేస్తారు.

బి. కె, విశాఖపట్నం

కొంద రెందుకండీ అంత కరుకుగా వుంటారు ?

మాట మంచిలేక. మాట మంచితనం బోధిస్తే తెలిసి లోపించినట్లే!

పి. వై. ఆర్, విజయనగరం

కథ రాసి పంపితే — ఆ కథ పడుతుందో లేదో మనకి ఎలా తెలుస్తుంది!

పత్రికల వారు తెలియచేస్తారు. ఓపిక పట్టాలి.

కె. ఆర్. ఎమ్, రామభద్రపురం

ప్రేమించడానికి, పెళ్లి చేసుకోడానికి ఉండవలసిన అర్హత లేమిటి ?

ప్రేమించడానికి అర్హతలతో పనిలేదు. పెళ్ళి చేసుకుందుకు — యిద్దరిలో కనీసం ఏ ఒక్కరికేనా జీవితకపోషమరు వుండాలి — ఉట్టి ప్రేమ భోజనం పెట్టదు.

కె. ఆర్, భానసకోట

(హిందూపురం)

నేడు సినిమాలలో స్త్రీలను పిచ్చి పిచ్చిగా ఎగురించడం భారత పతివ్రతా లోకానికి మర్యాద హీనం కదా ?

'డబ్బుచ్చుకుని అలా ఎగురుతున్నాం. అంచేత అది వృత్తి ధర్మం' అంటారు సినిమా స్త్రీలు. యిక మర్యాదలోటు పాపం మన సినిమా వాళ్ళు చెయ్యరు. మీరు గమనించారో లేదో — మన సినిమాల్లో — వాంప్ పాశ్చాత్య దుస్తులు ధరిస్తుంది. పెళ్లికి ముందే హీరోయిన్ ఎన్ని వేషాలేనా వేసేది. పెళ్లి కాగానే — చీర కట్టుకుంటుంది. 'హాయ్' అనేమె కాస్తా 'ఏమండీ' అంటుంది. కాలేజీ ప్రేమికులు కూడా పాడేటప్పుడు జానపదాలే పాడతారు బుల్లోడా! విన్నోడా! అంటూ!

కాత్యాయిని, హైద్రాబాదు

మీ జవాబులు ఘాటుగా జోక్సులాగా కేక్సులాగా వుంటున్నాయని అనుకుంటున్నావే తప్ప—అందులో అలసిన మనస్సులకు హాయి ఆనందాన్నిచ్చే తియ్యనిమాట ఒక్కటి కూడా...

బాగుంది కాత్యాయినీ, నేనేమైనా — బోర్న్ వీటా, హార్లిక్స్, గ్లాక్సోస్—డి ఎడ్వర్టైజ్మెంటునా?!....

ఎమ్. వి. ఎస్, తెలపాడు

ముందున్నది ముసళ్లపండుగ అంటూంటారు. దాని అర్థం ఏమిటి? అసలదెలా పుట్టింది?

ఈ ఉన్న కష్టాలు తీరి పోయాయిని ఉబ్బిపోకు - యింకా వస్తున్నాయిన్న భావంతో దాన్ని వాడుతూ వుంటారు. యాదవ కుల నాశనానికి సాంబుని కడుపున ముసలం (రోకలి) పుట్టిందని పురాణకథ. ఆ రోకలి యాదవకుల వినాశనమే కాకుండా కృష్ణావతారానికి కూడా పరిసమాప్తి పల్కింది.(యాదవ కుమారులు కొంటె తనానికి సాంబునికి స్త్రీ వేషం వేసి, కృష్ణ దర్శనార్థం వెడుతున్న మునీశ్వరులని 'యీ స్త్రీకి కొడుకు పుడతాడా? కూతురా' అని అడిగారట. 'కొడుకూ కాదు, కూతురూ కాదు, యాదవ కులాన్ని నశింపజేసే రోకలి పుడుతుం'దని శపించారట. రోకలి పుట్టింది. దాన్ని అరగదీసి సముద్రం పాలుచేసే ముందే—దానితో కొట్టుకుని యాదవులు పోయారు. దానిలో చిన్న ముక్కని మ్రింగిన చేపను పట్టి, బోయవాడు బాణం చివర పెట్టుకున్నాడు. ఆ బాణంతో కొట్టినప్పుడే కృష్ణ పరమాత్మ తనువు చాలించాడు. ఇది పురాణ కథ.)

జి. ఎస్. ఆర్, హైద్రాబాదు

అసలు ఆడవాళ్లు సమాన హక్కుల కోసం పోరాడుతున్నారో లేక మగవాళ్లమీద కక్ష సాధిస్తున్నారో అర్థం కావడం లేదు. ఆడవాళ్లు అతి తెలివితేటలు ప్రదర్శించి, మగవాళ్లు ఏం మాట్లాడినా పెడర్థాలు తీయడం అలవాటు చేసుకుంటున్నారు.

ఈ విషయంలో మేమూ యిదే ఆరు గ్యుమెంటు తేవచ్చు కదా? అదేచేస్తే—విరచుకు పడతారు. అవునా? సమాన హక్కుల కోసం పోరాడవలసిన అవసరంలేని మనదేశంలోనే స్త్రీలని యింతింతగా చూస్తున్నారంటే— సమాన హక్కుల కోసం యీ నాటికే పోరాడ వలసిన పరిస్థితులలో వున్నదేశాల సంగతి యిక వేరే చెప్పనక్కర లేదు. వోటు హక్కు, ఆస్తిహక్కు, విడాకుల హక్కు, ఎబార్షన్ హక్కు, సంపాదించుకునే హక్కు, చదువుకునే హక్కు— అన్నీ అడక్కుండానే ప్రసాదించింది ఆడవారికి భారతదేశం. కాని అవన్నీ ఎంతవరకు అమలులో వున్నాయి — మీకు తెలియాలి. మగవాడు చేసే ఉద్యోగమే—ఆడది చేస్తుంటే ఏదోలా వుంటుంది మీకు. ఆడది చేసినంత మాత్రాన ఆ పనిలో విలువ తగ్గిందనిపిస్తుందెందుకు మీకు? వింతగా చూస్తూ, ఏదో విపరీతం జరిగి పోతుందన్నట్టుంటుందెందుకు?.. ఇదంతా కక్ష కాదు. కాంపిటీషన్ కాదు.. మిమ్మల్ని తోసిరాజందామనీ కాదు. తరతరాలుగా జీర్ణించుకు పోయిన మీ దృక్పథంలో మార్పు రావాలని అంతే.

వి. ఎస్, ఆర్, హైద్రాబాదు

మాకు 8 సం. అబ్బాయి వున్నాడు. తెలివి కలవాడే. ఏ లోటు రాకుండా పెంచాం. గారంగా పెంచాం. భయభక్తుల తోనే వుంటూ వచ్చాడు. ఈమధ్య చెప్పిన మాట వినకపోవడం, భయం లేకపోవడం, ఎదురుతిరగడం, తిరగబడడం చేస్తున్నాడు. ...ప్రోబ్లమ్ పిల్లల స్కూలేదైనా...?

బాగుంది. యీ మాత్రం తంతే ఎనిమిదేళ్ళ లేని కుర్రాడిమీద యింత బెంగ దేనికి? అతిగారం, అతి భయభక్తులు—యింతే చేస్తాయి. క్రమశిక్షణ అంటే యీ రెండూ కాదు— తగిన స్వేచ్ఛనిస్తూ — కట్టుబాట్లకి లొంగేలా పిల్లల్ని పెంచడం. ముద్దు తగ్గించండి. భయ పెట్టడం తగ్గించండి. వాడే మారతాడు.

పి. ఆర్. ఎస్, విశాఖపట్నం

మానవ పోరాటంలో ఎదుర్కొనవలసిన పెద్ద సమస్య ఏది?

మానవులు!


ప్రేమికులయొక్క ప్రేమ విఫలమైనప్పుడు వారి జీవితాలు ఎలా వుంటాయి?

భగ్న ప్రేమికుల జీవితాల్లాగా— భారంగా

ఈ లోకంలో చెడ్డవారిని ఎక్కువ పొగుడుతారు మంచివారిని లెక్క చేయరు. ఇది లోకం తీరా?

నరకానికి వేయి ద్వారాలు. స్వర్గానికి ఒక్కటే. అంచేత చెడ్డవారి పొగడ్త దశదిశలా వినిపిస్తుంది. మంచి వాళ్లది— వినబడదు.

ఆమె పువ్వులలో మల్లెపూవు!





మల్లెపువ్వు పూలరాణి. ఈ అందాల వనిత యవ్వనోద్యానవనంలో వికసించి మల్లియలాగా అందాల రాణిగా తయారైంది. ఆమె తన లావణ్యం మొగ్గవలె వికసించటం చూసి మురిసి పోతోంది. ఈ అందాన్ని శాశ్వతంగా నిలుపుకొనుటకు, ఆమె ప్రతిరోజు జై సౌందర్య సబ్బును వాడుతుంది. జై సబ్బు మల్లెల సువాసనతో చర్మాన్ని మృదువుగా మెరుపుతో ఉంచుతుంది. అది అందరికీ ఆనందం కల్గిస్తుంది. మల్లె వాసన ప్రతివారినీ ఆకర్షిస్తుంది.

జై

సౌందర్య సబ్బు
మల్లెపూల వాసనతో

టాటా ఉత్పత్తి

OBM.7002 TEL

మబ్బుచాటు వెన్నెల

పి. వరలక్ష్మి



మేడమీద దక్షిణంవైపు గది కిటికీ తలుపులు వోరగా వేసి సందులోంచి పక్కఇంటి పెంకుటింటివైపు చూడసాగింది. నిర్మలకి రోజూ అలా చూడటం దినచర్యలో ఒక భాగంగా అయింది.

రాత్రి ఏడుగంటలవేళ చిన్న సంచీలో ఏమిటో తెచ్చాడు, పక్కింటాయన. వాటి పైన వున్న పూలపొట్లం అతి ప్రేమగా రాధ చేతిలో వుంచాడు. ఆ ప్రేమకి రాధ ముఖం ఏమోగాని నిర్మల కళ్ళేపోయింది.

కళ్ళు లోతుకుపోయి పీక్కుపోయినట్లున్నా ఆ కళ్ళలో వ్యక్తమవుతున్న ఆరాధనా భావం, ఆపేక్ష చాలదూ, జన్మకి. అనుకుంది—నిర్మల.

ఇద్దరూ లోపలికివెళ్ళిపోయారు. కుంపటి విసరుతున్న చప్పుడు. రాధ బియ్యం కడగటానికి ముందర ఖాళీ స్థలంలో వున్న పంపుదగ్గరకి వచ్చింది. విసురుతున్న చప్పుడు ఆగలేదు.

రాత్రి తొమ్మిదిగంటలకి వండుకున్నా అదే తిరిడి. ఎప్పుడూ వొకటిచేసినా ఇద్దరూ కలిసి వేసుకోటంలోనూ, కలిసి తింటంలోనూ వున్న ఆనందానికి సాటి ఏదీ లేదుకదా!

రాధ బియ్యం కడిగి లోపలికి తీసికెళ్ళింది.

నిర్మల కూడ డ్రాయింగురూములోకి వచ్చింది. మనస్సు మరీ వికలమయినపుడు తన ప్రాణస్నేహితురాలు విజయ దగ్గర కెళ్ళి కాసేపు కూచోటం అలవాటుగా వుండేది, పెళ్ళికి ముందు. పెళ్ళయిన తర్వాత వుత్తరాలు కూడ ఆ విధంగానే రాయవలసి వస్తోంది.

నిర్మల కాగితం, కలం తీసుకొని విజయకు వుత్తరం రాయసాగింది.

విజయా!

'నీ ఆనందాన్ని ఇతరులతో పంచుకో. దుఃఖాన్ని నీలోనే దాచుకో' అన్నారు. నేను నీ విషయంలో దానికి పూర్తిగా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాను. ఎవరికయినా స్నేహితురాళ్ళు మధురస్మృతులుగా మిగులుతారు. నన్ను తలుచుకుంటే నీకు విచారం తప్ప సంతోషం కలిగేది కాదు.

వంటావిడ నన్ను భోజనానికి రమ్మంటోంది. రానన్నానని కోపం. పైకేమీ అనలేదనుకో. పనిలేని నాకు ఆకలి కాదు. ఆకలి లేని నేను అన్నం ఎట్లా తినను! అన్నం తినాలంటే మధ్యాన్నం తిన్న టిఫిను అరగాలి. మళ్ళా తెల్లారి లేవగానే టిఫిన్ తినాలి. ఒక్కపూట తినటం మానినా ఆయనకి రిపోర్టు వెళ్ళిపోతుంది. ఆయన, 'ఇదివరకు అరిగింది, ఇప్పుడు అరగదా!' అంటారు.

ఇదివరకు, పెళ్ళి అయిన కొత్తల్లో అయితే ఆయన నాతోనే వుండేవారు—రాత్రింబగళ్ళు. అప్పుడు స్వర్గంలాగానే వుండేది, ఇల్లు. ఇప్పుడు ఆయనకి నాకంటె వ్యాపారం ముఖ్యం. పగలనకా, రాత్రి అనకా పనులు, తిరుగుళ్ళు. ఆయన వచ్చేదాకా నాకు నిద్రపట్టదు. ఆ సంగతి ఆయనకీ తెలుసు. 'ఏం చెయ్యమంటావ్! క్షణం ఏమరి వుంటే వ్యాపారం దెబ్బతింటుంది. ఆదెమ్మగారినో, రాముడినో వెంటపెట్టుకొని సినిమాకి వెళ్ళకూడదూ!' అంటారు.

'వాళ్ళతో వెడితే మీతో తిరిగినట్లువుతుందా! మీరు అసలు ఇంటిపట్టునే వుండక పోవటం నాకేం నచ్చలేదు' అన్నాను.

అసలే తిరిగి తిరిగి వచ్చారేమో ఆయన

ముఖంలో కోపం, చికాకు కనపడ్డాయి.

'పాతివ్రత్యం వెలగబెడుతున్నాననుకుంటూ నువ్వు బాధపడి నన్ను బాధ పెట్టకు. సుఖపడటం చేతకాకపోతే నీ ఖర్మ. నన్ను అనవసరంగా విసిగించకు.' అని అటు తిరిగి పడుకున్నప్పుడు నా మనస్సు ఎంత బాధపడి వుంటుందో నువ్వు వూహించగలవనుకుంటాను. సంవత్సరంపాటు నన్ను తన ప్రాణంలో ప్రాణంగా చూసుకొని ఒక్కసారి పుట్టింటినుంచి రాగానే మార్పు తెచ్చుకున్న మనిషిని నేనే చూడాలి! సంవత్సరంపాటు నన్ను అంటి పెట్టుకొని వున్నందువల్ల వ్యాపారం చాలా దెబ్బతిన్నదిట. తనవాళ్లే తనని మోహం చేశారుట. అయితే మాత్రం, మనిషిలో ఇంతమార్పు రావటం నేను సహించలేక పోతున్నాను, విజయా.

ఆయన నాతోపాటు కూచోని వారానికొకసారి అయినా భోజనం చెయ్యటం లేదు. విందులు ఎక్కువయినయి. మా మూలు విందు భోజనమయినా బాధలేదు. సీసాలు, గ్లాసులు టేబిల్ మీద లేనిదే కాదు. ఇంచుమించు రోజూ నిషాతోనే రాత్రి ఇల్లు చేరతారు. ఆ ముఖం నాకు చూపించలేక, నా ముఖం చూడలేక నన్ను మాట్లాడనివ్వకుండ, తమ మాట్లాడకుండ జాగ్రత్త పడతారు.

బొంబే నుంచి, లక్నో నుంచి ఇంకా ఎక్కడికి వెళ్ళినా నన్ను మర్చిపోకుండా నాకు ఖరీదయిన చీరలు తెస్తారు. విలువయిన నగలు తెస్తారు. కాని అవి నేను పెట్టుకుంటే చూసి ఆనందించే ప్రేమ కూడ ఆయన కుండదు. ఆయన చూసి ఆనందించని క్షణంలో ఆ నగలకి, చీరలకి నేను గడ్డిపోచ విలువకూడ ఇవ్వను. ఆయన తెచ్చిన సంతోషం నాకు ఎక్కడ! తేవటం కూడ వ్యాపారంలో ఒక భాగంగా అనిపిస్తుంది. నేను రాశాను చూడు— మా పక్కింటి ప్రేమికులను గురించి— ఎంత ముచ్చటేస్తుందనుకున్నావ్!

ఇంక వుంటా విజయా! వెంటనే వుత్తరం రాస్తావు కదూ!

నీ

నిర్మల.

* * *

ఇంటి దగ్గర రెండు కార్లు నిలబడి వున్నయ్. ఖరీదయిన వేరొక కారులో నుంచి ఠీవిగా, మత్తుగా; నిర్లక్ష్యంగా; గర్వంగా, హుందాగా, అందంగా దిగాడు, ప్రభాకర్. వెనకాలే పెద్ద, పెద్ద పాకెట్లు, ఖరీదయిన సూట్‌కేసు డ్రైవరు లోపలికి తీసుకెళ్లాడు.

రాధ గట్టిగా ఒక నిట్టూర్పు వదిలింది. నీరసంగా నడిచి వచ్చి వరండాలో గోడ నానుకొని కూచుంది. తన భర్త అంతకంటె అందగాడే, తనను వలచి, వలపించుకున్న రోజుల్లో. ఆ రోజుల్లో తను కూడ నిర్మల కంటె అంటగత్తె. ఇప్పుడు తాము వాళ్ల ఇంట్లో పనిమనిషి, డ్రయివరుల కంటె హీనంగా బలహీనంగా బతుకుతున్నారు. అమ్మ, నాన్న చెపితే ఆ కైపులో తను ఏమీ వినలేదు, దరిద్రపు చావు అయినా అది రవితో సుఖంగానే ఎంచుకుంది. అయినా అప్పుడు చదువుకున్న రవికి వుద్యోగం దొరకదని వూహించలేక పోయింది. రవి తనని చేసుకొని దుకాణంలో లెక్కలు రాసి తనని పోషించాల్సి వస్తుందని ఆలోచించలేక పోయింది. ఏ రెండు వందలో సంపాదించుకొని జాగ్రత్తగా వుండలేమా అన్న ధీమాయే— అల్లారు ముద్దుగా పెరిగిన తనకి.

పొద్దున పది గంటలకి తిన్న తిండి, ఆకలి మండిపోతోంది. ఇంట్లో వున్న పావుశేరు బియ్యం రాత్రి తామిద్దరికీ సరిపోతుంది. దాంట్లో ఆధరవు చెయ్యాలంటే ఏమీలేదు, ఇంకా టిఫిన్‌చేసే ఆలోచన ఎక్కడ ?

రాధ ప్రేమాయణం అక్క కూతురు విజయకు పూర్తిగా తెలుసు. రాధ జీవితం ఎట్లా వుందో తెలుసుకుందామని మూడు వుత్తరాలు రాసింది. ప్రతీ వుత్తరానికి సమాధానం ఇవ్వాలని ఎంతో వుత్సాహంతో తను రాయబోయే మాటలు మనసులో అల్లుకునేది. కాని భర్తనిచూసి ఇరవయి పైసలు పెట్టి కవరు తెమ్మనే ధైర్యం తెచ్చుకోలేకపోయేది.

ఇద్దరూ మూడునెలల కొకసారి ఎంప్లాయిమెంటు ఎక్చేంజ్‌కి వెళ్లి పేర్లు రిన్యూ చేయించుకోటం మాత్రం జరుగుతోంది. రెండుసార్లు రాధకి క్లర్కు పోస్టుకు ఇంటర్‌వ్యూ వచ్చింది. తను ఎంతో సంతోషపడింది వుద్యోగం వచ్చేస్తున్నట్టే. కాని దానికీ రికమండేషన్లు కావాలని అప్పట్లో తెలీదు.

రాధ, పావుగంటలోనే తిరిగి వెడుతున్న కారును చూసింది. బహుశ నిర్మలమ్మతో ఏదయినా సినిమాకి వెడుతూ వుండి వుండాలి: తనూ, ఆయనా సినిమా చూసి సంవత్సరం కావొస్తోంది. తనూ ఒక మనిషేనా! తమకంటె జ్ఞానం లేని కుక్కలు, నక్కలు, ఇంకా పందులూ నయం కదూ! ఛీ! పాడు బతుకు! ఏన్నడూ ఎంతటి గడ్డు పరిస్థితులలోనూ కంటనీరు పెట్టని రాధ కన్నీళ్లు కార్చసాగింది.

* * *

రాత్రి పది గంటలు.

నిర్మలకి తెలుసు, పక్క పెంకుటింటాయన అదే టైముకి వస్తాడని. అప్రయత్నంగా లేచి పక్కయింటివైపు చూడసాగింది. ఆయన వస్తున్నాడు కానీ ఆయన ముఖం రోజూలాగా లేదు. మొట్టమొదటిసారిగా ఆయనలో దైన్యం చూసింది. ఆ రోజు రాధ కూడ కొత్తగానే కనపడింది. కళ్లల్లో కాంతి. మనిషిలో వుత్సాహం, పెదవుల మీద చిరునవ్వు. ఆ స్థితిలో వున్న రాధని చూడగానే సర్వం మరిచి తనూ నవ్వుతూ ఆమె నడుం చుట్టి లోపలికి తీసికెళ్లాడు.

నిర్మల కూడ పక్కమీదకి ఒరిగింది. ఎండాకాలం వంకతో నిర్మల దక్షిణంవైపు వున్న బాల్కనీలో పడుకుంటోంది. రాధ, రవి ఆరుబయట నులకమంచాల మీద రాధ పాత చీరలు పరుచుకొని పడుకుంటారు.

వాళ్ళు మాట్లాడుకునే మాటలు, ముఖ్యంగా రాధ మాటలు పూర్తిగా వినపడతయి. రవి అతి నెమ్మదిగా రహస్యం చెబుతున్నట్టు మాట్లాడతాడు.

ఆరోజు భోజనం పావుగంటలోనే పూర్తయినట్టుంది. రాధ, రవి తొందరగానే బయటికి వచ్చేశారు. రోజూ అయితే మాట్లాడుకుంటూ నెమ్మదిగా తినేవారు.

'మన బాబు అదృష్టం బాగున్నా మీకు వుద్యోగం రావాలి' సిగ్గుతో అంటోంది, రాధ.

'అహా......'

'నాకు పాప వద్దే వద్దు. బాబే కావాలి'.

నిర్మల ఇంక వాళ్ల మాటలు వినలేక పోయింది. రాధ, అందుకేనన్నమాట అంత సంతోషంగా వున్నది.

ఒక వేడి నిట్టూర్పు వదిలింది నిర్మల.

కొన్ని సామాన్య వ్యాధులకు పథ్యాపథ్యములు

ఉబ్బురోగులకు

పథ్యాపథ్యములు

పథ్యములు:—

ఉబ్బురోగం (బెరిబెరి) గలవారు మంచి ప్రాత దంపుడుబియ్యపు అన్నం తినవచ్చును. కందిపప్పు లేక కట్టు అన్నంలో కలుపుకొని తగుమాత్రం ఆవునెయ్యి వేసుకుని తినవచ్చును. పొట్లకాయకూర, కొయ్యతోటకూర, గలిజేరు కూర, చిర్రికూర, ఎలుకజెవికూర, చాదరాశి కూర, గొబ్బికూర, కాచికూగ తినవచ్చును. ఆవుపాలు, మేకపాలు త్రాగవచ్చును. కాల్చిన లేక వండిన మేకమాంసం, పావురం మాంసం తినవచ్చును. రోజూ తగుమాత్రం తేనె త్రాగవచ్చును. దాహమయినప్పుడు బాగా మరిగించి చల్లార్చిన నీరు త్రాగడం శ్రేయస్కరం. తియ్యని పళ్ళు తినవచ్చును.

అపథ్యములు:—

చిమిడిన అన్నం, చల్లన్నం, మరబియ్యపు అన్నం, క్రొత్త బియ్యపు అన్నం తినకూడదు. అన్నంలో పెరుగు, మజ్జిగ, తరవాణి వేసుకొని భుజించరాదు. వంకాయకూర, చిక్కుడుకాయకూర, గోరుచిక్కుడుకాయకూర, దోసకాయకూర, కాకరకాయకూర, పథ్యములలో చెప్పినవి కాక మిగిలిన ఆకుకూరలు దుంప కూరలు తినకూడదు. పులుపుపెట్టి వండిన కూరలు తినకూడదు. వంటకాలలో పులుపు కారం బాగా తగ్గించెయ్యాలి. పెసలు, మినుములు, అనుములు, బొబ్బర్లు, నువ్వులు వీనితో చేసే పదార్థాలను తినకూడదు. చింత చిగురు, నిమ్మకాయ, దబ్బకాయ, మామిడి కాయలవంటి పుల్లని వూరగాయలు — పచ్చళ్ళు తినకూడదు. నారింజ, పంపరపనాస వంటి జలుబుచేసే పళ్ళు తినకూడదు. అసలు జలుబు చేసే పదార్థాలేవీ తినకూడదు. తీపి మిఠాయిలు ఎక్కువగా తినకూడదు. మైథునం, చల్లగాలిలో తిరగడం, మంచులో పడుకోవడం, అధికంగా నీరు త్రాగడం, రోజుకి రెండుమూడుసార్లు స్నానం చెయ్యడం మానెయ్యాలి.

కాసరోగము గలవారికి

పథ్యములు:—

కాసరోగం (దగ్గు) గలవారు మంచి పాత బియ్యపు అన్నంలోగాని, గోధుమ అన్నం పాత బియ్యపు అన్నంలోగాని గోధుమ అన్నం వచ్చును. కందికట్టు, ఉలవకట్టు అన్నంలో కలుపుకొని ఆవునెయ్యి వేసుకొని తినవచ్చును. వరిపేలాలు తినవచ్చును. బీరకాయకూర, నల్ల ఆనపకాయకూర, పొట్లకాయకూర, నేల ములంకాయ కూర, వాకుడుకాయ కూర, లేత ముల్లంగి దుంపలకూర, కూతురబుడమ ఆకుకూర, కలివింద ఆకుకూర, పాలకూర చిర్రికూర తినవచ్చును. ఉల్లిపాయలు తినవచ్చును. ద్రాక్షపళ్ళు తినవచ్చును. మేకపాలు త్రాగవచ్చును. పల్చని ఆవు మజ్జిగ అన్నంలో కలుపుకొని భుజించవచ్చును. పటిక పంచదార వాడడం మంచిది. తగు మోతాదులో తేనె త్రాగవచ్చును. దాహమయినప్పుడు బాగా మరిగించి చల్లార్చిన నీరు త్రాగడం మంచిది.

అపథ్యములు:—

పిష్టాన్నం తినకూడదు. పెసలు, మినుగులు, అనుములు వీనితో చేసే పదార్థాలు తినకూడదు. గేదెపాలు, ఆవుపాలు— వీని పెరుగు త్రాగకూడదు. చమురుగల పదార్థాలు తినకూడదు. శీతల, శ్లేష్మకర పదార్థాలు, ఫలాలు తినకూడదు. పాయసం త్రాగకూడదు. మైథునం, చల్లని నీళ్లతో స్నానం, అభ్యంజనం, మంచు గాలిలో తిరగడం పడుకోవడం మానెయ్యాలి.

సేకరణ : అకుండి నారాయణమూర్తి

తనకి తల్లి అయ్యే అదృష్టమయినా కలగ లేదు. నిజానికి పిల్లలే వుంటే తనకి బాధే లేదు. వాళ్లతో కాలక్షేపం చేస్తూ, వాళ్ల భవిష్యత్తును చక్కదిద్దటంలో కృషి చేసేది. అయినా పిల్లలెట్లా పుడతారు తనకి! అప్రయత్నంగా చిన్న నవ్వుతోపాటు పిచ్చి కలిగింది—'ఎట్లా పుడతారే పిల్లలు

మబ్బుచాటు వెన్నెల

ఎట్లా పుడతారే' అన్నపాట జ్ఞాపకం వచ్చి.

హఠాత్తుగా నిర్మల దగ్గరకి వచ్చిన ప్రభాకర్ చాలాకాలం తర్వాత ఆమె ముఖంలో నవ్వుచూసి సరదాపడి 'ఏమిటి విశేషం?' అన్నాడు.

ఆప్యాయతకి వాచిపోయిన నిర్మల వక్కొంటి ప్రేమికులను గురించి, వాళ్ళ మాటలు చెప్పకుండ వుండలేకపోయింది. ప్రభాకర్ నవ్వుతూ అంతా విన్నాడు.

బయట కారు హారన్ రెండుమూడు సార్లు మోగింది.

ప్రభాకర్ అయిష్టంగానే లేచి 'నేను అర్జంటుగా బొంబాయి వెడుతున్నాను నిర్మలా. వచ్చేసరికి పదిహేను రోజులయినా కావచ్చు, నీతో చెప్పిపోదామని వచ్చాను. ఇంకో ఆయనకూడ బయట కార్లో వున్నాడు.'

నిర్మలకి ఈ మాటలు కొత్త కాదు. కాని ఈరోజు అవే మాటలు నిర్మలకి ఈటెల్లా పొడుచుకున్నాయి.

* * *

ఆ మరునాడు వుదయం రాధ, రవి నిద్ర నించి కాకుండ పక్కలమీదనుంచి విచారంగా లేచారు.

రాత్రంతా నిద్రలేకుండ సంతోషంగా గడిపిన రోజులు ఎన్నో వున్నాయి. కాని నిద్రలేకుండా విచారంగా గడిపిన రాత్రి ఇది ఒక్కటే.

రవి ముఖం కడుక్కొని లేని కాఫీకోసం ఎదురుచూడకుండ అరిగిపోయిన చెప్పు లేసుకొని లుంగితోనే బయలుదేరాడు బజారుకి.

'ఏమండీ!'

దుఃఖం పొంగుకొస్తూ పిలిచింది రాధ.

'ఏమిటి రాధా?' ప్రేమగా అడిగాడు రవి.

'మీ నిర్ణయానికి తిరుగులేదా? నేను చెప్పినట్టు చెయ్యరా?'

'రాధా! ఒకటికి వందసార్లు నేను చెప్పేది ఇదే. గర్భంతోవున్న నిన్ను తిండి పెట్టక మాడ్చలేను. పోయిన, ఆ లెక్కలు రాసే పనికోసం బాధపడటమూ నా కిష్టం లేదు. ఉద్యోగం దొరికేవరకు రిక్షా తొక్కుతాను. అంతకంటే ఈ పరిస్థితిలో చెయ్యగలిగినది ఏమీలేదు.

రాధ ఏడుస్తూ నుంచొని వున్నది. రవి దగ్గరకొచ్చి ఎడంచెయ్యి వీపుమీదవేసి ఆప్యాయంగా నిమురుతూ కుడిచేతో కన్నీళ్ళు తుడిచాడు. ఒక్కసారిగా బావురుమని రవిని గట్టిగా కౌగలించుకుంది. రవి కళ్ళవెంట కూడ నీళ్ళు రాలాయి. ●

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యాసరచన పోటీ!

'ప్రజలూ - సినిమా'

మొదటి బహుమతి రు. 250

రెండవ బహుమతి రు. 200

మూడవ బహుమతి రు. 150

ఇంకా రు. 50 చొప్పున మూడు ప్రత్యేక బహుమతులు!

ముగింపు తేదీ: 3-2-1973

భారతదేశంలో సినిమా ఒక 'కళాసాధనం'గా ప్రచారంలోకి వచ్చినప్పటినుంచీ దానిని ఈ దేశం చరిత్ర, సంస్కృతి, ఆశయాలని ప్రతిబింబించే స్వరూపాలలో నిర్మించటానికి ప్రయత్నించిన వారి సంఖ్యకి తక్కువలేదు. స్వాతంత్ర్యోద్యమానికి సినిమా పరిశ్రమ వీలయినంత చెయ్యూత ఇస్తూ వచ్చిందంటే అతిశయోక్తి కాదు. 1947 తరువాత కూడా 'పురోగమన వాదా'లని బలపరిచే చిత్రాలని కొందరు తీస్తూనే ఉన్నారు. 'అభ్యుదయభావాలు' కొరత ఎన్నడూలేని తెలుగుసినిమా పరిశ్రమ ఎప్పుడూ, ఎవరికీ వెనుక ఉండిపోలేదు అనవచ్చు. కొంతకాలంగా తమిళనాడులో ఒకరకం భావాలకి ప్రచారం కల్పించే సినిమా వర్గాలవారి పలుకుబడి అత్యున్నతస్థాయిలో ఉంటున్నది. ఈ పలుకుబడి తమిళనాడు రాజకీయాలలో ఎటువంటి పరిణామాలనయినా తీసుకురాగలిగి నటువంటిది.

కొంతకాలంగా తెలుగువారి జీవితంలో తీవ్రమయిన సంచలనం ఒకటి చెలరేగింది. ఈ సంచలనం అన్నివర్గాలవారిమీదా తన ప్రభావం చూపిస్తున్నది. ఒక ప్రముఖ తెలుగు నాయుడు ఈ విషయములో తన అభిప్రాయాలు స్పష్టంగా తెలిపారు. తెరమీదనేకాక తెరవెనుక కూడా దేశసేవకోసం కృషిచెయ్యటానికి వెనుదియ్యని సినిమా పరిశ్రమలోని ప్రముఖులు ఈ సందర్భంలో తెలుగువారి జీవితాలని ఆవరించిన సంచలనాన్ని ఉపశమింప చెయ్యటానికి తగిన ప్రయత్నాలు చేస్తారనివారి అభిమానులేకాక తదితరులందరూ కూడా ఆశిస్తున్నారు.

రచయిత(త్రు)లందరూ ఉత్సాహంతో పాల్గొని ఈ 'ప్రజలూ-సినిమా' వ్యాసరచన పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1. స్వంత రచనలై ఉండాలి. అనువాదాలు, అనుకరణలు పంపరాదు.
2. వ్యాసాలు ఒక అరఠావు (ఎక్సర్ సైజు నోట్‌బుక్ పేజీకి రెండు రెట్లు)ని మించరాదు. కాగితానికి ఒక వైపునే సిరాతో రాయాలి.
3. వ్రాత ప్రతి మీద, కవరు మీద 'ఆంధ్ర సచిత్ర వార పత్రిక వ్యాస రచన పోటీకి' అని స్పష్టంగా రాయాలి. వ్యాసాలని 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, 7,తంబు చెట్టి స్ట్రీట్, మదరాసు—1. కి' పంపాలి. వ్యక్తులపేర పంపరాదు.
4. వ్రాత ప్రతులని ఎలాంటి పరిస్థితిలోనూ తిప్పి పంపటం సాధ్యం కాదు. కాబట్టి రచయిత(త్రు)లు నకలు వ్యాసాలతో పాటు స్వంత చిరునామాకల, స్టాంపులు అతికించిన కవర్లని జతపరచ నవసరం లేదు.
5. పోటీ తుది నిర్ణయం ఆంధ్ర సచిత్ర వార పత్రిక సంపాదకుడిదే. ఈ విషయమై ఎటు వంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపటానికి వీలు లేదు.
6. పోటీకి రచనలు 3—2—1973 లోగా మా కార్యాలయానికి చేరాలి. ఆ తర్వాత అందినవి అంగీకరింపబడవు.
7. పోటీ ఫలితాలు ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉగాది సంచికలో ప్రచురిస్తాము.



జరిగిన కథ

రామ్మూర్తికి ఇద్దరు కొడుకులూ, ఒక కుమార్తె. పెద్దవాడు ప్రసాద్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండవ వాడు కొంచెం అల్లరిచిల్లరగా తిరుగుతుంటాడు. కుమార్తె లక్ష్మి పెళ్ళికి ఎదిగి వుంది. భార్య కాంతమ్మ రోగిష్టిది. కాంచన ప్రసాద ఆఫీసులోనే పని చేస్తున్నది. ప్రసాద్ కాంచనా ప్రేమలో పడ్డారు. అందుచేత తండ్రి తెచ్చిన సంబంధాలని ప్రసాద్ ఇష్టపడలేదు. ప్రసాద్, కాంచనలా మరింత దగ్గరయ్యారు. పెళ్ళి చేసుకున్నారు. ప్రసాద్‌కి పెళ్ళివిషయాలను కున్న ... ల బాధ కలిగింది. రామ్మూర్తి ... ఆలస్యంగ వచ్చాడని సాకుతో ... ఉద్యోగంలోనుంచి తీసేశాడు. లక్ష్మికి సంబంధాలు చూస్తున్నారు. పెద్ద కొడుకు ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. కుమార్తె పెళ్ళికి ... పెట్టిన డబ్బులు కొడుకు చేతికిచ్చాడు రామ్మూర్తి. ప్రసాద్ ఆ డబ్బులు స్వంతం చేసుకున్నాడు పైగా ఆస్తిలోనూ, ఇంటిలోనూ వాటా అడిగాడు. భార్యకి రజనీకుమార్ కథ చెప్పాడు రామ్మూర్తి. కాంతమ్మ గారికి బాగా జబ్బు చేసింది. లక్ష్మి కంగారు పడింది. ... కి సంబంధించిన డబ్బును రాజా తీసుకుపోయాడు. రజనీకుమార్ రామ్మూర్తిని రక్షించాడు. కాశీ విశ్వనాథంగారి యింటి దగ్గర రజనీకుమార్ కుమారస్వామి అయ్యాడు. కుమారస్వామిని కాశీవిశ్వనాథంగారి ఇంట్లో అమ్మాయిలు అట్టి పెట్టించారు.

18

కొద్దిరోజులు పోయిన తరువాత కాశీ విశ్వనాథంగారి ఫేక్టరీలో ఉండే స్టోర్సు గుమాస్తా తిరపతయ్య కాశీయాత్ర వెళ్ళాడు. అందుచేత అతను నెల్లాళ్ళపాటు సెలవు పెట్టాడు.

ఆ సమయంలో స్టోర్సు గుమాస్తాగా పనిచేయడానికి కాశీవిశ్వనాథానికి ఒక విశ్వాస పాత్రుడైన మనిషి కావలసి వచ్చింది.

'కుమారస్వామికి చదవడం, రాయడం వచ్చు. చురుకుగా ఉంటాడు. విశ్వాస పాత్రునిలాగే కన్పిస్తున్నాడు కాబట్టి అతన్ని ఆ నెల్లాళ్ళపాటు స్టోర్సు గుమస్తాగా నియమిద్దా'మనుకొన్నాడు కాశీవిశ్వనాథం

'మాణిక్యం! మాణిక్యం!' అని పిలిచాడు కాశీవిశ్వనాధం

'మాణిక్యం లేదు. బయటకు వెళ్ళింది. ఏం కావాలండీ?' అని అడిగింది అతని భార్య అన్నపూర్ణమ్మ.

'కుమారస్వామిని ఒకసారి యిక్కడకు తీసుకొని వస్తుందని పిలిచాను'

'ఇప్పుడు కుమారస్వామి యెందుకండీ?' అని భర్తకు దగ్గరగావచ్చి మెల్లగా అడిగింది అన్నపూర్ణమ్మ.

'స్టోర్సు గుమాస్తా తిరపతయ్య యాత్ర వెళ్ళాడు అతను సెలవు పెట్టాడు. అతని స్థానంలో పనిచెయ్యడానికి ఒక నమ్మకమైన మనిషి కావాలి కుమారస్వామిని ఒక నెల్లాళ్ళపాటు ఆ పనిలో ఉంచుదామనుకొంటున్నాను' అన్నాడు కాశీ విశ్వనాథం.

'తాత మంచివాడైనంతమాత్రాన మన మనుమడూ మంచివాడని యెలాగ చెప్ప గలం? కొద్దిరోజులపాటు తోటపని బాగా చెయ్యడం వలన అతన్ని నమ్మి స్టోరు గుమస్తాగా పెట్టడం మంచిది కాదు' అన్నది అన్నపూర్ణమ్మ.

'సరే, అతన్ని మనం యెంతవరకూ నమ్మవచ్చో, ఒక పరీక్షచేసి చూద్దాం' అన్నాడు కాశీవిశ్వనాథం యేదో ఆలోచిస్తూ.

వ్యవహార విషయాలు యెప్పుడూ, కాశీ విశ్వనాథం భార్యకు చెప్పలేదు ఆమెకూడా యెప్పుడూ అడగనూ లేదు. సాటల సందర్భంలో కాశీ విశ్వనాథం యీ విషయం చెప్పాడు దీనికి అన్నపూర్ణమ్మ తన అభిప్రాయాన్ని తెలియచేసింది. 'కుమారస్వామి విశ్వాసపాత్రుడేనా?' అనే సందేహం విశ్వనాథానికీ కొంచెం ఉంది కాబట్టే, భార్య చెప్పిన దానికి అతను అంగీకరించాడు. కుమారస్వామిని పరీక్షచేయడానికి నిర్ణయించుకొన్నాడు విశ్వనాథం.

* * *

రజనీకుమార్ మద్రాసు వచ్చిన తరువాత రామ్మూర్తికి రెండు ఉత్తరాలు రాశాడు. కాని ఒకదానికీ అతనికి సమాధానం రాలేదు. 'దానికి కారణం యేమిటా?' అని రజనీకుమార్ ఆలోచించడం ప్రారంభించాడు.

'తాము సమాధానం రాస్తే రజని తనను గురించే ఆలోచిస్తుంటాడు. అతనికి చదువు మీద దృష్టి ఉండదు' అనే అభిప్రాయం తోనే రామ్మూర్తిగారు తనకు ఉత్తరం రాసి ఉండరు' అని అనుకొంటూ కుమారస్వామి బయటనుంచి తోటలోనికి వచ్చాడు.

తోటలో కొంచెందూరం రాగానే, దారి ప్రక్కను పడిఉన్న పర్సు ఒకటి అతనికి కన్పించింది. వెంటనే అతను దాన్ని తీసి చూశాడు. పర్సులో కొన్ని వందరూపాయలు నోట్లు, కొన్ని పది రూపాయల నోట్లు ఉన్నాయి. నోట్లతోపాటు ఒక తెల్లకాగితం కూడా అందులో ఉంది. వెంటనే కుమారస్వామి ఆ కాగితం పైకితీసి చూశాడు. ఆ కాగితంమీద కాశీవిశ్వనాథంగారి పేరు అడ్రసూ ఉన్నాయి.

కుమారస్వామి తిన్నగా కాశీవిశ్వనాథంగారి యింటికివచ్చి 'బాబూగారూ! బాబూగారూ!' అని పిలిచాడు;

కాశీవిశ్వనాథం, అన్నపూర్ణమ్మా కూడా కుమారస్వామి పర్సుతీయడాన్ని కిటికీలోనుంచి చూస్తూనే ఉన్నారు.

అయినా కాశీవిశ్వనాథం యేమీ తెలియనట్లుగా 'ఏం స్వామీ! యిలాగ వచ్చావు' అని అడుగుతూ బయటకువచ్చాడు.

అన్నపూర్ణమ్మకూడా భర్త వెనకనే వచ్చింది.

అప్పుడే బయటనుంచి వచ్చి కారు దిగింది సరళ. ఆమె యింట్లోనికి వచ్చే సరికి తల్లితండ్రులూ, కుమారస్వామీ కనిపించారు. ఆ సమయంలో అతను తమ యింటికి యెందుకు వచ్చాడో తెల్సుకోందామనే కుతూహలం ఆమెకు కలిగింది ఆమె మేడమీదకు వెళ్ళి దిగువను జరుగుతున్న సంభాషణ వింటున్నది.

'బాబుగారూ! యిదుగోనండి! మీ పర్సు. తోటలో దొరికింది' అంటూ కుమారస్వామి పర్సు కాశీవిశ్వనాథం చేతికి యిచ్చాడు.

కాశీవిశ్వనాథం పర్సు అటూ, యిటూ తిరగేస్తూ 'ఇది నీకు యెప్పుడు దొరికింది? ఇది నాదే అని నీకు యెలాగ తెలిసింది?', అని ప్రశ్నించాడు.

'ఇప్పుడే దొరికిందండి పర్సు లోపల కాగితంమీద మీ పేరు రాసి ఉందండి' అన్నాడు కుమారస్వామి.

'ఇదుగో, యీ యాభై రూపాయలు తీసుకో' అంటూ విశ్వనాధం అయిదు పది రూపాయల కాగితాలు స్వామికి యివ్వబోయాడు.

'ఎందుకండీ?'



ఎడపోయిన నా పెన్ను నకు దొరికింది. మువ్వు తీసుకొనివచ్చి నాకు యిచ్చావు. అందుకు నీకు బహుమానం' అన్నాడు విశ్వనాథం.

'వద్దండి'

'ఏం? యాభై రూపాయలు తక్కువనా? అయితే వందతీసుకో' అంటూ కాశీ విశ్వనాథం యింకో యాభై రూపాయలు కలిపి యివ్వబోయాడు.

'వద్దండి. నేను మీ తోటలో పని చేస్తున్నాను. మీ తాలూకు వస్తువు నాకు దొరికితే, దాన్ని మీకు అప్పగించడం నా ధర్మం. దానికి మీరు ప్రత్యేకంగా నాకు బహుమానం యివ్వనక్కరలేదు' అన్నాడు కుమారస్వామి.

కుమారస్వామి నిజాయితీకి, విశ్వనాథం, అన్నపూర్ణమ్మా, సరళాకూడా చాలా సంతోషించారు. ఆ తరువాత విషయాన్ని యెలాగ ప్రారంభించాలో విశ్వనాధానికి తెలియలేదు.

'నేను వస్తానండి' అంటూ కుమారస్వామి వెళ్ళిపోబోయాడు.

'ఒక మాటవిను!' అన్నాడు విశ్వనాథం.

కుమారస్వామి ఆగాడు.

'నువ్వు రోజూ పొద్దున్నే యెక్కడకో వెడుతున్నావు. ఏదైనా పనిచేస్తున్నావా?' అని అడిగాడు విశ్వనాథం.

'అప్పుడు తాను నిజం చెప్పినట్లయితే, తనకు యిబ్బంది కలగవచ్చును. తనకు యిబ్బంది కలిగినా, ఫరవాలేదు. ఏదో ఒక విధంగా సహించవచ్చునుకాని తన మూలంగా తాతయ్యకూడా మాట వస్తుంది. అందుచేత తను నిజం చెప్పడం మంచిదికాదు' అని తనలో అనుకొన్నాడు కుమారస్వామి.

'అవునండి. బోసుగారివద్ద పని చేస్తున్నాను' అని సమాధానం యిచ్చాడు కుమారస్వామి.

'బోసుగారు'యెవరు? వారివద్ద నువ్వేం చేస్తున్నావు?'

'బోసుగారు బొమ్మలు వేస్తారు వారు ఏదిం చెపితే, అది చెయ్యడమేనండి నా పని' అన్నాడు కుమారస్వామి అబద్ధం చెప్పకుండాను, నిజం తెలియకుండాను.

'నీకు జీతం యెంత యిస్తారు?'

'నెలకు డెబ్బై రూపాయలు యిస్తారండి' అన్నాడు కుమారస్వామి. 'ఒక అబద్ధం కప్పిపుచ్చుకోవడానికి యింకో అబద్ధం చెప్పవలసి వచ్చిందికదా!' అని అనుకొంటూ.

'మా ఫేక్టరీలో స్టోర్సు గుమాస్తా పని ఖాళీగా ఉంది. అందులో చేరు. నెలకు నూట యాభై రూపాయలు జీతం యిస్తాం' అన్నాడు విశ్వనాథం.

'వీల్లేదండి' అన్నాడు కుమారస్వామి యేమీ తొణక్కుండా.

'కుమారస్వామికి ప్రస్తుతం ఉన్న జీతానికి రెట్టింపు జీతం యిస్తామన్నప్పుడు అతను వెంటనే తమ ఉద్యోగంలో చేరతాడని, కానీ విశ్వనాథం అనుకున్నాడు కాని అతను 'వీల్లేద'ని అనగానే విశ్వనాధానికి ఆశ్చర్యం కలిగింది.

'జీతం రెండువందలు యిస్తాం. ఆలోచించుకో' అన్నాడు కాశీ విశ్వనాథం.

'మనం—మనప్రగతి'

నవాబుల హస్తం నుండి వీడి,
అలనాడు వచ్చింది
ఆంధ్రావనికి స్వరాజ్యం,
వినాశకాలే విపరీత బుద్ధే
అన్నట్టు
ఈనాడు కోరింది
ఆంధ్రావిభాగం.

శాంతి పథాన నడిచి
నిండు గుండెలో మెలగక,
సమభావమున మెలిగి
సహనము పెంచుకోక
కలహానికి కాలు దువ్వి రగిల్చి
సమరముతో చేయి కలిపితే
ఇంకెక్కడివి
బాపు సూత్రాలు
లేనిక న్యాయానికి
నామ రూపాలు.

ఆంధ్రులు వెలుగు దివ్వెలై
ప్రకాశించక
అంధులై కటిక చీకటితో
పోరాడుతుంటే
ఇంకెక్కడిది
సమతా భావం
నిలకెక్కడిది సహనానికి
మనలో ప్రతిరూపం.

—సుమశ్రీ

'నూటయాభై రూపాయల జీతానికి చేరకపోతే, రెండువందల' జీతానికి తప్పకుండా అంగీకరిస్తాడు' అని కాశీవిశ్వనాథం ఆలోచించాడు.

'అయినా, వీల్లేదండి'అన్నాడు కుమారస్వామి యేమీ ఆలోచించకుండానే.

'ఏం?' అని అడిగాడు విశ్వనాథం ఆశ్చర్యపోతూ.

'బోసుగారిదగ్గర ఆరుమాసాలు పనిచేస్తానని మాట యిచ్చానండి. అందుచేత మధ్యలో మానడానికి వీల్లేదండి.'

'మాట యిచ్చావనుకో. కాని ఆయన యిచ్చే జీతానికి మూడు రెట్లు నేను యిస్తాను. ఆ విషయం ఆలోచించుకో నీకు జీతం యింకా యెక్కువకావాలంటే చెప్పు?'

'మూడురెట్లుకాదు, మీరు ముప్ఫైరెట్లు జీతం యిచ్చినా, యీ ఆరుమాసాలపాటు నేను ఆయనదగ్గర పనిచేయవలసిందే. ఈ ఆరుమాసాలూ అయిపోయిన తరువాతే మరొక పనిగురించి ఆలోచించడం. డబ్బుకోసం మాట తప్పడం మంచిది కాదండి' అన్నాడు. కుమారస్వామి తిరిగి విశ్వనాధానికి నీతిబోధ చేస్తున్నట్లుగా.


'ఈ ఆరుమాసాలూ అయిపోయిన తరువాత మా దగ్గర పనిలో చేరతాననడం బాగానే ఉంది కాని అంతవరకు యీపని ఖాళీగా ఉంటుందా?' అని ప్రశ్నించాడు కాశీ విశ్వనాథం బెదిరిస్తున్న ధోరణిలో.

'ఏది యేమైనా కానివ్వండి! యీ ఆరు మాసాలపాటు నేను బోసుగారిదగ్గరే పని చేస్తాను' అన్నాడు కుమారస్వామి పట్టు దలగా.

కుమారస్వామి మాటల్లోని పట్టుదలా, నిలకడా విశ్వనాధానికే కాదు అన్నపూర్ణమ్మకూ సరళక్కూడా ఆశ్చర్యాన్ని కలిగించాయి. సామాన్యుడైన ఒక వ్యక్తి యింత ఆదర్శప్రాయంగా ప్రవర్తిస్తాడని వారు అసలు ఊహించలేకపోయారు.

'ఇటువంటి నిజాయితీ కలిగిన వ్యక్తిని యెట్టి పరిస్థితిలోనూ వదలుకోకూడద'నుకొన్నాడు కాశీ విశ్వనాథం.

'సరే, యీ ఆరుమాసాలూ నీయిష్టం వచ్చినచోటే పనిచెయ్! కాని ఆరుమాసాలూ అయిపోయిన తక్షణం నేను చెప్పిన పనిలో నువ్వు చేరాలి. లేకపోతే నీ చెవులు మెలివేసేస్తాను, జాగ్రత్త! నాపేరు కాశీ విశ్వనాథం!'


ఇది వరకు ఎన్నడూ లేనంత
తెల్లదనము
సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ బట్టలను ఉతుకుతుంది
సబ్బు కంటె రెట్టింపు బాగుగా పని చేస్తుంది మంచి నీళ్ల లేక ఉప్పు నీళ్లలో సగము శ్రమకే
NEW!
det
detergent washing cake
డెట్ బిళ్ల
ఇంకొక నాణ్యమైన డెట్ తయారు: క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్ పొడుము —
తెలుపు లేక నీలి రంగుది: బట్టలను అతి తెల్లగా ఉతుకుతుంది. రంగు బట్టలను అత్యంత ప్రకాశవంతముగా ఉతుకుతుంది. బట్టలకు మరియు చేతులకు ఎంతో నిరపాయమైనది
Shilpi HPMA-38a/72 Tel

అనగనగా...

అన్నాడు కాశీ విశ్వనాధంతో

ఈ మాటలు అంటున్నప్పుడు అతని స్వరంలో అభిమానం, చనువూ, బెదిరింపూ కూడా తొణికిసలాడాయి.

'సరేనండి' అని చెప్పి, కుమారస్వామి కాశీ విశ్వనాథం మాటలకు నవ్వుకొంటూ అక్కడనుంచి వెళ్ళిపోయాడు.

కుమారస్వామి మాటలు విని ఆశ్చర్యపోయిన విశ్వనాథం, అన్నపూర్ణమ్మా ఒకరి ముఖంలోనికి ఒకరు చూసుకున్నారు.

సరళకు కుమారస్వామి ప్రవర్తన చాలా నచ్చింది. ఆ సంఘటనతో ఆమెకు అతని మీద గౌరవం కలిగింది.

కుమారస్వామి ప్రవర్తన గురించి సరళ తన స్నేహితురాళ్ళకు చెప్పింది. వాళ్ళు కూడా అతని నిజాయితీకి ఆశ్చర్యపోయారు.

ఏదో కారణం వలన ఒకనాడు కాలేజీకి సెలవు వచ్చింది. అందుచేత సరళా ఆమె స్నేహితురాళ్ళూ చదువుకోవడంకోసం తోట లోనికి వచ్చారు. కాని వాళ్ళు పుస్తకాలు ఒక చోటను జాగ్రత్తగా పెట్టి, మామూలుగా కబుర్లు చెప్పకోవడం ప్రారంభించారు.

ఆ సమయంలోనే కుమారస్వామి బోసు వద్దనుంచి తిరిగివచ్చాడు. అతని చేతిలో పుస్తకాలు ఉన్నాయి. తోటలో కబుర్లు చెప్పకొంటున్న అమ్మాయిలను అతను చూశాడు కాని తలవంచుకొని తాతయ్య యింట్లోనికి వెళ్ళిపోబోయాడు.

అంతలో అమ్మాయిలు ఒకేసారి 'స్వామి! స్వామి!' అంటూ పిలవడం ప్రారంభించారు.

కుమారస్వామి తలయెత్తి అమ్మాయిలను చూశాడు. తాను వెంటనే వాళ్ళదగ్గరకు వెళ్ళకపోతే, వాళ్ళే తనదగ్గరకు వచ్చివేసే లాగున కన్పించారు. అందుచేత అతను వెంటనే అమ్మాయిల దగ్గరకు వెళ్ళి 'ఏమండి ?' అని అడిగాడు.

'స్వామి! ఏమిటా పుస్తకాలు? మమ్మల్ని చూడనియ్యవూ ?' .అని అందరూ ఒకేసారి బ్రతిమాలుతున్నట్లుగా అడిగారు.

దీనితో కుమారస్వామికి ఒక చిక్కు వచ్చి పడింది. ఆ పుస్తకాల్లో కొన్నిచోట్ల తన అసలు పేరుఉంది. అంతేకాకుండా తను వచ్చిన తరువాత కొద్దిరోజుల వరకు తన అడ్రసు కేరాఫ్ తాతయ్య అని రాశాడు. అందుచేత అమ్మాయిలు ఆ పుస్తకాలు చూసినట్లయితే నిజంగా తను యెవరో తెలిసిపోతుంది. ఆ విషయం అప్పుడే వాళ్ళకు తెలిసిపోవడం తనకు యిష్టంలేదు. ఒక వేళ తను పుస్తకాలు అమ్మాయిలకు చూపించకపోతే, వాళ్ళే పుస్తకాలు లాక్కొనే పద్ధతిలో ఉన్నారు. అందుచేత అప్పుడు యేదో యుక్తి వలన తప్పించుకోవడమే మంచి' దనుకొన్నాడు కుమారస్వామి.

'ఈ పుస్తకాలకేంగాని అమ్మాయిగార్లూ! మీకో కొత్తసంగతి చెబుతానండి!' అన్నాడు కుమారస్వామి కొంచెం సిగ్గుపడుతున్నట్లుగా.

'కొత్తసంగతి' అనేగానే అమ్మాయిల్లో చాలా ఉత్సాహం కలిగింది.

'ఏమిటా కొత్తసంగతి స్వామీ! ఏమిటా కొత్తసంగతి స్వామీ! చెప్పూ' అంటూ అమ్మాయిలు అతన్ని తొందరచేశారు.

కుమారస్వామికి దానితో సిగ్గు యింకా యెక్కువ అయింది 'ఏంలేదు లెండి' అని చెప్పి అతను తప్పించుకో చూశాడు.

'అది యేమిటో' తెలుసుకోవాలనే కుతూహలం అమ్మాయిల్లోకూడా యెక్కువ అయింది.

'ఆ కొత్తసంగతేమిటో చెప్పేవరకూ నిన్ను వదిలిపెట్టం' అంటూ అమ్మాయిలు అతన్ని చుట్టుముట్టారు.

అతను యింకా యెక్కువ సిగ్గుపడుతూ 'నేనుకూడా బొమ్మలు గీయడం నేర్చుకుంటున్నానండి' అన్నాడు.

ఆ మాట అమ్మాయిలకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది.

'నిజంగానా?' అని నలుగురు అమ్మాయిలూ ఒకేసారి ప్రశ్నించారు.

'నిజంగానే నండి.'

'అయితే, స్వామి! మా బొమ్మలు గీయవూ?' అని బ్రతిమాలుతున్నట్లుగా అడిగారు అమ్మాయిలు.

'ఉండండి, యీ పుస్తకాలు లోపల పెట్టేసి మళ్ళా వస్తాను' అంటూ కుమారస్వామి చకచకా తాతయ్య యింట్లోనికి వెళ్ళిపోయాడు.


అమ్మాయిలు కుమారస్వామి కోసం యెదురుచూస్తూ కూర్చున్నారు.

పుస్తకాలు యింట్లో ఉంచి, కుమారస్వామి కొద్ది నిముషాల్లోనే తిరిగివచ్చాడు. వచ్చేటప్పుడు కాగితం, పెన్సిలుకూడా తీసికొని వచ్చాడు.

'అమ్మాయిగార్లూ! బొమ్మలు గీయడం నేను యిప్పుడే నేర్చుకొంటున్నాను. అందుచేత నేను గీసే బొమ్మ అందంగా లేకపోతే, నన్ను యేమీ అనకూడదు' అన్నాడు కుమారస్వామి రాగానే.

'అలాగే'

'అంతేకాదు. నేను బొమ్మ గీయడం పూర్తయ్యేవరకూ మీరు యెవరూ చూడకూడదు' అని కుమారస్వామి షరతు పెట్టాడు.



[illegible] ఇద్దరూ వెళ్ళి ఆ బెంచిమీద కూర్చోండి. మీ బొమ్మ ఎలాగ ఉండాలని అనుకొంటున్నారో, అలాగే కూర్చోండి!

'రావే సరళా! మనం యిద్దరం ఒక కోట కూర్చుందాం' అన్నది గీత.

'ఓకే' అంటూ సరళ వెళ్ళి, బెంచీమీద ఒక పక్కను కూర్చుంది.

సరళకు పేలు చూస్తున్నట్లుగా గీత కూర్చుంది.

బెంచీమీద మరొక పక్కను నిర్మల పుస్తకం చదువుతున్నట్లుగా కూర్చుంది. ఆమె పక్కనే చెట్టుకొమ్మ పట్టుకొని జయ నిలబడింది.

అక్కడే ఒక పెద్దనీళ్ళకుండీ ఉంది. దీనిమీద కూర్చుని కుమారస్వామి వాళ్ళ బొమ్మలు గీయడం ప్రారంభించాడు. 'వాళ్ళ కొంటెతనానికి తగ్గట్టుగానే వాళ్ళ బొమ్మలు గీయా'లనుకొన్నాడు కుమారస్వామి.

కొంచెంసేపు అయినతరువాత గీత 'యిక మేం బొమ్మలు చూడవచ్చా?' అని అడిగింది.

'ఇంకా గీయడం పూర్తికాలేదు. ఇంకొంచెంసేపు మీరు అలాగే ఉండాలి' అని సమాధానం యిచ్చాడు కుమారస్వామి

'ఊ' అని మూలిగింది జయ.

'అమ్మాయిగార్లూ! మీ పేర్లు చెప్పండి!

అమ్మాయిలు వాళ్ళపేర్లు చెప్పారు.

కుమారస్వామి అమ్మాయిల బొమ్మలు రెండు కాగితాలమీద వేశాడు. ఒక కాగితం మీద గీతా, సరళా బొమ్మలు ఉన్నాయి. ఆ బొమ్మలకింద వాళ్ళపేర్లు రాశాడు. రెండవకాగితంమీద జయా, నిర్మలా బొమ్మలు ఉన్నాయి. ఆ బొమ్మలకింద వాళ్ళపేర్లు రాశాడు.

'ఇప్పుడు మేం బొమ్మలు చూడవచ్చా?' అని ప్రశ్నించింది సరళ.


'చూడవచ్చును కాని మీరు అక్కడే కూర్చోండి! నేనే తీసుకొనివచ్చి, యిస్తాను. అంతవరకూ మీరు కళ్ళుమూసుకోవాలి?'

'నువ్వు గీసిన బొమ్మలు చూడ్డానికి కళ్ళుమూసుకోవాలా ?' అని అడిగింది నిర్మల.

'చూడ్డానికి కళ్ళుమూసుకొనక్కరలేదు



VDS AG 1658 Tel.



కానండి, నేను మీ బొమ్మలు మీకు యిచ్చే వరకుమాత్రం కళ్ళుమూసుకోవాలి' అని ఖచ్చితంగా అన్నాడు స్వామి.

'కళ్ళుమూసుకోవడానికి అంగీకరించనట్లయితే, బొమ్మలు చూడడం ఆలస్యం అవుతుం'దని అమ్మాయిలు గ్రహించారు. అందుచేత బుద్ధిగా వాళ్ళు కళ్ళుమూసుకొన్నారు.

కుమారస్వామి అప్పుడు సరళ, గీతలకు ఒక కాగితం, నిర్మలా, జయలకు ఒకకాగితం అందించాడు.

అమ్మాయిలు ఆత్రుతగా కళ్ళువిప్పి కాగితాలమీదఉన్న బొమ్మలను చూడగానే వాళ్ళు పొట్టపగిలేటట్టుగా నవ్వడం ప్రారంభించారు.

కుమారస్వామి కాగితాలు యిచ్చివేసిన తరువాత తనకు యేమీ తెలియనట్టుగా వెళ్ళి నీళ్ళకుండీ గట్టుమీద మామూలుగా కూర్చున్నాడు.

ఆ బొమ్మలకు చూస్తున్నకొద్దీ అమ్మాయిలకు, సముద్రపు కెరటాల్లాగ నవ్వు వస్తున్నది. వాళ్ళు ఒకళ్ళనొకళ్ళు చూసుకొని యింకా నవ్వడం ప్రారంభించారు.

కొంతసేపు అయినతరువాత సరళ అతి కష్టంమీద నవ్వు ఆపుకొని 'నిర్మలా! ఆ బొమ్మ నన్ను చూడనియ్యవే' అని అడిగింది.

'ఆ బొమ్మ ముందుగా మాకు యివ్వండి' అని యెదురు అడిగింది నిర్మల నవ్వు ఆపుకొంటూ.

'ముందు మేం అడిగాం కాబట్టి మీరే మీబొమ్మ ముందు యివ్వాలి' అన్నది గీత.

'మీ బొమ్మ ముందు యిస్తేనే, మా బొమ్మ మేమియిస్తాం' అని చెప్పి, జయ బొమ్మను చూపింది. బొమ్మను చూపి, ఆమె మళ్ళా నవ్వడం ప్రారంభించింది.

సరళా గీతల బొమ్మలు ఉన్న కాగితం నిర్మలా, జయలకు, యిచ్చాడు కుమారస్వామి. అలాగే నిర్మలా, జయల బొమ్మలు ఉన్న కాగితం సరళా గీతలకు యిచ్చాడు అతను.

ఇంతవరకూ, అమ్మాయిలు యెదుటి వాళ్ళ బొమ్మలుచూసి నవ్వారు. ఇప్పుడు 'తమ బొమ్మలు యెలాగఉన్నాయో' చూడాలనే కుతూహలం వారికి కలిగింది.

'[illegible] ?...

అనగనగా...

బొమ్మలు ఒకేసారి మార్చుకుంటే సరిపోతుంది' అని మధ్యమార్గాన్ని సూచించాడు కుమారస్వామి.

'ఓకే' అన్నారు అమ్మాయిలు.

'నేను 'ఒకటి' అనగానే మీరు బొమ్మలు పట్టుకొని మధ్యకు రావాలి! 'రెండు' అనగానే బొమ్మలు తిరగవేసి ఒకదాని దగ్గర ఒకటి ఉంచాలి. 'మూడు' అనగానే యెవరికి కావలసిన బొమ్మలు వారు తీసుకోవాలి' అని చెప్పాడు కుమారస్వామి.

'డబుల్ ఓకే' అన్నారు అమ్మాయిలు.

'ఒకటి' అన్నాడు కుమారస్వామి.

సరళా, గీతా ఒక పక్కనుంచి, జయా నిర్మలా మరొక ప్రక్కనుంచి వచ్చి యెదురెదురుగా నిలబడ్డారు.

'రెండు' అన్నాడు కుమారస్వామి.

అమ్మాయిలు తమ చేతుల్లోని బొమ్మలను తిరగేసి సిమెంటు బెంచీమీద ఒకదాని పక్కను ఒకటి ఉంచారు.

'మూడు' అన్నాడు కుమారస్వామి.

అమ్మాయిలు బొమ్మలను తీసుకొని ఆత్రుతగా చూశారు.

సరళకు పేలు చూస్తున్నట్టుగా గీత కూర్చుంది కాబట్టి ఒక కోతికి మరొక కోతిపేలు చూస్తున్నట్టుగా బొమ్మవేసి వాటికింద 'సరళ' 'గీత' అని పేర్లు రాశాడు స్వామి.



కళ్ళజోడు పెట్టుకొని నిర్మల పుస్తకం చదువుతున్నట్టు కూర్చుంది. ఆమె పక్కనే జయ చెట్టుకొమ్మ పట్టుకొని నిలబడింది. అందుచేత ఒకకోతి కళ్ళజోడు పెట్టుకొని పుస్తకం చదువుతున్నట్టూ, మరొకకోతి కొమ్మ పట్టుకొని వేలాడుతున్నట్టుగాను బొమ్మలువేసి దిగువను వారి పేర్లు రాశాడు కుమారస్వామి.

అమ్మాయిలు యెవళ్ళ బొమ్మలను వాళ్ళు చూసుకొని నవ్వారు కాని ఆ నవ్వు యెంతోసేపు ఉండలేదు.

కోతులరూపంలో ఉన్న తమ బొమ్మలను చూడగానే అమ్మాయిలకు సంతోషం కోపం కూడా కలిగాయి.

'మా బొమ్మలు వేస్తానని చెప్పి యివా నువ్వు గీసే బొమ్మలు' అని అమ్మాయిలు నలుగురూ ఒకేసారి లేచి నిలబడి కుమారస్వామిని అడిగా .

'అమ్మాయిగార్లూ! బొమ్మలు గీయడం నేను యిప్పుడే నేర్చుకుంటున్నాను. కాబట్టి బొమ్మలు అందంగా లేకపోతే నన్నేమీ అనకూడదని ముందుగానే చెప్పాను కదండీ!' అన్నాడు కుమారస్వామి భయపడుతున్నట్టుగా.

'ఉండు! నీ పని చెప్తాం' అంటూ అమ్మాయిలు కుమారస్వామి దగ్గరకు వచ్చారు.

'అమ్మాయిగార్లూ! నన్ను రక్షించండి!' అని కేకలువేశాడు. కుమారస్వామి యేదో ఆపదలో చిక్కుకొన్న వాడిలాగ.

అతని మాటలు వినిపించుకోకుండా అమ్మాయిలు నలుగురూ అతన్ని నీటికుండీ లోపలికి తోసివేశారు.

'అమ్మాయిగార్లూ! అమ్మాయిగార్లూ! అని మళ్ళా కేకలువేశాడు కుమారస్వామి.

'అయిందా అబ్బాయిపని?' అని నవ్వుకొంటూ అమ్మాయిలు అక్కడనుంచి వెళ్ళిపోయారు.

కుమారస్వామి కొంటెతనం సరళకు చాలా సంతోషాన్ని కలిగించింది.

సరళయొక్క అందం, అల్లరి రెండూ కుమారును ఆకర్షించాయి. కాని అతను అప్పుడు ఉన్న పరిస్థితిలో విద్యే ప్రధానం కాబట్టి ఆమెను గురించి అతను అంతగా పట్టించుకోవలేదు.

(ఇంకా వుంది)


ఒక వారం విపరీతం ఘాతుకుడు

అక్రమసంబంధానికి ఫలితం

తిరువణ్ణామలైకు చెందిన సీతనారుతో కుప్పుస్వామి అనే ఆయన భార్య చిన్నతాయి అదే వూరుకు చెందిన కణ్ణన్ అనే అతనితో రంకు పెంచుకుందట. కానీ కొన్ని నెలలుగా కణ్ణన్ ఆమెతో కాస్త కాస్త పోట్లాడుతూండేవాడట. ఒకనాడు నేరుగా కణ్ణన్ ఆమె యింటికి వచ్చి, తలుపుతట్టి, తలుపు తీసిన చిన్నతాయిని అందుకు సిద్ధంగా వున్న కత్తితో తొమ్మిదిసార్లు యిష్టారాజ్యంగా పొడిచి, ఆమె ముక్కుకోసి పారిపోయాడట. చిన్నతాయి తిరువణ్ణామలై ఆసుపత్రిలో చనిపోయిందట.

కడుపునొప్పికి కరువైన మందు!

కడుపు నొప్పిని భరించలేక, వేరే మార్గాంతరంలేక, బెంగుళూరుకు చెందిన 68ఏళ్ళ సుబ్బన్న అనే ఆయన కత్తితో తన పొట్టలో పొడుచుకుని, ఆత్మహత్య



చేసుకున్నాడట. ఎన్నో రకాల మందులెన్నో తెలిసిన సుబ్బన్నకు కడుపునొప్పికి మందు దొరకలేదు ... ఏం విధి ...

పరారైన బాలరాజు

బెంగుళూరుకు చెందిన గోపాలరాజు అనే ఆయన కొడుకు బాలరాజు ఇంటితో పోట్లాడి, స్వతంత్రంగా బ్రతుకు నేర్చి, వేలూరు వెళ్ళిపోయాడట. ఒక వారం గడిచేసరికి చేతిలో డబ్బు అయిపోవడమేగాక, ఎక్కడా ఏ ఉద్యోగమూ దొరకలేదట. దాంతో మనస్సు విరిగిపోయిన బాలరాజు విషం త్రాగి హాయిగా మరణించాడట.

మంగలి కత్తితో హత్య

22 తేదీరాత్రి భోజనం ముగించుకుని, హోటలు నుంచి వెళుతున్న 22 ఏళ్ళ చంద్ర అనే అతన్ని కొందరు గుట్టుముట్టి చంపేశారట. అతని కంఠాన్ని వారు మంగలికత్తితో కోసివేశారట. అతని శవం బసవంగుడిలో సౌత్ఎండ్ రోడ్డులో పోలీసులకు దొరికిందట.

పోలీసులను తప్పించుకోడానికి ఆత్మహత్య

ఢిల్లీలో అనేక నేరాలు చేసి, పోలీసులచేత వెతకబడుతున్న ఘఫార్ అనే ఒకతను పోలీసుల నుంచి తప్పించుకోడానికి బొంబాయి వెళ్ళి దాక్కుంటే, ఆ విషయం తెల్సుకున్న పోలీసులు అతనికోసం వచ్చేశారట. తనకోసం వస్తున్నవారిని పసిగట్టి ఘఫార్ గబుక్కున కత్తితీసి పొట్టలో పొడుచుకుని, కుప్పగా కూలిపోయాడట. ఇది 19న తేదీన జరిగింది.

హత్యకి పురికొల్పిన అక్రమసంబంధం

చిత్తూరుజిల్లా కలారిపేట్టైకు చెందిన సుబ్రహ్మణ్య వుందర భార్య కణమ్మ అదే వూరుకు చెందిన నాగపుందరు అనే అతనితో రహస్య ప్రేమాయణం పెట్టుకుని తన పవిత్ర ప్రేమకు తనభర్త అడ్డొస్తున్నాడని గ్రహించి ప్రేమమీర అన్నంలో విషం కలిపి ఆయనకు పెట్టి చంపిందట



హోటల్లో హత్య

25వ తేదీ మధ్యాహ్నం బెంగుళూరు కెంపేగౌడ సర్కిలులో వున్న ఓ హోటలు యజమానితో నారాయణన్ అనే అతన్ని మరొకతను పొడిచేశాడట. నారాయణన్ ఆలస్యంగా పనిలోకి వచ్చినందుకు ఆతను నారాయణన్ మీద విరుచుకుపడి, అంతటితో ఆగక, కత్తితో అతని పొత్తికడుపులో పొడిచాడట. నారాయణన్ను సెయింట్ మార్థాస్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్సకు పూర్వమే చనిపోయాడట.

దాదర్ స్టేషన్లో ట్రంకులో శవం

29వ తేదీ మద్రాసు నుంచి బొంబాయి బయలుదేరిన రైలు దాదార్ స్టేషనులో ఆగిందట. ఆ స్టేషనులో బోలెడుమంది దిగి, అంతా వెళ్ళిపోయాక, ప్లాట్ఫారం మీద ఓ ట్రంకుపెట్టె వుందట. ఆ పెట్టె సొంతదారెవరో దాన్ని మరచిపోయి వుండి వుంటాడని అనుమానంతో రైల్వే అధికారులు,



రైల్వే పోలీసులు ఆ పెట్టెను పగలకొట్టి చూస్తే, లోపల 20 ఏళ్ళ అమ్మాయి శవం వుందట. ఆమె ముక్కులోంచి, నోట్లోంచి రక్తం కారినట్లు గుర్తులున్నాయట. ఆమె నల్ల స్కర్టు, పైజామా తొడుక్కుని వుందట. ఈ హత్యా రహస్యాన్ని పోలీసులు ఛేదిస్తున్నారట.

హత్యకు దారితీసిన పోట్లాట

బెంగుళూరు కలాసిపాళెంకు చెందిన 25 ఏళ్ళ కృష్ణన్ భార్య కుప్పమ్మను ఎవరో కత్తితో పొడిచి చంపేశారట. కుప్పమ్మకు, కృష్ణన్కు ముందురోజు ఏదో తీవ్రమైన పోట్లాట జరిగిందట. దీనిని ఆధారంగా చేసుకుని పోలీసులు అనుమానాస్పదమైన కృష్ణన్ కోసం గాలిస్తున్నారట

హుండీలో సంకెళ్ళు!

కొట్టాయానికి చెందిన శబరిమల అయ్యప్పస్వామి హుండీలో బంగారు సంకెళ్ళు, ఓ బంగారుపత్తి కూడా వున్నాయట.

మహాజనో యేన గతః స పంథాః



బులుసు వేంకటరమణయ్య — ధర్మపథం

మహాజనులు ఏదారంట నడుస్తారో, ఆ దారి వెంటనే నడవాలని దీని అర్థం. అంటే ఇక్కడ 'దారి' అని అనుకోకూడదు. వారు ఏట్టి పద్ధతులను అనుసరిస్తారో, ఆ పద్ధతులనే అనుసరించాలనీ, అలా అనుసరించినప్పుడే మేలు కలుగుతుందని దీని అభిప్రాయం.

మహాజనులంటే ఎవ్వరు? మహాజనులంటే జనసమూహం అని అర్థం చేసుకోకూడదు. అసలు విషయమేమో తెలుసుకోకుండా—గతానుగతికంగా ఒకరి ననుసరించి ఇంకొకరు—ఈ విధంగా చాలా మంది ఒక పద్ధతిని అనుసరించవచ్చును. కాని, అందరూ అనుసరిస్తున్నారని ఆ పద్ధతిని అనుసరించకూడదు. అది చెడ్డ పద్ధతి ఐతే దానివల్ల అనర్థమే కలుగుతుంది.

జన సామాన్యాన్ని తన చెప్పు చేతలలో ఉంచుకోగల నాయకులు మహాజనులని కొందరి అభిప్రాయం. ఆ నాయకులు యోగ్యులు కాకుండా స్వార్థపరులై ఉన్నట్లయితే—అనుయాయులు బాధ పడవలసి వస్తుంది. ప్రస్తుతం దేశంలో చాలా కర్మాగారాలలోనూ, కార్యాలయాలలోనూ పని చేసేవారు నాయకుల ఆజ్ఞ ప్రకారం సమ్మెలు చెయ్యడం, సమ్మె చేసిన కాలంలో జీతబత్తాలు లేక నానావస్థలు పడుతూ ఉండడం చూస్తూ ఉన్నాం. కొందరు నాయకులను వ్యతిరేకించి, విడివిడి సంఘాలుగా ఏర్పడడమూ ఉన్నది.

ఆచరించేవాడు ఉత్తమాశయాలు కలిగి శ్రేష్ఠుడై ఉన్నట్లయితే, అతడు చేసిన విధంగానే ఇతరులున్నూ ఆచరిస్తారు. అతడు దేనిని ప్రమాణముగా గ్రహిస్తాడో, లోకులు దానినే అనుసరిస్తారు. ఈ విషయమే భగవద్గీతలో ఇలా చెప్పబడింది—

'యద్యదాచరతి శ్రేష్ఠః
తత్తదేవేతరో జనః,
స యత్ ప్రమాణం కురుతే
లోకస్తదనువర్తతే.'

ఈ విషయాన్ని గమనించి శక్తి గల పెద్దమనుష్యులు తమ బుద్ధిని కుమార్గాలలోనికి పోనీయకుండా ఉత్తమ మార్గాన్నే అనుసరించవలసి ఉన్నది. లోకం యొక్క బాగోగులు తమ కృత్యాల పైనే ఆధారపడి ఉన్నవన్న విషయం ఏంతమాత్రం మరిచి పోకూడదు. ●

ఆత్మార్పణ

బెంగుళూరులో 22 ఏళ్ళ ప్రేమ అనే ఆమె జీవితం మీద విరక్తి చెంది, మీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మార్పణ చేసుకుందట. ఆమెకు జీవితంమీదవిరక్తి పుట్టడానికి కారణం తెలియలేదు.

నుజ్జునుజ్జైన సైకిలు

బెంగుళూరుకు దగ్గరలో వున్న దేవనహళ్ళికి చెందిన నైరసట్నంలో 60 ఏళ్ళవెంకటగౌడ సైకిలు మీద వెళుతుండగా, ఆయన్ని బస్సు గుద్దిందట. తత్ఫలితంగా ఆయన చనిపోయాడట.

పాడుపడిన బావిలో పదవతరగతి విద్యార్థి శవం!

అర్కోణం ప్రభుత్వ హైస్కూలులో 10వ తరగతి చదువుతున్న 20 ఏళ్ళ సీతారామ్ అనేఅతని శవం పాడుబడిన బావిలో 26వ తేదీన పోలీసులకు దొరికిందట. ఈ సీతారామ్ కాటుపాక్కమ్ అనే వూరువాడట. అర్కోణంలో చదువుకోడానికి ఓ రూము తీసుకుని వుంటున్నాడట. ఆ వూళ్ళో వీధిలోని నూతిలో దొరికిన యితని శవం గుండెల మీద కొన్ని గాయాలున్నాయట. ఇతని మరణంలోని మర్మం పోలీసు వెతుకుతోంది.

వేరేగత్యంతరంలేక...

విరుధాచలంలో మానసిక కోర్టు ప్రాంతంలో ఓ 35 ఏళ్ళ వ్యక్తి స్పృహ తప్పిన స్థితిలో వుండగా, పోలీసులు అతన్ని ఆసుపత్రిలో చేర్చారట. కానీ ఆ వ్యక్తి చికిత్సకు పూర్వమే చనిపోయాడట. అతని జేబులో దొరికిన ఓ పుస్తకంలోని సమాచారం బట్టి అతనిపేరు టి.పి.సుందరేశన్ అని తెలిసిందట. ఆ పుస్తకంలో వున్న ఓ ఉత్తరంలో అతను తన భార్యకు రాస్తూ 'నాకు మరణం తప్ప వేరే గత్యంతరం లేకపోయింది. పిల్లలను జాగ్రత్తగ చూడ గలవు' అని రాశాడట. పోస్టు మార్టమ్ వల్ల అతను విషం త్రాగి, మరణించినట్లు తేలిందట.

మనిషిని చంపి అంతర్ధానమైన మోటారు సైకిల్

బెంగుళూరు మారియప్పన్ పాళెం మెయిన్ రోడ్డు మీద మెరుపులా వెళ్ళిపోతున్న ఓ మోటారు సైకిలు 30ఏళ్ళ గణేశన్ అనే అతన్ని ఢామ్మనిగుద్ది, ఆగకనే పోయిందట. గణేశన్ రక్తస్రావముగులో వలవిలా తన్నుకుని, అక్కడికక్కడే చనిపోయాడట. ఇంతకీ నడిరోడ్డు మీద మనిషిని చంపికూడా ఆగకుండా పోయిన ఆ మోటారు సైకిలు నడిపిన ఆ వ్యక్తి ఎవరో పోలీసుల కృక్కూడా తెలియలేదట. అందుకు వారు విచారిస్తున్నారట. ఆ గణేశన్ ఓ హోటల్ వంటవాడట. ●

వ్యాయామంవల్ల గుండెజబ్బు!

కొంతమందికి వున్నట్టుండి చక్కని కండలు, బలము పుష్కలంగా సంపాదించేయాలని కోర్కె కలుగుతుంది. దాంతో ఇహ ఒళ్ళు హూనమయ్యే వ్యాయామం మొదలు పెడతారు. కానీ, యిలా పని మంచిది కాదని, గమ్మున బలం రావడంకోసం విపరీతంగా, అత్యాశగా చేసే యీ వ్యాయామాలవల్ల బలం రాకపోవడం సరికదా గుండెజబ్బు వంటివి కూడా వస్తాయట.

పాలసీసాలో ఎలుక!

మహారాష్ట్ర పాల సరఫరాలో యాజమాన్యంలో వున్న ప్రభుత్వ పాల కేంద్రంలో కొన్ని ఓ

ఒకవారం విపరీతం

పాల సీసాలో చక్కటి ఎలుక వచ్చిందట. సీసాలో తానేగాక, పాలుకూడా వుండడంవల్ల వూపిరాడక పాపం ఆ ఎలుక చనిపోయిందట. ఎంత జాగ్రత్త వహించినా యీరకం ఉపద్రవాలు జరుగుతూనే వున్నాయని శాసన సభలో పాలకేంద్రాభివృద్ధి మంత్రి కన్నప్ప అన్నారట. పాలసీసాల్లో పాలతోపాటు ఎలుకలు గాని, బొద్దింకలుగాని, చిన్న చిన్న వానపాములాంటివిగాని వస్తే ప్రజలు ఆశ్చర్యపడరాదు. ఏ ఏనుగైనా వస్తే ఆశ్చర్యపడవచ్చును!

డుంబు చెప్పిన కథ - 8

కథ అడ్డం తిరిగింది

- బుజ్జాయి



(ఇంకా వుంది)



'మీరు వెయ్యి చెప్పండి — లక్ష చెప్పండి — ఈ డబ్బులో ఒక్క పైసా ముట్టుకుందుకి వీల్లేదు. ముందునుండీ నేను చూస్తూనే వున్నాను. ఎప్పుడూ అది లేదని — ఇదిలేదని, మందులకని, స్కూలు జీతాలకని — ఏదో ఒక సాకుతో వందలకి వందలు ముట్టచెప్తూనే వున్నారు. నేను ముచ్చటపడి నెక్లెస్ చేయించుకుందామని వుంచుకున్న ఈ డబ్బు ... ఏమైనా సరే... నేనివ్వను. మీరేమనుకున్నా సరే...'

'అదికాదు లక్ష్మీ! ఇప్పటి అవసరం ఎలాంటిదో నువ్వు ఆలోచించకపోతే ఎలా చెప్పు? అంత దూరంనుండి నాన్న వచ్చారంటే సరదాకి కాదుకదా! లేదంటే పాపం — ఆయన చాలా చిన్నబుచ్చుకుంటారు. నా మాట విను. ఆ డబ్బు...'

'...ఇవ్వనంటే ఇవ్వను. మీ కష్టసుఖాల్లో, మంచిచెడ్డల్లో పాలు పంచుకుని, జీవితాన్ని మీకై అంకితం చేసుకున్న నేనెంత చిన్నబుచ్చుకుంటానో మీరూ ఆలోచించాలి. అంత బాధ్యత అని బాధపడకపోతే, ఎక్కడో అప్పుచేసి ఇచ్చిపంపరాదూ? నన్నుమాత్రం మరి విసిగించకండి—'

ఆరాత్రి పదిగంటలవేళ, తాను నిద్రపోతున్నాడని అనుకున్న ఆ నిమిషాల్లో, కొడుకూ కోడళ్ల సంభాషణ మరి నిలవనియ్యలేదు రాఘవయ్యగారిని.

కొండంత ఆశతో, కనీసం ఓ వెయ్యి రూపాయలైనా సర్దుతాడని, మిగతాది అక్కడా ఇక్కడా తెచ్చి, ఒక్కగానొక్క కూతురు సరోజ పెళ్ళి చేసెయ్యాలని ఆశించిన తనకు ఎదురైందేవిటి?

'మరి విసిగించకండి' అని పెళ్ళాం అనగానే, కిక్కురుమనకుండా, ఆ రాత్రి రామం పూరుకుంటాడని, తనని వుత్తిచేతుల్తో పంపించేస్తాడని, కలలోకూడా అనుకోలేదు.

ఏమైతేనేం, రిక్తహస్తాలతోనే తాను రైలెక్కేయాల్సి వచ్చింది.

'అయితే ఎలారా రామం ఈ పెళ్లి జరిగేది? సరోజ పెళ్లి మరి చెయ్యలేమని, చేతగాని తండ్రికి కూతురుగా పుట్టిన నేరానికి ఇలా బతుకంతా మొండిగానే బతికేయమని, ఇంకా తెగిస్తే...తెగిస్తే... నువ్వే మొగుణ్ని వెతుక్కోమని—చెప్పెయ్యమంటావా? ఏం చేద్దామంటావ్ రా?' అని వెళ్లేముందు అడిగిన దానికి, కోడలు ఇచ్చిన సమాధానం మహ షోగ్గావుంది. ఔన్మరి. కొడుకు చేతగాని చవట అయినప్పుడు, కోడలైనా ఏదో సలహా ఇవ్వాలిగా మరి!

'ఎందుకు మామగారూ అంత నిష్ఠూరంగా మాట్లాడతారు? అవసరాలకు ఎప్పుడు మేం ఆదుకోలేదు? చేతిలోవుంటే ఇవ్వకపోవడానికి మేం రాళ్ళా రాపాషాణాలూ కాంగా! ఈ మహా పట్నంలో, మండిపోతున్న ధరలతో — మేం ఎలా గడుపుకొస్తున్నామో ఎవరికీ అక్కర్లేదు. అయినా సరోజకేం తక్కువ? ఈ రోజుల్లో ఆడపిల్లలేం చేస్తున్నారు? తను పెళ్లికి తానే ఏ ఉద్యోగమో చేసుకుని, వెనకేసు

కుని, శుభ్రంగా ఓ ఇంటివాళ్లౌతున్నారు. ఆ ఉద్యోగంలో వున్నప్పుడే, సరోజ ఎలాగూ అందమైంది కాబట్టి, ఎవరో ఒకరు ప్రేమించకపోరు. అప్పుడు మరి...'

మరి వినలేక — ఆడదై వుండి, బాధ్యత గల ఇంటి కోడలై వుండి, సొంత ఆడబిడ్డ పెళ్లిగురించి లక్ష్మి ఇచ్చిన సలహా — మరి వినలేక, భోజనమైనా చెయ్యకుండా, ఆ ఇంటి గుమ్మం దాటేశాడు తను.

'కాస్త జరగవమ్మా — మరీ అంత కాళ్లుజాపుకుని పడుకుంటే, ఇవతల వాళ్లకి కనీసం కూర్చుందుకేనా జాగా వుండాలా ? ఇళ్లల్లోలాగ మరీ అంత సుఖం కావలిస్తే ఎలా ?—' అంటూ ఎదురు బెర్తుమీద పడుకున్న ఆవిడ కాళ్లు బలవంతానవెట్టి, ఎవరో కాస్త బలంగావున్న ఆమె జబర్దస్తీగా జాగా సంపాయించుకుంది.

'ఎవరమ్మా నువ్వు ? ఇలా పడుకున్న వాళ్లని లేపడం ఘోరమైన పాపమని తెలీదూ ? నీకు పంచమహా పాతకాలూ చుట్టుకోక పోతాయా ? యములాళ్లు నిన్ను గొరగొరా ఈడ్చుకు పోకపోతారా ?' అంటూ పురాణం శాస్త్రులుగారి సహధర్మచారిణి సోమిదేవమ్మగారు ఛర్రున లేచారు.

ఈ గొడవతో, తన ఆలోచనలు చెదిరిపోగా, నిద్దరాని కళ్లు తెరిచి, చుట్టూ చూసి, సర్దుకుని కూచున్నారు రాఘవయ్యగారు.

పంచమహా పాతకాలూ చుట్టుకుంటాయని శపించిన సోమిదేవమ్మగారు, ముందు రైలెక్కినప్పుడు, ఇలాగే పడుకున్న మరో ప్రయాణీకురాలిని లేపి, గలగలా పురాణం చదివేసి, తాను జాగా సంపాయించు కున్నదన్న సంగతి, తనకు జాగా దొరికిన మరుక్షణమే మరిచిపోయింది పాపం!

ఇలాంటివిని తలుచుకుంటే ఎంత ఆశ్చర్యమేస్తుందో ?

లక్ష్మిని తనఇంటి కోడలు చేసుకోమని, ఆమె తండ్రి తనని బతిమాలిన తీరు, ఆఖరికి — స్వయంగా లక్ష్మే — కాబోయే అత్తవారిల్లనే సిగ్గైనా లేకుండా తన ఇంటికి వచ్చి పార్వతితో—

'అత్తగారూ... మా పరిస్థితులు మీకు తెలియనివికావు. మా నాన్న సంపాదన ఎంతో మేం దాచినా, తెలీనివారు లేరు. నేనుగాక ఇంకా మరో ఇద్దరు ఆడపిల్లలున్నారు పెళ్లికి. కట్నాలపేరుతో నా బతుకు బండలు చెయ్యకండి. ఒక బరువు తగ్గినా తగ్గినట్టే. మీ పాదాలకు మొక్కుతాను. నన్ను మీ కడుపులో పెట్టుకుని కాపాడండి అత్తగారూ—' అంటూ ఏడ్చిన ఆరోజు — ఆ రోజు లక్ష్మి అయితే మరిచిపోయిందిగానీ తాను మరిచిపోగలడా ?

అలాఏడ్చి, తమ గుండెలు కరిగించి, ఇంట్లో స్థానం సంపాయించి, ఈనాడు తన సాటిఆడది—అందునా స్వయాన ఆడబిడ్డ అయిన సరోజ వివాహం గురించి — ఎంత నిబ్బరంగా, కఠోరంగా మాట్లాడగలుగుతోంది లక్ష్మి !

'అరబ్బూ లొట్టిపిట్టా' పాఠం గుర్తుకొచ్చి, తనలోతను నవ్వుకున్నారు రాఘవయ్యగారు.

కాస్త జాగాఇమ్మని ముందడిగి, తర్వాత లోన పడుకున్న అరబ్ మహాశయుణ్ణి బయటకు నెట్టి, లోపలి హాయిగా విశ్రమించిన ఒంటెకు, కొందరు మనుషులకు — ఏమిటి తేడా ?

తాను, బడిపంతులుగా — జీతాలు లేకపోయినా, ఎప్పుడూ అతుకులుపడ్డ బట్టలే వేసుకున్నా, నానా ఇబ్బందులూపడి కడుపు కట్టుకుని, పైసాపైసా కూడదీసి, రామాన్ని బియ్యే చదివించాడు. అక్కణ్నించి ఉద్యోగాల వేటలో హతాశుడై, డస్సిపోయి, నిరాశా నిస్పృహలు ముప్పిరిగొన్న తరుణంలో, పక్కవూళ్లో తన పాత విద్యార్థి ఒకడు బేంక్ ఏజంట్‌గా వున్నాడనే వార్త, తిరిగి తనలో ఆశాజ్యోతి వెలిగించింది. అతని దగ్గరకువెళ్ళి ఉద్యోగబిక్ష పెట్టమన్ననాటి సంఘటన కళ్లముందు మెదిలింది.

'చూడండి రామేశంగారూ! మీరు చిన్నప్పుడు నా దగ్గర చదువుకున్నారు. ఈనాడు నేను చాలా బాధల్లోవున్నాను. నా కొడుక్కి ఏదేనా వుద్యోగం దొరికితే, నాకు వాడు కాస్త తోడుగా వుంటాడు. ఈ సహాయం మీరు చెయ్యాలి' అని తానన్నప్పుడు —

అంతపెద్ద ఉద్యోగీ, చిన్నప్పటి తన శిష్యుడిలా లేచి, తన రెండుచేతులూ పట్టుకుని—

'మాష్టారూ ... ఏమిటా మాటలు మాష్టారూ...నన్ను 'మీరు' అని గౌరవిస్తున్నారా ? మీరిలా అనడం నాకెంత బాధకలిగిస్తుందో ఎలా చెప్పను మీకు ? క్రమశిక్షణ ఇచ్చి, సమవీక్షణతో మీరు మమ్మల్ని తీర్చిదిద్దారు. మీ ఆశీర్వాదం వల్లనే, నేనీనాడు ఈ స్థితిలో వున్నాను. కాకితో కబురుచేస్తే నేనే రానా మాష్టారూ? ఈపనికి మీరు స్వయంగా రావాలా ? నాకు విద్యాబిక్షపెట్టి, నన్నింతవాణ్ని చేసిన మీరు ... మీరా ... ఇలా అడుగుతున్నారు. మాష్టారూ ... మీచెయ్యి ఎప్పుడూ పైనే వుండాలి మాష్టారూ! తప్పకుండా మీ అబ్బాయికి ఉద్యోగం ఇప్పించే ఏర్పాటు చేస్తాను. ఈ విధంగానైనా మీ ఋణం తీర్చుకుంటాను. చిన్నప్పుడు నేను పడ్డ బాధలు, భోజనం లేక ఉపవాసాలున్న రోజులు — అది తెలిసి మీ ఇంటనే నాకు భోజనాలు ఏర్పాటుచేసిన మీ ఉదార హృదయం ... మాష్టారూ ... ఎలా మరిచిపోను మాష్టారూ...ఆ రోజులు—' బాధ, దుఃఖం గొంతుకలో కొట్టుకోగా, మాట పెగిలిరాక, అటుతిరిగి, కళ్లు తుడుచుకున్న రామేశం లాంటి శిష్యులు ... 'ఇంకా ఈ జీవితానికి ఏం కావాలి ? ఇంతకన్న ధన్యత్వమాత్రం ఏం వుంటుంది ? —' మనసు ద్రవించగా అనుకున్నారు రాఘవయ్యగారు.

ఉద్యోగం దొరికి, పెళ్లై, వేరేవూళ్లో కాపురం పెట్టగానే, రామం—అన్నీ మరిచిపోయి, పెళ్లాం కొంగుపట్టుకుని అప్పుడే 'విరామం' అంటున్నాడు.

'విశ్రాంతి ఎరగనిదిరా జీవితమంటే! చనిపోయే ఆఖరి క్షణంవరకూ, మనిషనే వాడు బాధ్యతలు విస్మరించ కూడదు—' అనే తన సిద్ధాంతానికి విరుద్ధంగా, రామం, ఈనాడు ఇలా బాధ్యతలు తప్పించుకో చూడడం రంపపుకోతే అయింది రాఘవయ్యగారికి.

రోగిష్టిఅయి, పక్షవాతంతో మంచం మీద పడివున్న పార్వతి—, తన వివాహం ఈ వయసులో, తలిదండ్రులకు ఒక పెద్ద సమస్యగా తయారయిందే—అన్న బెంగతో కృశించిపోతున్న సరోజ—, తను కనీసం స్కూలుఫైనలైనా చదవగలడా — అని బెంబేలు పడుతున్న చిన్నకొడుకు రాజా—, రిటైరై, నెలకి ఏభయి రూపాయిలేనా ఆర్జనలేని తన పరిస్థితులు...

వీటన్నింటినీ తాను పరిష్కరించగలడా? కుటుంబ పరిస్థితుల్ని పరిష్కరించలే

తను బతికుండి ఏం ప్రయోజనం? తానే ఓ సమస్యగా తయారు కాకముందే, తనని తాను అంకితం చేసుకుంటే—

'—ఏమౌతుంది. మిగిలినవాళ్ల భవిష్యత్తు ఏమౌతుంది? వాళ్లందర్నీ అలా నడిసముద్రంలో వదిలిపోవడం భావ్యమా?—' అని ఆలోచించడం చాలా తెలివితక్కువ. ఆరోగ్యమూ, ఆర్జనాలేని తనవంటి వాడి చావువల్ల నష్టంకన్న, మంచే జరగవచ్చు. బాధ్యతతో కొడుకూ కోడలూ ప్రవర్తించవచ్చు.

'మానాన్న వున్నాడు. ఆయన చూసుకుంటాడు' అనుకునే కొడుకూ—

'అది మామగారి బాధ్యత. ఆయనే ఏదో తంటాలు పడతారు—' అనే కోడలూ—ఇకనలా అనలేరు. అనుకోలేరు. ఇష్టం లేకపోయినా, లోకం కోసమేనా— తల్లిని, చెల్లిని, తమ్ముణ్ణీ—చూసుకుంటారు. నిజమైన బాధ్యత అంటే ఏమిటో అప్పుడు తెలిసొస్తుంది.

ఈ సమస్యా పరిష్కారానికి మార్గం ఒక్కటే— అది— తన చావు.

తను బతికుండకూడదు. ఈ పరిగెడుతున్న రైలు, ఈ చీకట్లను పూర్తిగా చీల్చకముందే, లోకంలోకి వెలుగు ప్రసరించకముందే, తనని తిరిగి వ్యామోహం, బతుకుమీద తీపి—కప్పివేయకముందే— తాను అనంతంలో కలిసిపోవాలి.

నేను చచ్చిపోతేనే మంచిది!

ఏ ఆర్జనాలేని తన వునికి ఎవరికి ఏం ప్రయోజనం? తన మరణం ఎవరికి ఏం నష్టం?

వెర్రి ఆవేశం ముంచుకురాగా, లేచి నిలుచున్నారు రాఘవయ్యగారు.


కంపార్ట్మెంట్లో బ్లూలైట్ డిమ్గా వెలుగుతోంది.

బాధ్యతల బరువుతో, బరువుగా ముందుకు అడుగులువేసి, గేటువద్దకు వచ్చారు.

దైన్యంగా సరోజ కళ్లముందు నిలిచింది

'నాన్నా...అంతపని చెయ్యకండి నాన్నా... నా పెళ్లి మీ మరణానికి కారణం కాకూడదు. వద్దు నాన్నా వద్దు— ఈ నిజాన్ని నేను భరించలేను. నాకు పెళ్లి కాకపోతేనేం? మీకు సహాయకారిగా వుండేందుకు ఉద్యోగం చేస్తాను నాన్నా ... మీరీ పని చెయ్యకండి నాన్నా... నామాట వినండి నాన్నా...'

'నాన్నా ... నేనింకా పోర్తుఫారమేనా పూర్తిచెయ్యలేదు. నా బ్రతుకేమౌతుంది చెప్పండి నాన్నా... మాకు అన్యాయం చెయ్యకండి నాన్నా ... అమ్మవుండి లేనట్టే ... మీరూ మమ్మల్ని వదిలివెళ్తారా నాన్నా...' రాజా వెక్కివెక్కి ఏడుస్తున్నాడు.



కాళ్లూ – చేతులతోపాటు, మాటకూడా పడిపోయి, మంచంమీద — అయిదేళ్లయి జీవచ్ఛవంలా కాలం గడుపుతున్న, తన ముప్ఫైఅయిదేళ్ల సహధర్మచారిణి — పార్వతిమాత్రం ఏమీ అనలేదు.

ఆమె కళ్లు జలజల వర్షిస్తున్నాయి. ముఖంలో ఏదో వ్యక్తం చెయ్యలేని భావం. మెడలోని మంగళసూత్రాలవేపే తదేకంగా చూస్తున్న కళ్లు.

'ఈ బాధలకి తోడు, నాకు వైధవ్యం అనే శిక్షకూడా విధిస్తారా? వద్దండి వద్దు...మీ చేతుల్లో ప్రాణాయినదిలే భాగ్యం ప్రసాదించండి. ఎలా గడవాల్సివుంటే అలా గడుస్తాయి రోజులు. మీరు మాత్రం ఈ ఘోరానికి పూనుకోవద్దు. నన్ను అన్యాయం చెయ్యకండి...' అని పార్వతమ్మ అనలేదు. గానీ ఆమె ముఖంలో భావాలను, భాషలోకి తర్జుమాచేస్తే, ఈ అర్థమే వస్తుంది.

ఏవీ, ఇవేవీ— కదిలించకపోయాయి — రాఘవయ్యగారి నిర్ణయాన్ని.

! ఆ చిరువెలుగులో, జేబులో కలం కాగితంతీసి, ఏవో రెండుముక్కలు రాసి, జేబులో పెట్టుకుని, గట్టిగా కళ్లుమూసుకుని ముందు కురికారు ఆయన.


సరిగ్గా అదేసమయానికి అక్కడికివచ్చిన టికెట్ కలెక్టర్, ఈ ఘోరాన్ని చూసి, చైన్ లాగేడు.

'కీచ్'మంటూ రైలు ఆగింది. జనం బిలబిలమంటూ దిగారు, ఏమైందంటే— ఏమైందని!

బేటరీలైట్లు వెలుగులు, ముళ్లపొదల్లో చిక్కుకున్న రాఘవయ్యగారి శవం, ప్రయాణీకుల్ని విభ్రాంతుల్ని చేసింది.

చనిపోయిన వ్యక్తి వివరాలకోసం, జేబులన్నీ వెతగ్గా రాఘవయ్యగారి చిన్నడైరీ దాంతోపాటు దాచిపెట్టుకున్న చిన్నకాగితం బయటపడ్డాయి. ఆ కాగితంలో వున్న ముక్కలు ఇవి—

'—బతికుండి బాధ్యతలు నిర్వర్తించలేను కాబట్టి చచ్చిపోవడం లేదునేను. నా చావు నా సమస్యలకి ఒక పరిష్కారం కావచ్చు. గానీ, పిల్లలు బాధ్యత కలిగి ప్రవర్తించాలంటే, ఒకొక్కప్పుడు, తల్లిదండ్రులు దూరం కావడంకూడా అవసరం. అందుకే నేను చచ్చిపోతున్నాను—' ●



క్రొత్త
ఎక్సోటికా టాల్క్
EXOTICA
Lakmé Luxury Talc
ప్రశస్తమైన ఆ పరిమళం
ఘుమ ఘుమ ఘుమ చిరకాలమూ
ఘుమ ఘుమా ఘుమ ఘుమా ఘుమ ఘుమా

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు—600017



దీర్ఘ రోగులకు
ఉత్తమ వైద్యము
పుంసకత్వము, శుక్ల నష్టము, స్వప్నదోషము, అసంతృప్తి, ఉబ్బసము, (దమ్ము), బోధ ఆస్మా, చెవుడు, కడుపునొప్పి, మొదలగు సర్వ వ్యాధులకు పోస్టలు ద్వారా కూడా వైద్యము చేయబడును.
శ్రీ బాలాజీ వైద్యశాల. డా: పి. కుమారస్వామి
కేంద్రం టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 551.
బ్రాంచి 9—డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17.

సంపూర్ణ ఆరోగ్యం
పొందండి



శాస్త్రీయ పద్ధతిలో శస్త్ర చికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్నిపొందుటకు సెక్సు స్పెషలిస్టు (గుప్తరోగనిపుణుల)ను సంప్రదించండి. 22 సంవత్సరాల అనుభవం.
డా॥ రాయ్ గవర్నమెంటు రిజిస్టర్డు నీరసము, నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనత మందుల ద్వారానేకాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.
సంప్రదించ వేళలు : ఉ. 8—00 నుండి 1—00 వరకు సా. 4—00 నుంచి రా: 9—30
ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితం.
రాయ్ మెడికల్ హాల్
గాంధీనగరం, అలంకార్ టాకీస్ ఎదుట
విజయవాడ 3 ఫోన్ : 74658

వారఫలం

2-2-1973 శుక్రవారం మొదలు 8-2-1973 గురువారం వరకు

మేషం : వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించ గలవు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. అధిక వ్యయం జరుగు తుంది.

వృషభం : మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయోజనసంగల పరిచయాలు యేర్పడ తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. పుణ్యకార్యాలు చేస్తారు

మిధునం : కొన్ని వ్యవహారాలలో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో చికాకులు యేర్పడతాయి. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు

కర్కాటకం : భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో చికాకులు కలుగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలలో నష్టం రాగలదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగు తుంది.

సింహం : వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. పోటీవారితో వాదప్రతివాదాలు తగవు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో మీ శ్రేయోభిలాషులు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకించ వచ్చును.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కన్య : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాలలో శ్రమ కలుగు తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వారం ఆఖరులో ప్రయత్నించిన ప్రతి పని సులువుగా నెరవేరుతుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాల లభిస్తాయి.

తుల : మీ కార్యక్రమాలలో అనుకూలత అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృశ్చికం : వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. పోటీవారితో గౌరవం బాగుంటుంది. వారం ఆఖరులో ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు:— విలాస వస్తువులు కొంటారు. నూతన విషయాలను తెలుసుకొంటారు.

ధనుస్సు : మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు ఇబ్బందిలని కలిగిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాలలో మీ కృషి రాణిస్తుంది.

మకరం : వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మిత్రులకు సహాయం చేస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లభిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అలంకార వస్తువుల కొంటారు.

కుంభం : కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. అధిక వ్యయం జరుగు తుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మీనం : మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో మీ విలువైన వస్తువులు పోవచ్చును. అనవసరమైన శ్రమ కలుగు తుంది. వారం ఆఖరులో అనుకూలత లభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు.

— మహేష్

చిక్కుల్లో చిన్నవాడు అను బాలయోగీశ్వరుని కథ

భారతదేశం సాధువులకి, వెర్రి నమ్మకాలకి, మూఢభక్తికి, అజ్ఞానానికి, అనాగరికతకి కేంద్రమని ఈ దేశానికి పిలవని పేరంటముగా వచ్చి చూచివెళ్ళిన యాత్రికులు తమ అభిప్రాయాలు గ్రంథస్థము చేసేస్తున్నారు. మిస్ మేయో దగ్గరనుంచి నైపాల్, సీగాల్‌ల వరకు ఇదే కథ నడిచింది.

కాని భక్తులు, మూఢభక్తులు నాగరికత, విజ్ఞానం వ్యాప్తిచెందిన పశ్చిమ దేశాల్లోనే లెక్కకు మించివున్నారని కాలం నిరూపిస్తోంది. ఐతే వారికి ఆధ్యాత్మిక బోధచేసే గురువులు, మోక్షానికి మార్గం చూపే సిద్ధేంద్రులు, జీవాత్మ పరమాత్మతో సంలీనము అవడానికి సహకరించే యోగులు తమ దేశాల్లో కరువయారేమో, భారతదేశం నుంచి వారిని డాలర్లతో కొనుక్కుంటున్నారు.

కొద్ది నెలల క్రితం ఢిల్లీనుంచి వెలువడే ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక కార్యాలయం మీద పెద్ద దాడి జరిగింది. ఢిల్లీలో శాంతిభద్రతలు కాపాడవలసిన అవసరం ఏర్పడింది. ఆ దినపత్రిక ఒక బాలయోగి గురించి 'ఉన్న నిజం' బయలుపెట్టడమే అందుకు కారణం.

కష్టమ్స్ కష్టము

ఈ రోజున తిరిగి ఆ బాలయోగి మళ్ళీ వార్తలలోకి వచ్చాడు. అమెరికానుంచి తన శిష్యులను వెంటబెట్టుకుని ఎనిమిది జంబో జట్ల మీద విలువయిన వజ్రాలు, నగలు వివరాలులేని విదేశీ మారకద్రవ్యం మొత్తం ఐదులక్షలతో పాలం విమానాశ్రయంలో దిగాడు. దిగుతూ కస్టమ్స్ అధికారులకు పని కల్పించాడు. ఆయన పేరు బాల యోగీశ్వర్ పరమహంస సద్గురుదేవ్ శ్రీ సంత్ జీ మహరాజ్.

బాల యోగీశ్వర్ వయసు 14 సంవత్సరాలయినా ఆయన భక్తులు అమెరికాలో 45 రాష్ట్రాలలో వేలసంఖ్యలో వున్నారుట. అమెరికా, కెనడా, దక్షిణాఫ్రికాలలో 600 మంది 'మహాత్ములు' బాలయోగీశ్వర్ 'ప్రేమ, శాంతి' సందేశాన్ని ప్రచారం చేస్తున్నారట. అమెరికన్లు బాలయోగీశ్వర్‌నకు రోల్స్‌రాయస్, మెర్సిడస్ కార్లు ఫలాల క్రింద, పుష్పాలక్రింద సమర్పించుకుంటూ వుంటారుట.

1957 లో భారతదేశంలో జన్మించిన బాలయోగీశ్వర్‌కి ఉగ్గుపాలతోనే దైవచింతన అలవడి ఉయ్యాలనుంచే జ్ఞానబోధ చేశాడుట. 1960 లో బాలయోగీశ్వరుని తండ్రి హన్స్ జీ మహరాజ్ 'మంచి అన్నది పెంచుమన్నా' అన్నది ఆదర్శంగా పెట్టుకుని 'డివైన్ లైఫ్ మిషన్' ప్రారంభించి ప్రేమనగర్ ఆశ్రమం స్థాపించారు.

1966 లో తండ్రి మరణించినపుడు ఎనిమిది సంవత్సరాల బాలయోగీశ్వరుని తండ్రి అనుచరులను 'నేనున్నాను. మీకు భయం లే'దని ఓదార్చాడు. అల్లరి పిల్లవాడుగా వుందామనుకున్న బాలయోగీశ్వర్ తండ్రి ఉద్యమాన్ని స్వీకరించాడు. 1970లో అమెరికన్లు బాలయోగీశ్వర్‌ని 'గురుమహరాజ్'గా చేయగా, తన ఉద్యమాన్ని అంతర్జాతీయ ఉద్యమం చేశాడు బాలయోగీశ్వర్. ఒక సంవత్సరకాలంలో ఆయన దివ్యకాంతి 30.000 మంది భక్తులమీద ప్రసరించిందట. వీరిలో మన కేంద్రప్రభుత్వంలోని అమాత్యులు, ఒక రాష్ట్రగవర్నర్ వున్నారుట (ఎవరో? వారెవరో ?)

'దివ్యకాంతి ఉద్యమా'నికి 'పరిశోధనాధ్యాపకు'డయిన బాలయోగీశ్వర్ 'నీవు పరిపూర్ణుడవు కమ్ము, భగవంతుని చూడగలవు. ఆ మార్గమునే నే ననుసరించితిని' అని సందేశము ఇస్తారు. నిషేధదార్థాలు, పొగాకు, మద్యము, లైంగిక విషయాలు వీటికి దూరంగా వుండమని బాలయోగి సలహా ఇస్తారు.

ఐస్‌క్రీమ్ కావాలి

ఆయన ఆహారం గురించి చింతగా చెప్పుకుంటారు. వాటిలో ఐస్‌క్రీమ్‌కి ప్రాముఖ్యం

(64వ పేజీ చూడండి)



బాలయోగీశ్వర్, ఆయన శిష్యబృందం

డిటెక్టివ్ సీరియల్



జరిగిన కథ

రాముం, రంగినాథం ఇద్దరగా జంటకవుల్లా ఒక డిటెక్టివ్ నవల రాయాలనుకున్నారు. రాయటానికి ఒక స్థలం కావాలి గనక 'హాస్టల్ వసీమ్'లో ఒక గది అద్దెకి తీసుకున్నారు. అక్కడ నవలరాయడం ఆరంభించారు పాత్రలపేర్లన్నీ హాస్టల్లో నివసించేవారి పేర్లే పెట్టేశారు వారు రాస్తున్నట్టుగా— వకుళాదేవి హత్య నిజంగా జరిగిపోయింది. ఎస్సయ్ భోలానాథ్ పరిశోధనకి ఉపక్రమించాడు.

3

కాసేపటికి మిత్రులిద్దరూ ఊపిరి తీసుకున్నారు. 'ఇప్పుడేం చేద్దాంరా?' అన్నాడు రంగినాథం.

'ఏదో ఒకటి చెయ్యాలి, త్వరగా. అవతల ఎస్. ఐ. భోలానాథ్ గది తర్వాత గది సోదా చేస్తూ వచ్చేస్తున్నాడు. నిమిషం ఆలస్యమయితే అరెస్టు నిమిషం దగ్గర కొచ్చినట్లే...!'

'ఏం చేద్దాం' అన్నాడు రాముం మరింత పేలవంగా.

ఉన్న తెలివి కంటే ఎక్కువ తెలివిగా మాట్లాడగలాడు రాముం రంగనాథానికి తెలివితేటలు రాముని కంటే బాగా తక్కువ. కాని ఆపత్సమయంలో అతనికుపాయం తళుక్కున తట్టుతుంది. అయితే — అది నిజంగా ప్రాణాపాయ సమయమై యుండాలి. ఈలోగా అతని మేధాసంపత్తి నిర్మొహమాటంగా నిరాకరిస్తుంది. ఇది ప్రాణప్రమాద సమయమే మించిపోతే ప్రాణ ప్రయాణ సమయం గూడా. అందుకనే అతనికి ఆలోచన తళుక్కుమన్నది. వెంటనే లేచాడు చేతిగుడ్డతో వజ్రాలు హారం పట్టుకున్నాడు. దాంట్లోనే దాన్ని గట్టిగా మూట కట్టాడు ఓసారి కిటికీలోంచి వలు ప్రక్కల తొంగి చూశాడు తర్వాత చేతి కొద్దీ గిరవాటు వేశాడు అది దూరంగా తోటలో వున్న గోరింట పొదలో పడింది. ఇద్దరి హృదయభారం పూర్తిగా తగ్గిపోయింది.

'ఇకరా; మనం కథలో పడదాం' అన్నాడు రంగనాథం.

'కథలో పడదాం సరేకాని, కథలో మనం ఏం రాస్తే అదే నిజంగా జరుగుతున్నట్లుందే!' రాముం మొహంలో నిజంగానే నిజమైన ఆందోళన వ్యక్తమవుతోంది

రంగనాథానిది దసలే మొద్దుమొహం. సాధారణంగా అతని మొహంలో ఏ భావం పలకదు. ఇప్పుడు కూడా పలకలేదు. అతను ఉలకలేదు, రాముం భావం అతనికింకా అర్థం కాలేదు.

'అదిగాదురా. మన వకుళాదేవి హత్య గావించబడుతుందని రాశాం అది నిజమయింది. మనం వజ్రాల హారం పోయిందన్నాం అదీ నిజమే అయింది.'


'కాని అది మన దగ్గర దొరుకుతుందని రాయలేదుగా?'

'రాయలేదు. అదీ రాస్తే — ఆ ఇనస్పెక్టరు, మనం ముందే ఆలోచించి—కుట్ర చేసి కుట్రపకారం జాగ్రత్తగా జరిపించిన, ఉద్దేశపూర్వకమైన. ఘోరమైన, హత్యని దీన్ని వర్ణించేవాడు'

'అంత పెద్ద పెద్ద మాటలు ఆ ఇనస్పెక్టరుకు రావు లేరా! అవ్వి నాకేం అర్థం కాటంలేదూ.'

'కనక మనం రాసే నవల ఇక్కడితో ఆపితే, అన్నివిధాల మంచిది' అంటూ రాముం తేల్చిచెప్పాడు కాని రంగనాథం 'ఈ రాముంగాడు భయపడుతున్నా'డనుకున్నాడు భయపడేవాణ్ణి ప్రోత్సహించటం రంగనాథం పుట్టుకతో నేర్చినవిద్య.

'భయపడకురా పిరికి వెధవా! నువ్వెందుకూ పనికిరాకపోయినా, డిటెక్టివ్ నవలా రచయితగా బాగా పనికివస్తావ్. ఈ నేర్పు నీ రక్తంలోనే వుందసలు. వెంట్రుక కనిపిస్తే చాలు, బిట్టతల పొంతకుట్లే పట్టు



కుంటావు. నీకెందుకూ; నువ్వు మాస్తాందు. నాలుగయిదేళ్ళలో నువ్వు ప్రఖ్యాత అపరాధ పరిశోధక నవలారచయితాగ్రగణ్యుడివైపోతావ్,' అని రఘునాథం పెద్ద సమాసం కావటాన — ఆయాసం వచ్చి ఆగిపోయాడు. వెంటనే అతనికో సందేహం వచ్చింది— లేకపోతే మరికాస్సేపు ఆయాసం తీర్చుకొనేవాడే.

'ఒరే! ఈ సమాసానికే నాకు ఆయాసం వచ్చిందిగదా. మన పూర్వీకులు పేజీ పేజీ సమాసాలు రాసేవాళ్ళు. వాళ్ళకెందుకు ఆయాసం రాలేదురా?' అన్నాడు.

రామం పూర్తిగా తికమకలాడుతున్నాడు!

ఈ 'సమాసా'లాతని మనసుకెక్కటం లేదు. పొడిమాటలు— చెవినపడినా — జారి క్రింద పడిపోతున్నాయి.

నవలలో రాసినట్లే హత్య జరగటం ఏమంత శుభసూచకంగా కనిపించటంలేదు. ఈ సమయంలో ఎస్సయ్ భోలానాధ్ వచ్చి —సోదాచేసి—కాగితాలు చదివితే......ఇద్దర్నీ హంతకులని వేరే నిరూపించనక్కరలేదు. కనక రాసిన కాగితాలన్నీ చింపి పారేద్దా మన్నాడు. ససేమిరా రంగనాధం ఒప్పుకో లేదు. చివరకు యిద్దరూ ఒక రాజీకివచ్చారు. రాజీ ప్రకారం వెంటనే కాగితాలన్నీ— బల్లమీదవున్న తివాసీ క్రింద దాచేశారు. దానిమీద నాలుగుసార్లు నడిచేశారు. అంతా బాగుందని సరి చూసుకుని కూర్చున్నారు. అంతలో ఎస్. ఐ. భోలానాధ్ తలుపుకొట్టి ప్రవేశించాడు. వెనకనే ఫజుల్‌సాహెబ్ మరిద్దరు పోలీసులూ వున్నారు.

ఎస్. ఐ. భోలానాధ్ రాగానే, గది అంతా కలియచూశాడు.

'వీరు నిన్ననే వచ్చి చేరారు. రామం గారూ రంగనాధంగారూ అని — డిటెక్టివ్ నవలల రచయితలట,' అని ఫజుల్‌సాహెబ్ అంటూనే వున్నాడు—ఎస్. ఐ. భోలానాధ్ గంభీరంగా 'ఊఁ; ఏమోయ్; గదంతా జాగ్రత్తగా వెతకండి. వజ్రాలహారం యిక్కడే వున్నట్లు నాకు వాసన తగుల్తోంది. వెత కండి' అంటూ అందరూ అదిరిపడేట్లు

ఖబర్దార్-ఖూనీకోర్

ఆజ్ఞాపించాడు.

'వాళ్లు వెతుకుతారు; మీరిట్లా కూర్చోండి సార్;' అంటూ కుర్చీ లాగి, ఆహ్వానించి కూర్చోబెట్టాడాయన్ని రామం.

ఆ కుర్చీ క్రిందే సరిగ్గా కాగితా లున్నాయి. కనక నిర్విచారంగా రామం వూపిరి పీల్చుకున్నాడు.

పోలీసులు గది అంతా వెతికారు. తివాసీ గూడా కుర్చీదాకా తొలగించి చూశారు. కనక ఆ మిగిలిన బెంగ కూడా తొలగి పోయింది.

భోలానాథ్ ప్రశ్నలు వేయటం ప్రారంభించాడు.

'మీ పేర్లూ ?'

'వాడు రామం; నేను రంగనాధం.'

'ఊరూ ?'

'ప్రస్తుతం హైదరాబాదే—జన్మస్థలం గుళ్లమామిళ్ళపల్లి. మా మేనత్త పేరు మీరు వినేవుంటారు...'

'మీ మేనత్త సంగతి మాకెందుకు ? వీళ్ళ ఎడ్రస్ వ్రాసుకోవోయ్.'

ఒక సీనియర్ పోలీసు ఎడ్రసు వ్రాసు కున్నాడు.

'మీరు వకుళాదేవిని ఎరుగుదురా ?'

'ఆఁ; నిన్ననే ఆమె పరిచయ భాగ్యం కలిగింది. ఆమె కాసేపు గదిలో కొచ్చి కూర్చుని మాట్లాడింది. అబ్బో! భలే బాగా మాట్లాడుతుందిలెండి!'

'ఏం మాట్లాడింది ?'

'అదే; మేమేమో... వ్రాసుకుంటు న్నాం ఆమేమో...అట్లా తలుపు తెరుచుకు వచ్చింది. వెంటనే 'క్రీ' అని కేకేసింది— అదేమిటంటే — 'హత్య చేసే వాళ్ళని చూస్తే—అట్లా కేకలెయ్యాలిగా!' అన్నది— అంతేగాదురా?' రామం యిక కల్పించుకో తప్పలేదు, లేకపోతే రంగనాధం నిజం చెప్పి ప్రమాదం తెచ్చేట్లున్నాడు.

'వాడు చెప్పేది మా కథలో సంగతి సార్.— వకుళాదేవి వచ్చింది. కాసేపు కూర్చుంది. ఏదో ముచ్చటగా లోకాభి రామాయణం మాట్లాడింది. తర్వాత ఆమె భర్తగారు వచ్చి ఆమెను తీసుకెళ్ళి పోయారు.'

'వకుళాదేవి మాటలు వల్ల మీకు ఏమని పించింది ?'

'నన్ను ప్రేమించినట్లు అనిపించింది.' రంగనాధం నిజం చెప్పాలన్న ఆదుర్దాతో చెప్పేశాడు.

'ఊఁ?...సరే. రాత్రి మీరు గదివిడిచి బయటకు వెళ్ళారా?'

'లేదుసార్. పూర్తిగా కుక్కిన పేను ల్లాగ నిద్రపోయాం.'

'కాదు సార్. వాడు నిద్రపోయాడు— నిజమే గాని; నేను నిద్రపోలేదు. గది విడిచి నేను రెండుసార్లు...!'

'అప్పుడు టైమెంతయింది?'

'పదిన్నరో—? పదకొండో!'


'సరిగ్గా అదే టైం...ఆ టైంలో మీరెక్కడికి వెళ్ళారు?'

'బాత్‌రూంలోకి.'

'లేదు. మీరు బాత్‌రూంలోకి వెళ్ళలేదు, నిజం చెప్పండి.' గట్టిగా దబాయించాడు. భోలానాధ్.

'నిజమే చెప్తున్నాను. అబద్ధం చెప్ప టానికి నాకేం ఖర్మ! కావాలంటే ఇవ్వాళ వచ్చి చూసుకోండి. సరిగ్గా పదిన్నరా — పదకొండు గంటల మధ్య — నేను రోజూ బాత్‌రూంకి వెళ్ళి తీరాను. అది నా జన్మ హక్కు. మీరు వద్దన్నా తప్పదు.'

ఇంకా ప్రశ్నల వర్షం పూర్తిగాలేదు. అంతలో మరొక పోలీసు గబగబా పరు గెత్తుకొచ్చాడు. 'ఇదిగో సార్. వజ్రాల హారం జేబురుమాల్లోకట్టి అక్కడ



తోటలో గోరింటపొదలోపడివుంది' అంటూ కిటికీలోంచి ఎదురుగా తోటలోవున్న గోరింట పొద చూపించాడు. పోలీసు. ఎస్సయ్ భోలా నాథ్ చూసి ఏవేవో అంచనాలు వేసుకున్నాడు. తర్వాత రంగనాథం దగ్గరకొచ్చి జేబు తడిమి చూశాడు జేబులోంచి జేబు గుడ్డ బయటకులాగాడు. రెండు జేబు రుమాళ్ళమీదా వున్న వాకలిగుర్తులు పోల్చి చూసుకున్నాడు తర్వాత కాసేపు తల పంకించాడు.

'మిస్టర్ ఫజుల్‌సాహెబ్; ఆకారు ఎవరిదన్నారూ?'

'వీరిదే సాబ్.'

'ఆ మీకారు తాళంచేతులిల్లా ఇవ్వండి'

'హోయస్; ఇస్తాం; కాని మా రంగనాధాన్నికూడా మీతో తీసుకెళ్లండి వాడు నడిపితేనే అగి నడుస్తుంది లేకపోతే ఫస్తే నడవదు ఏవిరా తాళం చేతులూ?'

రంగనాధం అప్పటికే తాళంచేతులకోసం గది అంతా వెతుకుతున్నాడు. ఎక్కడా కనబడలేదు

'ఇవ్వి మీకారు తాళం చెవులేనా?' అంటూ జేబులోంచి తాళంచెవులు తీసి భోలానాథ్ చూపించాడు

తమ తాళంచెవులు భోలానాథ్ చేతులో చూసి జంట రచయితలు జంటగా తెల్లబోయారు.

'ఇవ్వి మీదగ్గరకెట్లావచ్చాయ్' అన్నాడు రంగనాథం, తెల్లబోటాన్ని పూర్తిగా వెళ్లబెడుతూ.

'వకుళాదేవి చేతిలోనే దొరికాయి"

'వకుళాదేవి మాకారులో వెళ్ళిందా!' రామం గుండెలుమీద చెయ్యివేసుకున్నాడు.

'అవును, మీ కార్లోనే వెళ్లింది; మిస్టర్స్; మీమీద మాకు పూర్తిగా అనుమానంగావుంది. ఎంక్వయిరీ పూర్తి అయ్యేవరకూ, మీరు గది విడిచిపెట్టి వెళ్ళకండి వెళ్తే వెంటనే అరెస్టు చెయ్యాల్సివస్తుంది-' అన్నాడు—ఇనస్పెక్టర్ భోలానాథ్ తర్వాత మరోక్షణంఆగకుండా అందరితోబాటు గది విడిచి వెళ్ళిపోయాడు.

* * *

ఇనస్పెక్టరూ తక్కినవారందరూ కూడా వెళ్లిపోయారు.

రంగనాథం హుషారుగానే వున్నాడు. రామం అంత హుషారుగా లేదు.

'అంత బెంగపడిపోతావేంరా?' అన్నాడు రంగనాథం

'ఈ నవలగాదు గాని మనకు ఏదో దురదృష్టం పట్టుకుంది. దీన్లో రాశిందంతా నిజమే అయిపోతున్నట్లుంది. ఎందుకొచ్చింది? దీన్ని ముందు తగలబెడదాం'

అంత పని చెయ్యబోయాడు రామం.

కాని రంగనాథం ఆ కాగితాలను తగలబెట్టనివ్వలేదు. గంటసేపు వాద ప్రతి వాదనలు జరిగాయి. చివరకు రంగనాథం మాటే నెగ్గింది. ఆ మాటల సారాంశం యిదీ.

ఒక పని మొదలుపెట్టిన వేళావిశేషాన్ని బట్టి ఆ పని జరగటమో — జరగకపోటమో వుండవచ్చు —కాని యింతవరకూ ఏ వేళావిశేషం వల్లనైనా గూడా – ఈ స్నేహితులిద్దరూ కలిసి తలబెట్టిన ప[ని] ఎప్పుడూ జరగడమంటూ జరగలేదు ఎప్పుడూ జరగకపోవటమే జరిగింది వేళా విశేషాల్ని నమ్మితే—మనం జాతకాల్ని గూ[డా] నమ్మాలి నమ్మితీరాలి స్నేహితులిద్ద[రి] జాతకాలూ ఎవరు చూసినా తలపెట్టి[న] పనులవుతాయని చెప్పలేదు. గట్టిగా అవ[వని] చాలాసార్లు చెప్పారు.

ఇక ఏ వేళావిశేషంవల్లో, యివ్వాళ రాసి[న]ది తా జరుగుతోందన్న అనుమానం వస్తోంది నిజమే

ఇప్పుడు తెలివిగోటలు గలవాడు చెయ్యవ[ల]సిన పని ఒక్కటే వుంది. 'ఈ హ[త్య] చేసింది తాము కాదూ' అని రాసి ప[డే]య్యాలి. అంతటితో దాని మహోత్యం ఎట్లా వున్నా, నష్టం వుండదు ఆ తర్వాత ఈ

ఆల్బో-సాంగ్

అన్ని వయసుల వారికి ఆదర్శక బలవర్ధకం

మీరు అన్నివిధాల ఆరోగ్యంగా వుండాలంటే మీకు ఆల్బో సాంగ్ అవసరం. వృద్ధులకు, యువకులకు కూడా పటిష్టమైన శరీరాన్ని ఆరోగ్యాన్ని సంపాదించుటకు ప్రత్యేకమైన పదార్థాలు ఆల్బో-సాంగ్‌లో చేర్చబడ్డాయి. ఈ రోజు ప్రతిరోజూకూడా ఆల్బో-సాంగ్ తీసుకోండి. సర్వదా మీరు ఆరోగ్యంగా వుంటారు





జె. అండ్ జె. డీషేన్
హైదరాబాదు (దక్కన్).

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు :

ప్రచురణకి స్వీకరింపబడని తమ వ్రాత ప్రతులని తిప్పి పంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులుమాత్రం పంప రాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లు అయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాత ప్రతులతోగాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజీకల కవర్లు పంపినా వ్రాత ప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు :

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పిపంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగు మాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీల పయిన ఉన్న వ్రాతప్రతులే నవలల కింద పరిగణింప బడుతాయి.

కార్టూన్లు :

ప్రచురణకి స్వీకరింపబడని కార్టూన్ల తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయి నంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము. కాని, వాటి విషయమయి ఎటువంటి బాధ్యతనీ స్వీకరించ లేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్లు పంపగలరు.

సంపాదకుడు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఖబర్దార్-ఖూనీకోర్

హత్య చేసింది ఫలానా 'క-ఖ-గ-ఘ' అని వ్రాసి పారేస్తే—వాణ్ణి ఎస్. ఐ. భోలా నాథ్ పట్టుకుపోతాడు. ఈ దెబ్బతో వేళా విశేషాల ప్రభావం గూడా తేలిపోతుంది. రామాని కప్పటికి—రంగనాథం వాదన—తల కెక్కింది. నవలా రచన సాగించటానికే ఒప్పుకున్నాడు.

'అయితే కానియ్యి. ఇంతకూ వకుళా దేవిని ఎవరు హత్యచేసినట్లు రాద్దాం?' అన్నాడు.

'కాలభైరవం' అన్నాడు రంగనాథం.

రామానికా ట్విస్ట్ నచ్చలేదు...'ఎందు కురా వాణ్ణి చూస్తే నీకంత కోపం?' అన్నాడు.

'ఏమో; వాడి మొహం చూస్తే, వాడే హంతకుడిలాగనిపిస్తుంది నాకు. వాడి మొహం మీద 'గాట్లు'న్నాయి. అసలు మొహమే గుంటల మొహం, పైగా నిగనిగ లాడే నలుపూ; మీసాలూ. మీసాలంత పెద్ద కను బొమ్మలూ — అసలా కళ్లు చూస్తేనే— —!'

'పోనీ వాడే హంతకుడు అనుకుందాం. కాని హంతకుడన్న వాడికి ప్రతివాడికీ—వో మోటివ్ వుండాలి. వీడికేం మోటివ్ వుందనీ...?

'ఏం? మోటివ్ లేందే హత్య జరగ వంటుందా?'

'జరగదు.'

'అయితే నువ్వే ఏదో ఒక మోటివ్ కల్పించి పెట్టకూడదూ'?

'పెట్టవచ్చు. అది తేలికే'. అనిపించింది రామానికి. కాసేపు ఆలోచించాడు. రాసుకో చెప్తానన్నాడు. రంగనాథం కొత్త కాగితం తీసుకున్నాడు.

ఎస్సయి భోలానాథ్ ఒక్కొక్క ర్నే ప్రశ్నలు వేస్తూ, గదులు సోదాచేస్తూ, కాల భైరవంగారి గదిక్కూడా వెళ్ళాడు. అక్కడ కాలభైరవం గదిలో భార్యాభర్తలు దెబ్బలాడుకుంటున్నట్లు విని పించింది. లింటూ భోలానాథ్ పరివారంతో సహా గది బయట నుంచునివున్నాడు. లోపల కాలభైరవం—కోపంగా.

'నువ్వా దీక్షిత్‌గాణ్ణి ప్రేమించావ్!' అని నేరం మోపుతున్నాడు భార్యమీద.

'లేదూ—లేదూ—లేదు' అని మూడు సార్లు శ్రీమతి కోపంగా అరిచిరిధి.

కాల:—ఏడిశావ్, నోర్మూయ్. ఆ దీక్షిత్ గాడు కాఫీ తాగుతుంటే — నీ కళ్లు రెండూ వాడిమీదే వున్నాయి.

శ్రీమతి:—అందంగా వున్నాడు కాబట్టి వున్నాయి.

కాల:—వాణ్ణి చూసినప్పట్నుంచీ నేనంటే నీకు విసుగు ఎక్కువైంది. నేనంటే నీకు మొహం మొత్తింది.

శ్రీమతి :—మీ రంటే నాకు మొహం మొత్తటం ఎప్పుడో మొత్తేసింది.

కాల:—అందుకే వాళ్ళిద్దరి సరసశృంగా రాలూ కళ్ళారాచూస్తూ, నువ్వు యిన్నాళ్లూ ఆనందిస్తున్నావు!'

శ్రీమతి:— చూసి సంతోషించటంల తప్పేముంది? ఆ తలుపు కో 'కంత వుందాయె. కంత ఎందుకువుంది? ఈగదిల వాళ్లు ఆ గదిలో వాళ్ళను చూట్టానికేగా

కాల:—అందుకే నేను దానిమీద కాగిత అంటించినా నువ్వు తీసిపారేశావ్.

శ్రీమతి:—తీసిపారేశాను. అదేం దొం తనంగాదే! పైగా ఎటువంటి దృశ్యాలు క పించేవి! చూస్తే మీరుమాత్రం వదిల పెట్టేవారా? తడవకో మనోహరదృశ్యం చూశన్నా నేర్చుకునేవారు మీరు.

కాల: —అదంతా చూసిచూసీ,నీకా వకుళా దేవి అదృష్టంమీద అసూయ కలిగింది. అందుకని—అర్ధరాత్రివేళ—కారులో వెళ్లి!'

అక్కడిదాకా రంగనాథం తలవంచి వ్రాశాడు కాని యిక్కడ తలఎత్తి — వ్రాయటం మానేశాడు.

'అయితే నీ వుద్దేశ్యం — శ్రీమతి హత్య చేసిందనా?'

'ఏం చెయ్యగూడదా ?'

'ఛ; ఆడవాళ్ళు హత్య చేయ్యరా. అంతగా అయితే కాల్చుకు తింటారు గానీ ... నువ్వే ఆలోచించూ. నువ్వు చదివిన నవలల్లో ఎక్కడన్నా ఆడది ఆడదాన్ని హత్యచేసిందా?'

'మన కథలో చేస్తుంది!'

'నో, నో; అసంభవం. అధమం మన తెలుగు నవలల్లో అసంభవం. అందులో శ్రీమతిలాంటి అందమైన పేరున్న ఆడది— అసలు చెయ్యదు హత్య జరిగితే కాలభైర వంగాడే చెయ్యాలి. అయినా నీకు కాల భైరవంగాడంటే ఎందుకంత అభిమానం!

బోధనచేత హత్య చేయించి పారేయ్యక' రంగనాథం వదిలిపెట్టేటట్లు లేడని రామం తెల్సుకున్నాడు.

'సరే, రాసుకో' అన్నాడు.

'అదంతా చూసి నీకు వసుధాదేవి మీద అసూయ కలిగింది. అవునా!' అన్నాడు కాలభైరవం.

'ఆ మాట కాలభైరవం యిందాకే అన్నాడు' అన్నాడు రంగనాథం.

'అవును-అన్నది శ్రీమతి'

'దీక్షిత్‌గాడి మీద నీకు ప్రేమ పెరిగింది. అందుకే నాతో సరిగ్గా మాట్లాడటం మానేశావ్, మాట మాటకీ కసిరి కొట్టావ్, ఆఖరికి నా చెయ్యి తగిలినా, సబ్బుతో చెయ్యి రుద్దుకున్నావు. అవునా ?'

'అవును.'

'అందుకే వాళ్ళ సంతోషాన్ని—హద్దూ పద్దూ లేని వాళ్ళ ప్రణయ జీవితాన్ని, మన అనురాగానికే అవాంతరంగా పరిణమించిన వాళ్ళ నిశ్శృంఖలత్వాన్ని తుదముట్టించాలనిపించింది...అందుకే—'

అంతలో మిత్రుల తలుపు ఎవరో కొట్టారు ఫజల్‌సాహెబ్ ఖంగారుపడ్తూ ప్రవేశించాడు.

'హల్లో! ఫజల్ సాబు బ్యాగరా' అని, రంగనాథం—వెంటనే నాలిక కొరుక్కున్నాడు. తర్వాత వెంటనే—

'హాకేత్వమిస్తే 'హా'కాదు కదరా? పెద వది నాకిక్కడ కొన్ని విప్పుతూ కన్‌ఫ్యూజితో' అన్నాడు.

'ఏదో ఒకటి లెండి సార్ అనలే గాథ రాగా వుందంతా. ఇంతకూ యిది విన్నారా? హత్యచేసింది కాలభైరవంగారుట ఎస్సై. భోలానాథ్ ఆయన్ని అరెస్ట్ చేయబోతున్నారు'

'అరె!' అన్నాడు రామం

'ఒరే; యింతేనా, ఈ సంగతి మాకివరకే తెల్సు' అన్నాడు రంగనాథం

'షటప్' అని రామం ఓసారి ఉరిమాడు తర్వాత ఫజల్‌సాహెబ్‌తో 'కారణం ఏమిటి?' అన్నాడు.

'కారణం ఏముంది! ఆ దంపతుల రొమాన్స్ ఈయన భార్య చూస్తూ కూర్చునేదట. మెచ్చుకునేదిట. వాళ్ల శృంగారాలు అవేకా, భార్య చూస్తుంటే భరించలేకా ఈయనే హత్యకు పూనుకున్నట్లున్నాడు, ఇంకా ప్రశ్నలు పూర్తి గాలేదు. అంతా కనుక్కొస్తా.'

ఫజల్‌సాహెబ్ గబగబా వెళ్ళిపోయాడు స్నేహితులిద్దరూ అట్లాగే నిలబడిపోయారు చాలాసేపు.

* * *

'నీ అనుమానం నిజమేలాగుందిరా' అన్నాడు, రంగనాథం—వదివదిపేను నిమిషాలతిరాత.

'నిజమేనేమిటి! ప్రొంతకమ్మే నిజం.'—

'మనం ఏం రాస్తే అదే నిజమైపోతోంది. ఇవ్వాళ రాస్తున్నది కూడా — నిన్ననే జరిగిపోతోంది. అదీ ఇందులో విచిత్రం.'

కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులుగారి



"మేల్ మాయిల్ మందు"

వల్లరంగు, యెర్రరంగు, పొడలు, దద్దుర్లు, గజ్జి మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వినుగు పుట్టించు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు


సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచార్యి & సన్సు

5/22, మేల్‌మాయిల్ (P. O.) N. A. Dt.

గృహిణులకు వరప్రసాదము

అతి త్వరితంగా పూరీలు, చపాతీలు, పత్తిలు తయారుచేయుటకు ఆధునిక సాధనము —

ప్రీతి ప్రెస్ మేకర్



Manufactured and marketed by:

P. KESAVAN & COMPANY

P.B.No. 1129 T.D. Road, Ernakulam, Cochin-11

ఖబర్దార్ - ఖూనీకోర్

అంతలో రంగనాధానికేదో మంచి ఆలో చన వచ్చింది.

'మనం ఒకపని చేస్తే—?'

'ఏమిటది?'

'మీ బాబాయి నెలనెలా సరిగ్గా డబ్బు పంపక నిన్ను బాధ అవస్థలు పెడుతున్నాడు గదా—'

'అవును. దాదాపు చిన్నప్పట్నుంచి అంతే—వంద అడిగితే పాతిక యిస్తాడు. అల్లాగని రెండువందలడిగితే ముప్పైయ్యి యిస్తాడు. ఛీ. ఛీ,'

'కనక యీ హత్య మీ బాబాయి చేశాడని రాసేస్తే—'

'ఆయన మొన్న రాత్రి—విజయనగరంలో వున్నాడు—నిన్న ఇక్కడికెట్లా వస్తాడూ? రాత్రి యిక్కడ ఎట్లా హత్య చేస్తాడూ?'

'దానిదేముందోయ్. నిన్న రాత్రి మీ బాబాయి ఏనిమిదీ పదిహేను నిమిషాలకు అక్కడ విజయనగరంలో స్నేహితుడితో మాట్లాడుతున్నాడు. తొమ్మిది గంటలకు విశాఖపట్నం కారులో వచ్చి విమానం ఎక్కాడు. రాత్రి పదీ అయిదు నిమిషాలకు ఇక్కడ హైదరాబాదులో దిగాడు. టాక్సీలో పదీ నలభై అయిదుకి హత్యా ప్రదేశంలో ఉన్నాడు. పదీ ఏభైకి హత్య జరిగిపోయింది. పదీ ఏభైకి మళ్ళీ ఏయిరోడ్రోమ్ చేరుకున్నాడు. పదకొండూ అయిదుకు ప్లేనులో మద్రాసు వెళ్ళిపోయాడు.

'బాబాయి యిప్పుడు మద్రాసులో కాదు. విజయనగరంలోనే వున్నాడు. పైగా బాబాయికి 'మోటివ్' ఏముంది?' ఈ వకుళాదేవికీ ఆయనకీ సంబంధం ఏమిటి? ముక్కూ మొహం తెలియని వాళ్ళను విమానంలో వచ్చి హత్య చేయవలసిన అగత్య మేమిటి?'

'ఏదో ఒకటి కల్పించవోయ్. కారణాల కేమిటి? ఆఁ! మీ బాబాయి ఎక్స్ట్రా విలన్. ఆయన జన్మాంతం బ్రహ్మచారేగాని చిన్నతనంలో ఒక అందమైన స్త్రీని ప్రేమించాడు. పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. ఆమె నిరాకరించి వేరే పెళ్లి చేసుకుంది. తర్వాత చనిపోయింది. ఆవిడ కూతురే యీ వకుళాదేవి. ఎంత చెడ్డా ప్రేమించినావిడ కూతురుగదా. అందుకని—పాపం యిన్నాళ్లూ మీ బాబాయే రహస్యంగా పెంచి పెద్దదాన్ని చేశాడు. వకుళాదేవి దీక్షిత్‌తో రహస్యంగా లేచి వచ్చింది. అందుకు మీ బాబాయికి కోపం వచ్చింది...'

రామానికీ కల్పన బాగానే వచ్చింది, కాని మనసొప్పలేదు.

'కథ వరకూ ఇది బాగానే వుంది గానీ—పాపం మా బాబాయినే హంతకుణ్ణి చేసేద్దామంటావా?'

'ఓ; యస్‌గా. అసలు మీ బాబాయి లాంటి దుర్మార్గుడు మనకీ ప్రపంచంలో దొరకడు. నిన్నీ హైదరాబాదులో చదువుకు పెట్టి చదివిస్తూన్నాడు. కాని నెలనెలా డబ్బు పంపడు—ఇనతల పాపం నువ్వు ఏమైపోవాలనీ— నన్నడిగితే ఇది హత్యకంటె ఘోరమైన అపరాధం! నిలువునా కాఫీ క్కూడా డబ్బు యివ్వకుండా కాల్చి చంపటం! అటువంటి క్రూరాత్ముణ్ణి — రాజినాలని— వేమూరి గగ్గయ్యని......'... రంగనాథం ఉద్రేకంతో చెప్పుకుపోతుంటే రామానిక్కూడా బాబాయి మీద బాగానే కోపం వచ్చింది.

కాని మనసే ఒకపట్టాన ఒప్పుకోవటం లేదు. చాలాసేపు అన్ని కోణాల నుంచీ ఆలోచించాడు. చివరకు ఒక కోణం బాగా వచ్చింది. బాబాయే హత్య చేశాడని రాస్తే —అది నిజమయే అవకాశం ఏ కోశానా లేదు కనక తను నిశ్చయించుకని — 'ఇక రాసుకో చెప్తా'నన్నాడు...

(ఇంకా ఉంది)

భారతీయ చిత్రకారులు

రచన, చిత్రాలు: కాలిపు సోమరాజు

ప్రొఫెసర్ పలసీకర్



(జననం : 1916) శ్రీ శంకర బలవంత పలసీకర్ విదర్భలో సాకోలీలో జన్మించేరు. 1942లో జె. జె. స్కూలులో ప్రవేశించేరు. శ్రీ బేంద్రే గారి వద్ద శిక్షణ పొందేరు. ఆక్కడే అధ్యాపకులయ్యేరు. చిత్రకారులుగా అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించేరు. బహుమానాలు సన్మానాలు పొందేరు.

వీరిప్పుడు జె. జె. స్కూలులో 25 ఏళ్ళనుంచి అధ్యాపకులు. ఎంతో మంది కళాకారుల్ని వీరు తయారు చేసేరు. ఇప్పుడూ కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ చిత్రకళారీతులను వికసింప చేస్తూనే ఉన్నారు.

కొన్నాళ్ళు వీరు భారతీయ మినియేచర్ శైలిని గూర్చిన ప్రచారం చేసేరు. అలంకార శైలిని సమర్థించేరు. కాని అంతలోనే వీరు ఆధునిక శైలి వైపు ఆకర్షితులయ్యేరు. తర్వాత వీరి చిత్రాలలో భారతీయ తాంత్రిక ప్రతీకాలు కనిపించేయి.

వీరు తన చిత్రాలలో ప్రాచీన భారతీయ రహస్య వాదాన్ని చిత్రీకరించేరు.



వాళ్ళిద్దరు

వై. రాంబాబుశాయి

ఆవేళ రాజాబాబు ఆఫీసుకు రాలేదు.

కారణం తెలియదు గాని వానొచ్చినా ఆఫీసుకు హాజరయ్యే మనిషి శలవు చీటీ అయినా పంపించకుండా ఎగనామం పెట్టడంలో ఏదో పెద్ద కారణమే ఉండాలి.

అయిదుకాగానే ఫైళ్ళన్నీ జాగ్రత్తగా షెల్ఫ్‌లోకి జేరవేసి, సెక్షన్ ఆఫీసరుగారి శలవు తీసుకుని, బయటి ప్రపంచంలోకి అడుగుపెట్టాను. కాకాహోటల్లో కాఫీ పట్టించి, రాజాబాబు ఏకాంతవాసానికి బయలుదేరాను.

అతనులేడు లేడని గదిగుమ్మానికి వేలాడుతున్న తాళం చెప్పింది. ఆలోచన పరిపరి విధాలపోయింది.

ఆరోగ్యం బాగుండక అతను ఆఫీసుకు రావడానికి వీలుకాలేదనుకున్నాను నా ఊహ తప్పిపోయింది.

ఆలోచిస్తూనే నడుస్తున్నాను.

అతన్నందరూ అతిముద్దుగా రాజాబాబని పిలుస్తారు.

గమత్తైన చమక్కులు గడియకొక్కటి చొప్పున అతిలాఘవంగా అతను విసరగలడు. దిగులనేది లేదు మౌనం ససేమిరా సరిపడదు. సదా సరసోక్తులే. అనుక్షణమూ అద్భుతమైన చిరునవ్వుల జల్లులే చెప్పింది చెప్పకుండా అతను గంటకు కొన్నివేల జోకులు చెప్పగలడు నవ్వనని పంతం పట్టుక్కూర్చున్న పరమమూర్ఖుడ్నైనా అరక్షణంలో నవ్వించగల నేర్పు అతనికుంది. రాజాబాబు బిరుదాన్ని అతగాడికెవ్వరు ప్రసాదించారో తెలీదుగాని, అది అక్షరాలా అతనికి తగును.

అతను భారీమనిషికాదు. బహు వాజూక్కైనవాడు ఏమంత అందగాడు కాదు. అతని అందమల్లా అతని చిరునవ్వులోనే.

నవ్వని మీసకట్టు. సగం మడిచిన చేతులు. సాదాగా మాట్లాడడం అతనివల్ల కాదు సగం తెలుగూ, సగం ఇంగ్లీషూ సరదాగా కలబోసి పలికించు బరిచిరమాదిరి

చక్కని చిరునవ్వుతో రాజాబాబు కొకటి మిఠాయించి పరిసరాలను పరాచికాలతో ముంచెత్తడం అతని హాబీ.

అతని వ్యంగ్యధోరణికి అప్పుడప్పుడు మిత్రులు కొందరు ముఖాలు ముడచుకున్నా రాజాబాబు తన సహజధోరణికి ఏమాత్రం పోనివ్వకోడు.

అతనూ నేనూ ఒకేరోజున, ఏడాది కిందట ఆ ఆఫీసులో చేరాం. ఒకే ప్రాంతం వాళ్లంకావడం కారణంగా మా స్నేహం చిక్కనై మనసులు దగ్గరయ్యాయి.

అయ్యరు కరుణాకటాక్షాలతో వడ్డించిన మెతుకులు కొన్ని ముక్కుతూ మూల్గుతూ దిగమింగి, గదికి జేరుకొన్నాను.

రాజాబాబుకు పెళ్లికాలేదు. ఇద్దరం బ్రహ్మచారులుగానే కాలం గడుపుకొంటున్నాము.

'పెళ్లి చేసుకోడమనేది జీవితంలో అందరూ వేసే తప్పటడుగు. మారేజ్ అయితే లైఫ్‌లో ఛామ్ పోతుంది గురూగారూ! మన వరదాలు మనవి కాకపోతాయి హీరోయిన్ కోరికలు తీర్చడంకోసం మనం లైఫ్‌ని తాకట్టు పెట్టేయాల్సొస్తుంది. మనస్సు లాగూ ఆవిడ పరమైపోతుంది. ఇక మిగిలేది—డామేజ్ చివరకు. మిగిలేది ఏవిటి చెప్పండి!'

ఇదీ రాజాబాబు ధోరణి.

గది తాళం తీస్తూ వరండాలోకి చూశాను. అటువైపు మెట్లమీద ఎవరో

వాళ్లిద్దరు

కనిపించారు. ఇంటివారబ్బాయి కాబోలను కుని, 'చంద్రా!' అని పిలిచాను. సమాధానం రాలేదు. గదిలో లైటువేసి, పాంటు విడిచి, లుంగీ చుట్టుకుంటూ బయటికి వచ్చాను. మళ్ళీ— 'చంద్రశేఖరం!' అని పిలిచాను

మనిషిలో కదలిక కనిపించింది. రెండడుగులు వేశాను.

మెట్లమీద అడ్డదిడ్డంగా ఎవరో పడుకున్నారు. చిరు చీకటిలో ఎవరో తెలియలేదు దగ్గరకు వెళ్లి ముఖం చూస్తే— రాజాబాబు

'రాజాబాబుగారూ!' అని పిలిచాను తట్టి లేపుతూ.

రాజాబాబు చటుక్కున లేచి నిలబడ్డాడు. వరండాలోంచి, లైటు వెలుగులోకి తూలుతూ వొచ్చి, 'వచ్చారు సార్! నమస్కారం!' అంటూ గదిలోకి అడుగు పెట్టాడు. నిలబడలేనట్టు, మడత మంచంమీదికి వాలిపోయాడు.

అతని వాలకం చూస్తే అనుమానం కలిగింది.

'ఒంట్లో బాగులేదా?'

'ఒంట్లోకేమండీ—సలక్షణంగా ఉన్నాను. మనస్సు మాత్రం చెడింది. మెడిసిన్ ఏవిటో...'

గుప్పుమంది.

కుర్చీలో కూచుంటూ — 'ఆఫీసుకు రాలేదేం?' అనడిగాను అతను నవ్వాడు దేవదాసు నవ్వినట్టుగా ఉంది. పొరమారినట్టుంది. దగ్గాడు

'ఇదెప్పటినించి?' అనడిగాను, ఆశ్చర్యంనించి తేరుకోడానికి ప్రయత్నిస్తూ.

'నమస్కారం రామచంద్రంగారూ! క్షమించాలి. నేను తాగేను. తప్పు చేశాను' అంటూ చేతులు జోడించాడు.

మాటలు ముద్దగా ఉన్నాయి. వళ్లు స్వాధీనంలో లేదు ఏం మాట్లాడుతున్నాడో తెలీకుండా వాగేస్తున్నాడు.

'మనస్సు చెడిపోయింది సార్! మనస్సు చెడిపోతే మరేది దారి? గురూగారూ గొంతుక మండిపోయింది. మీరేం బాధ పడొద్దు. డోంట్ వర్రీ! ఒక మనిషి గురించి మరో మనిషి కేర్ చెయ్యకూడదు మీ లైఫ్ మీది నా లైఫ్ నాది నాగురించి మీరేం వర్రీ కావొద్దు. నేను చాలా మంచి వాణ్ణి గురూగారూ! కానెం చేయను నన్ను నేనే దగా చేసుకున్నాను. ఇట్స్ రియల్లీ ఏ పిటీ!'


నాకు నిజంగా బాధనిపించింది. అతను మంచివాడే మనసెందుకో నొచ్చుకుంది. నొచ్చుకోటం విరిగుండాలి. అందికే— అలవాటులేని ఈ పని చేశాడు.

జరిగిందేమిటో తరచి తరచి ప్రశ్నించినందువల్ల ఫలితంలేదు ఆవేశం అణగారితే, లోపలికి ప్రవహించిన దాని ప్రభావం నన్నగిల్లితే, అప్పుడు అసలు కథంతా దానంతటదే బయటికి వొస్తుంది.

ఆ ఉద్దేశంతోనే— 'రాజాబాబూగారూ! మీరు కాస్సేపు కన్ను మూయండి! మనసులో బాధ సర్దుకుంటుంది' అన్నాను.

రావణాసురుడి మాదిరి నవ్వాడు రాజాబాబు.

'కమ్మని కల కరిగిపోయింది గురూగారూ! మేన్ ప్రపోజెస్ అన్నాడు వాడెవడో! 'కలడు కలండనెడివాడి' సంగతి నిఖ్ఖంగా చెప్పలేను. నేనేం ఎక్స్‌పెరిమెంట్సు చేయలేదు. రుజూలు నా దగ్గరలేవు. జరిగిందంతా మాత్రం—మీరు నమ్మరు సార్ — కలగన్న దానికి కంప్లీట్ వ్యతిరేకం. డోంట్ మిస్టేక్‌మీ! ఇవాళ మాటలు సరిగా రావడంలేదు. ఎప్పుడో జరిగింది. దాని రిజల్ట్సు ఇవుళ. ఇవాళ అదంతా మళ్లీ—



'శ్లైక్ వి పిక్చర్— యూ పెటెమి స్లీజ్!—నా కళ్ళముందు కనిపించింది......'

మరి మాటలు రాలేదు. మత్తుగా ఒరిగాడు. ఒరిగినవాడు ఒరిగినట్టే గాఢ నిద్రలోకి జారుకున్నాడు.

రాజబాబు మనసు వెన్నే అయితే—అది కరిగిపోయింది. అతని చిత్తం చిత్రమైన అద్దమే అయితే—అది పగిలిపోయింది. కాకపోతే అతనీమాదిరిగా వ్యవహరించడు.

సిగార్ కాల్చడం అతని దృష్టిలో దుర్వ్యసనంకాదు. దాహంవేస్తే మంచినీళ్ళు తాగక తప్పదుగదా అంటాడతను; పేకాట అతనిదృష్టిలో పిచ్చికాదు. క్రీడారంగంలో విజయంకోసం క్రీడాకారుడెంత శ్రమిస్తాడో పేకాటలో ఆటగాడూ అంతే తాపత్రయ పడతాడని వాదిస్తాడు. కొత్తగా అతనికిప్పుడు కోరి తెచ్చుకున్న జబ్బుగా మద్యపానాభిలాష బతపడింది. పాపం! అతను తప్పుచేశానని ఒప్పేసుకున్నాడు. నా బాధ అదికాదు. తాగాలన్న కోరిక వెనక నిలుచున్న నిడుపాటి వ్యథ తాలూకు ఛాయలు లీలగా వస్తున్నాక్రమించుకుంటున్నాయి.

ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు — కన్ను తెరచే సమయానికి కోకొరొకో కావు కావు మనడంమాత్రం వినిపించింది. మంచంమీద రాజబాబులేడు. బయట మెట్లమీద లేడు. ముఖం చూపించడానికి సిగ్గుపడి, ముందుగానే అతను గదికి జారుకుని ఉండాలి.

సమయంకాగానే కార్యాలయానికి హాజరయ్యాను. రాజబాబు దస్కత్తు చేయవలసినచోట హాజరుపట్టీలో అతగాడి సంతకం లేదు.

సీట్లో కూచున్న మాటేగాని, చికాగ్గా ఉంది. సెక్షన్ ఆఫీసరు ఏదో అత్యవసరమైన పని చెప్పబోతే ఆయన పైన విసుక్కున్నాను. లేచి, రాజబాబు సీటుదగ్గరకు వచ్చాను.

'రాజబాబుగారి రిజిగ్నేషన్ ఆఫీసరుగారి టేబిల్‌మీదుంది సార్!' అన్నాడు ప్యూను పెంచలయ్య.

రాజబాబు ఉద్యోగానికి రాజీనామా చేయవలసినంత గొప్ప ప్రమాదం ఏం ఏర్పడింది? నాకు నిజంగా తల తిరిగింది.

'కమ్మనికల కరిగిపోయింది గురూగారూ!' అన్నాడు రాజబాబు రాత్రి దేవదాసుపోజులో.

అనగా...??


రాజబాబు మరిచిపోడు. మించి ఉన్నవాడు. కారణం యిదని యిదమిత్థంగా స్పష్టంకాకపోయినా అతని చిరునవ్వులకేదో ప్రమాదం వాటిల్లింది. కాకపోతే అతను తన ఉద్యోగానికి రాజీనామా యివ్వవలసిన పనిలేదు.

సెక్షన్ ఆఫీసరుగారి పర్మిషన్‌తో బయటపడి రాజబాబు గదికి వెళ్ళాను. గది గుమ్మానికి తాళంలేదు. తలుపులు తెరిచి చూస్తే గదిలో సామానేంలేదు. ఇంటివారినడిగితే, రాజబాబు ఉదయమే గది ఖాళీచేశాడని తెలిసింది.

అతనికి విచారం అన్నపదానికి అర్థం తెలీదని నమ్మాను. అతని చిరునవ్వు అందమైందనీ, అది చెరగదనీ నమ్మాను. మంచి మనసున్నవాడికి రాజబాబు మంచి నమూనా అని నమ్మాను.

నా గదిలో, ఒంటరితనంలో, పైకప్పు వంక చూస్తూ రాజబాబు అంతర్యాన్ని గుణిస్తున్నాను.

అతని చిరునవ్వుల వెనక ఎంతటి విషాదాగ్ని!! అతని చెమక్కుల వెనక ఎంతటి విచారజ్వాల!!



వాళ్ళిద్దరు

మరునాడు ఆఫీసుకుపోలేదు. మనసంతా వికలమైపోయింది. ఉద్యోగం ఎటువంటిదైనా హాజరుకావడం తప్పనిసరిగదా అని మామూలుగా పోయిరావడంగా రోజులు గడుపుతున్నాను.

రాజుబాబు లేదు. అతను వినిపించే జోకులు లేవు. సదా సరదాగా గడిపే రాజుబాబు అకస్మాత్తుగా మాయంకావడం నాలో చైతన్యమే మాయమైనట్లనిపించింది.

ఒకరోజు—అవాళ మబ్బులు మబ్బులుగా ఉంది ఆకాశం. మరీ నిరుత్సాహంగా ఉంది మానసాకాశం. మంచినీటి చెరువు మరమ్మత్తు నిమిత్తం చవటపల్లి గ్రామ ప్రజలు పెట్టుకున్న మహజరు పై ఫైలు కొత్తగా జననమందడానికి నొప్పులు పడుతున్న సమయం. ప్యూను పెంచలయ్య అందరికీ ఉత్తరాలు పంచుతూ, నాకూ ఓ రెండిచ్చాడు.

ఒక ఉత్తరం రాజుబాబు దగ్గరనుంచి. మరొకటి— బాల్యస్నేహితుడు రఘునుంచి. ముందుగా రఘు ఉత్తరం తెరిచాను. అందుక్కారణం లేకపోలేదు.

రఘూ నేనూ బాల్యాన్ని బహుసరదాగా గడిపాం. క్షణమైనా విడిచి ఉండేవాళ్లం కాదు. రఘు గడుగ్గాయి. అతని అల్లరికి అంతులేదు. అయినా బయటపడేవాడుకాదు. భయపడేవాడు కాదు. ప్లానుప్రకారం అంతా క్రమంగా జరిపించేవాడు. పొట్టిగా ఉండేవాడు. పుట్టెడుబుద్ధులు. దోరగా పండిన జామపండులా ఉండేవాడు. మనిషి ముఖాన మాత్రం ఎప్పుడూ చిరునవ్వైనా ఉండేది కాదు. గడితేరిన రాజకీయవాది. మనస్తత్వం అతనిది. మనసులో ఏముందో ముఖంలో కనుపించనిచ్చేవాడు కాదు.

ఇంతకు ముందెప్పుడూ అతను నాకు ఉత్తరం రాయలేదు. నాకు ఉత్తరం రాయవలసినంత అవసరం ఏమొచ్చిందో అర్థం కాలేదు. అందికే ముందుగా రఘు ఉత్తరం తెరిచాను.

అతను వరంగల్లులో ఇంజనీరింగు కళాశాలలో లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు.

అతగాడేం రాశాడు ?

"ఏ విషయమూ ఒక పద్ధతిలో చేసుకుపోడమే నా కిష్టం. ఒక పద్ధతంటూ లేకపోతే, ఒక ప్రణాళికంటూ ఏర్పరుచుకోకపోతే, అది చివరికి అస్తవ్యస్తంగా తయారవుతుంది. చిన్నతనంనుంచీ నేను ఏ పని చేసినా ఆ నమ్మకంతోనే చేస్తూ వచ్చాను.

ఇవాళ నేను ఒక్కణ్ణైపోయాను. ఇవాళ నా ఆలోచనలు నన్ను వెక్కిరిస్తున్నాయి. ఈ ఒంటరితనాన్ని భరించలేను. ఒక్కసారి రా! నా క్కొంచెం మనశ్శాంతి నివ్వు......'

గమ్మత్తయిన ఉత్తరం. ఏ విషయమూ స్పష్టం కాలేదు. అసలు జరిగిందేమిటో తెలీదు. రాజుబాబు కథకన్నా రఘు కథ మరీ గమ్మత్తుగా ఉంది.

ఒకడు ఎప్పుడూ నవ్వుల పువ్వులు విసిరే మిత్రుడు. మరొకడు గంభీరమే అలంకారమైన స్నేహితుడు. తాగి, మనసులోని బాధేమిటో స్పష్టం చేయకుండా ఒకడు మాయమయ్యాడు. బాల్యంలో ఎప్పుడో మనసు కలిసి, హైస్కూలు విద్య వరకూ జతగా గడిపి, మాయమైపోయిన మరొకడు ఇవాళ స్నేహ హస్తాలు చాచి మనశ్శాంతిని అభ్యర్థిస్తున్నాడు.

చాలసేపు అలాగే ఆలోచిస్తూ కూచున్నాను. రాజుబాబు రాసిన ఉత్తరం చూడాలనిపించలేదు. అయినా, అదేమిటో చూడాలిగా !

'గురూగారూ !

నన్ను మీరు క్షమించక తప్పదు సార్! నే నెప్పుడూ తాగలేదు. గుమ్మడికాయ సీసాలు తాకలేదు. తాగినవాళ్ళంటే నాకు భయం. అసహ్యం. జాలి. అవాళెందుకో ఒక చుక్క మింగాలనిపించింది. తాగాక, రిక్షా మీద మీ గదికొచ్చాను. ఆ తిక్కలో —అదేం తప్పనిపించలేదు. మత్తు దిగాక, మరి మీ ముఖం చూడలేక, తెల్లారుతూనే పారిపోయాను.

భాగ్యనగరం గొప్ప ప్రమాదమైంది సార్! కమ్మని కలగా గడపాలనుకున్న జీవితం కకావికలైపోయిందక్కడే! అందికే దూరంగా వొచ్చేశాను.

మా ఊరు మీరెప్పుడూ చూళ్లేదు. బావుంటుంది. బస్సు ప్రయాణం హాయిగా ఉంటుంది. ఎప్పుడైనా నన్ను చూడాలనిపిస్తే— తప్పక వస్తారుగా!...'

ఇదంతా పెద్దదొబూచాట. అర్థంకాని కొత్త నాటకం.

మరునాడు రెండవ శనివారం. ఆదివారం దేవుడిచ్చిన శలవు.

మరునాడుదయమే వరంగల్లు బస్సెక్కాను.

రఘు ఎక్కడుంటున్నదీ తెలుసుకోడం పెద్ద కష్టం కాలేదు. నేను వాళ్లింటి పరిసరాల్లో తచ్చాడుతూంటే, అతనే నన్ను చూసి, గబ గబా లోపలికి లాక్కెళ్లాడు.

కొందరు గెడ్డం పెంచుకుంటే కోతుల్లాగా కనిపిస్తారు. రఘు ఎర్రటి మనిషి గనక, అతనికి అందంగానే ఉంది. గళ్ళ లుంగీతో ఉన్నాడు. ఒంటిమీద బనియను కూడా లేదు. ఒక్కడే అయితే, అతనుంటున్న యిల్లు నిజంగా లంకే.

రఘుకు పెళ్లయింది. ఎవరో ఒక చక్కని చుక్క—బరువైన రూపాయల సంచీతోసహా అతని జీవితంలో ప్రవేశించింది. ఈ ఉదంతం అప్పుడెప్పుడో ఊరికి వెళ్ళినప్పుడు విన్నాను. పిల్లలున్నారో లేదో తెలీదు.

ఇల్లంతా అతి నిశ్శబ్దంగా ఉంది. సమయం తొమ్మిది దాటి ఉండాలి.

'నా ఉత్తరం అందిందన్న మాట. బాల్యమిత్రుడి మీద ఎంత ప్రేమరా నీకు—' అన్నాడు రఘు.

వాడి ముఖం చూస్తే జాలనిపించింది.

కళ్ళ కింద నల్లని జాడలు అతగాడి మనసులోని చీకటిని స్పష్టం చేస్తున్నాయి. ఎల్లప్పుడూ గంభీరంగా ఉండే అతని ముఖం మరింత గంభీరంగా ఉంది.

'స్నానం చేస్తే హాయిగా ఉంటుంది' అన్నాడు రఘు.

వాడెప్పుడూ జీవితంలో హాయినే కోరుకున్నాడు. సుఖం, సంతోషం సులభసాధ్యాలు కాకపోయినా రఘు వాటినే వాంఛించాడు.

స్నానంచేస్తే నిజంగా హాయిగా ఉంది. బట్టలు వేసుకుని బజారుకు బయలుదేరాం.

'నీ ఉత్తరం నాకు పూర్తిగా అర్థం గాకపోయినా నీ మనస్థితి మాత్రం స్పష్టమైంది. మరీ అంత బెంబేలు పడిపోకు బ్రదర్! చెట్టంత స్నేహితుణ్ణి నేనున్నాను. నీ విచారంలో చీమ తలకాయంత నన్ను పంచుకోనీ !'

తల వాల్చుకు నడుస్తున్న వాడి మనసేమిటో నాకు తెలియలేదు. వెన్ను తట్టే నాలుగు మాటలు — ధైర్యాన్నిచ్చే నాలుగు

మాటలు—చెప్పవలసిన బాధ్యత నామీదుంది.

'మా స్నేహితుడొకడున్నాడు ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు ముఖం మీద విచారం అనేది మచ్చుకైనా కన్పించదు. అతన్నొక సారి అడిగేను—మనసుండబట్టలేక—'నాయనా! నీకేం విచారం లేదా?' అని. లేదనలేదు వాడు ఒక పెద్ద లెక్చరిచ్చాడు 'ఏడుపనేది మనిషి జన్మహక్కు సార్! నవ్వగలిగినవాడికి విచారం విటమిన్ లాంటిది. సమస్యలు నంతో షాన్ని రెట్టింపు చేయాలి దేర్ లైస్ ది (గేట్‌నెస్ ఆఫ్ మాన్' అంటూ. అది నిజంగా నిజం. అక్షరాలా నిజం.'

మార్గో సబ్బు ఒక్కటే ఒక్క శుభ్రపరచడానికేగాక ఎంతో వుపకరిస్తుంది. చలికాలంలోగాని ఎండాకాలంలోగాని చర్మాన్ని రక్షిస్తుంది

ఎందుకంటే మార్గోలోనే వేపనూనే వుంటుంది





మార్గో సబ్బు మరుగు వెన్నలా వుంటుంది. సహజమైన వేపనూనె సమృద్ధిగా వుంటుంది. లావణ్యంతో చర్మాన్ని పోషించడానికి కావలసిన జిడ్డు పదార్థము. వేపయొక్క పూతినాశక గుణములు అంటురోగములను రానీయదు. మార్గో చర్మాన్ని మృదువు పరచి మచ్చలను పోగొడుతుంది అంతేగాక మార్గోలోనున్న దుర్గంధాన్ని పోగొట్టే వేపనూనె గంటలకొద్ది తాజాగా నవనవ లాడింపజేస్తుంది హానికరంగాని వెన్నవంటి మార్గో సబ్బు మీ కుటుంబమంతటికి ఎంతో వుత్తమమైనది!

మార్గో సబ్బు

మీ చర్మాన్ని
మృదువుగాను,
సున్నితముగాను వుంచును

కలకత్తా కెమికల్స్‌వారి తయారి

CCM/4183.

వాళ్ళిద్దరు

'ఏడుపనేది మనిషి జన్మహక్కా? గొప్పగా చెప్పాడు మీవాడు' అన్నాడు తలెత్తకుండానే రఘు

పెసరట్లు జోడీని వేడివేడిగానే లాగించి, కాఫీ కషాయాన్ని అత్యంత ప్రమోదంతో అంచెలంచెలుగా సేవించి, మళ్ళీ గదికి చేరుకున్నాం.

ఇంతసేపటికీ రఘు మనసు విప్పడం లేదు జరిగిందేమిటో వినాలని నాకు ఆత్రం ఆగడంలేదు ఆమాటా ఈమాటా సాగింది.

'అన్నట్టు రఘూ మీ ఆవిడ పుట్టింట్లోనే ఉందేమిటి?'

రఘు చాలసేపు సమాధానం చెప్పలేదు.

'వెళ్ళి నెలైంది. రేపో మాపో రావొచ్చు' అన్నాడు.

'పిల్లలా?'

'ఒక్కడు.'

'ఒక్కగా నొక్క కొడుకు. ప్రేమలకుప్ప భార్య. ఇండియాలో నన్ను మించిన అందగాడు లేడు మరెందుకురా బాబూ! విచారం'

ఏడుపులాంటి నవ్వొకటి నవ్వి, 'ఇండియాలో నా అంతటి అదృష్టవంతుడు లేడనుకున్నావు కాని—'ఇప్పుడు — నావంటి దురదృష్టవంతుడు మరెవ్వడూ లేడని నిర్ధారణ చేసుకున్నాను' అన్నాడు. అనేసి, 'మత్తుగా ఉంది. ఓ కునుకు తీస్తే ఒళ్ళు తేలిగ్గా ఉంటుంది నీకూ నిద్రొస్తే అలా ఒరుగు' అంటూ ఆవలించి, మెల్లగా కన్ను మూశాడు,

గదిలో అటూయిటూ పచార్లు ప్రారంభించాను. రఘూ మనస్సులోని బాధేమిటో నాకై నేను గ్రహించాలిగాని — అతగాడు నోరువిప్పి—'ఇదీ సంగతి' అని చెప్పేదారి కనిపించడంలేదు.

ఏం చేయాలి ?

గదిలోంచి వసారాలోకి దాని వెనక పూల మొక్కలు అసవిలాగ అల్లుకున్నాయి గదిలో పుస్తకాల షెల్ఫుంది. షెల్ఫులో పుస్తకాలు చిందరవందరగా ఉన్నాయి. పుస్తకాలు అందంగా అమరిస్తే గదికి అందం. సర్దుతూ ఉంటే చటక్కున ఏదో పుస్తకంలోనుంచి ఒక కాగితం బయట పడింది. బాగా నలిగింది. అనేకసార్లు మడిచి విప్పి, చదివినట్టుంది

'ఈ ఉత్తరం చదివాక మీ మనస్థితి ఏవిధంగా ఉంటుందో ఊహించగలను. అయినా, నా ఆశ చంపుకోలేను. మీ తప్పేం లేదు. నన్ను మీరు ప్రాణంకన్న ఎక్కువగా ప్రేమించారు. అది ప్రేమ అని మాత్రం నేననుకోను. నేనంటే మీకు విపరీతమైన వ్యామోహం. నేను అందకత్తెనని నాకు గర్వంలేదు నామీద నాకు జాలి. నా బ్రతుకు దానిదారిన అది నడిచింది. అది నన్ను మోసగించింది.

మేనత్తకొడుకు నన్ను కోరుకున్నాడు. అమాయకుడు అతనంటే నాకు జాలి నేను అతన్ని ప్రేమించలేకపోయాను. జాలి —ప్రేమా రెండూ వ్యతిరేకభావాలు అనేక పుస్తకాలు చదివినందువల్ల నాలో విపరీతమైన భావాలు పేరుకున్నాయి. ఏవిషయంలోనూ సంతృప్తిపొందలేని స్వభావం నాది. సరిపెట్టుకోలేను. ఏదో పొందాలి జీవితం నిత్యనూతనంగా సాక్షాత్కరించాలి అందుకే — అత్తకొడుకు నాకు అతి చౌకగా కన్పించాడు

పెద్దలు నాతో సంప్రదించలేదు. నీకు పెళ్ళి అన్నారు. తాంబూలాలు పుచ్చేసుకున్నాం అన్నారు. మీరేమో మూడుముళ్ళూ వేసేశారు. నా మనసేమిటో రవంతైనా గమనించడానికి మీరు ప్రయత్నించలేదు.

ఉల్లిపాయ పచ్చికూర

కావలసిన వస్తువులు—కొలతలు (పలుగరికి)

ఉల్లిపాయలు	—	225 గ్రా
కొత్తిమీర	—	½ కట్ట
పచ్చిమిరపకాయలు	—	5 గ్రా
నిమ్మకాయలు	—	15 గ్రా
ఉప్పు	-	సరిపడినంత.

పద్ధతి. —

ఉల్లిపాయలు కొంచెం పెద్ద ముక్కలుగ తరుగుకోవాలి. కొత్తిమీర, పచ్చిమిరపకాయలు తరిగి ఉల్లిపాయల ముక్కలతో కలిపి, నిమ్మరసం పిండి, ఉప్పు వేసుకోవాలి.

తొలిరాత్రి మిమ్మల్ని ప్రతిఘటించినప్పుడైనా మీరు ఆలోచించవలసింది

నా మనసులో భర్త అంటే ఒకే ఒక రూపం ఏర్పడింది అతగాడెవరో యిప్పుడు చెప్పి ప్రయోజనం లేదు. అతని అన్వేషణలోనే యిప్పుడు యిల్లు విడిచి వెళిపోతున్నాను.

నన్ను పిచ్చిదాన్నని, కాముకి అని మీరు అనుకుంటే అనుకోవొచ్చుగాక! ఎవరేమనుకున్నా నాకు ఫరవాలేదు నాక్కావలసింది అతనొక్కడే

ఏడాది క్రితం మన పెళ్ళయింది. ఇన్నాళ్ళు మీతో కాపరం చేసినా, నాకున్న ఒకే ఒక కోరిక ఏమిటో మీరు తెలుసుకోలేకపోయారు.

ఈ విషయం మా పుట్టింటివారికి మీరేం తెలియజేయకండి. క్రమంగా వాళ్ళకే తెలుస్తుంది...'

ఆ ఉత్తరంలో మరి అక్షరాలు కనిపించలేదు అప్పటికే నా మెదడు గజిబిజి అయిపోయింది ఆ ఉత్తరాన్ని జాగ్రత్తగా మడిచి, పుస్తకంలో పెట్టాను.

ఆ ఉత్తరం , లక్ష్మీ... రాసింది.

రఘు విషయంలో ఒక గొప్ప ఘోరం జరిగింది.

పెళ్ళాం కోసం ఏమి చెడితే, పుట్టింటికి వెళ్ళిందని చెప్పాడు. పిల్లా పీచూ లేక పోయినా కొడుకొకడున్నాడంటూ బొంకాడు. అసలు అంతర్యమేమిటో తెలియదుగాని—రఘు మానసికంగా అస్వస్థుడయ్యాడన్నది మాత్రం స్పష్టం.

గదిలో పచార్లు ప్రారంభించాను.

కథానాయిక అతి విచిత్రమైన మానసిక దౌర్బల్యానికి గురైంది. ఆమె మనస్థితి అంత విచిత్రంగానూ వికటించి చెందడానికి ఆధునిక నవలాసాహిత్యం కారణమైయుంటుం దన్నది ఆమె అంగీకరించింది.

మానసికంగా ఎదగడానికి మంచి పుస్తకాలంత దోహదం చేస్తాయో, దిగజారిపోడానికి కొన్ని పుస్తకాలు అంతగానూ దారి చూపిస్తాయి.

అంతసేపూ అలా తిరుగుతూనే ఉన్నాను. ఆలోచనలూ అలా గిరికీలు కొడుతూనే ఉన్నాయి,

'మెట్నీకి పోతే బాగుంటుందేమో !'

అన్నాడు రఘు మెలకువ వస్తూనే.

రఘు మనస్సుకి యిప్పుడు స్పష్టమై పోయింది. అతను మనశ్శాంతికోసం తపి స్తున్నాడు. హాయికోసం అతను తాపత్రయ పడుతున్నాడు.

భోజనం ముగించుకుని. సినిమాకు వెళ్లాం


ఆ సాయంకాలం వీధులన్నీ తిరిగి—విసి గెత్తే వరకూ తిరిగి తిరిగి, రాత్రి తొమ్మిది గంటలకు యిన్ని మెతుకులు గతికి, వచ్చి నిద్ర కుపక్రమించాం.

'నువ్విక్కడ గడపడం ఏమంత మంచిపని

A girl's most important cosmetic



SUNSILK is the only shampoo that works like a cosmetic. It contains a special hair conditioner to build beautiful texture into your hair—leaving it sunny...silky...Sunsilky. And no matter what kind of hair you have, there's a special SUNSILK to suit it. So know your hair—and know your SUNSILK. It's part of the art of being beautiful.



Now available in economy size also

Sunsilk cares for every kind of hair... Greasy, Dry or Normal

UNTAS-SS.12-140 (R)

A Quality Product by HINDUSTAN LEVER

గాదు. కొన్నాళ్లపాటు నాతో ఉండు' అన్నాను.

అతను ఒప్పుకోలేదు. బలవంత పెట్టాను. మౌనం వహించేడు.

'అలా అలా తిరిగొద్దాం. నేనూ శలవు పెడతాను. నానా ప్రదేశసందర్శనంచేతనైనా నీ మనస్సులో బాధ పోతుందేమో' అన్నాను.

మరునాడు రాజమండ్రి బయలుదేరాను. నాలుగురోజులు పోయాక హైదరాబాదుకు వస్తానని రఘు మాటిచ్చాడు.

ఆ ఊళ్లో బస్సు దిగి—కిళ్లీబడ్డీదగ్గర ఆచూకీ అడిగితే—మూసాని సంతదూరంలో రాజాబాబు యిల్లు కళ్ళబడింది.

అయ్యవారు అరుగుమీద బాసింపట్టు వేసుక్కూర్చుని పురీనేకా ఒదుతూ సాక్షాత్కరించారు. నన్ను చూస్తూనే అతగాడు కిందకు ఉరికాడు.

'అరరే—ఏమిది? అప్పంగా రామచంద్ర ప్రభువులిటు విచ్చేశారా? ఏమదృష్టం!! వియ్ ఆర్ రియల్లీ గ్రేట్ ఫుల్ టుయూ!' అంటూ నన్ను చుట్టేసుకున్నాడు.

'రండి రండి — అలా నిలబడిపోయారేమిటి!' అంటూ లోపలికి దారి చూపించాడు.

వాళ్లిద్దరు

కాస్త సేదదీరి, కాఫీలుసేవించి నావిట్లో వాలుకుర్చీల్లో జేరాం. ఆఫీసు గురించి కబుర్లు సాగాయి.

'అన్నీ సస్పెన్స్ కథలే ఎదురౌతున్నాయి. అమాయకుణ్ణి—అర్థంచేసుకోలేకపోతున్నాను. చిన్ననాటి గురువులైనా లేరు—టీకాతాత్పర్యాలు తెలియజెప్పడానికి' అన్నాను

అలా అన్నానో లేదో అతని ముఖం రంగులు మారింది. ఈలోగా భోజనానికి పిలుపొచ్చింది.

రాజాబాబుకు తండ్రి లేడు. తల్లిమాత్రం ఉంది. పెళ్లి కావలసిన ఇద్దరు చెల్లెళ్లున్నారు. చిన్న చెల్లెలు భోజనాలు వడ్డించింది. పూతరేకుల చుట్టలు నాలుగూ అతి సులభంగా లోపలికి జారుకున్నాయి. వంటకాల్లో అమృతమే కలిపారో ఏమో—అద్భుతమైన రుచి. అమాంతం అంటూ మోతాదుకు మించి పట్టించాను.

భుక్తాయాసంతో మధ్యాహ్నమంతా నిద్ర.

సాయంకాలం నీరెండలో జామితోటలో—అసలు కథ కదిపాను.

'సంగతేమిటో సవిస్తరంగా చెప్పండి రాజాబాబుగారూ' అన్నాను.

అతను తటపటాయించలేదు. చెప్పడం ప్రారంభించాడు.

రచయిత అతినేర్పుగా అల్లిన కథలాగా—సంఘటనలతో సహా—సంభాషణలతో సహా—చెప్పుకు పోస్తున్నాడు.

ఎంత విచిత్రమైన కథ!!

ఎవ్వరూ ఊహించని ముగింపు.

వింటున్నాను.

అనూరాధ అతని మేనత్తకూతురు. రాజాబాబుకు ఆమె అంటే విపరీతమైన యిష్టం. ఆమెను పెళ్లి చేసుకోవాలని ప్రయత్నించాడు. అనూరాధ చేసుకోనంది.

'నేనంటే అనూకు యిష్టంలేదని అనుకోవద్దు సర్ ! నేనంటే అనూకు ప్రాణం. ప్రాణంకంటె ఎక్కువ. నాకోసారి టైఫాయిడ్ వొచ్చింది గురూగారూ. అప్పుడు నన్ను తల్లిలాగా సాకింది. యూ కాంట్ బిలీవ్ యిట్ నాకు తగ్గిపోయాక ఆమెకు టైఫాయిడ్. అనూ నన్ను పెళ్లాడనంది. ఎందుకో ఇప్పటికీ నాకర్థంకాదు. అది అందగత్తె. నేను వికారంగా ఉంటాను! చిన్నప్పట్నించీ కలిసిమెలిసి తిరిగాం. గిల్లికజ్జాలాడుకున్నాం. అవన్నీ అనూ మరిచిపోయుంటుందని అనుకోడానికి వీల్లేదు. షి కాంట్ ఫర్‌గెట్ మై లవ్. అయినా—అనూ ఉన్నదున్నట్టు చెప్పింది—నిన్ను చేసుకోడం ఇంపాజిబుల్ అని. నేనూ అదే నిర్ధారణకు వచ్చాను. జీవితంలో పెళ్లిమాటెత్తకూడదనుకున్నాను. అమాటే అనూతో చెప్పాను—నీ కిష్టమైతే నీమొగుణ్ణవుతాను. లేదా, నేను బ్రహ్మచారిగనే ఉండిపోతాను అని. పెద్దలంతా ఆమెకు మేరేజ్ సెటిల్ చేశారు. ఏడాది కిందట రఘుతో పెళ్లైంది.'

తెల్లని మేఘంముక్క చంద్రుణ్ణి కప్పినట్టుంది. వెన్నెల మసక మసకగా ఉంది. ఆ చిన్నివెలుగులో రాజాబాబు ముఖంలో భావరేఖలు కనిపించడంలేదు.

'ఏడాది కిందట రఘుతో పెళ్లైంది' అని విని, ఉలిక్కిపడ్డాను.

రఘు కథకు రాజాబాబు కథతో ఇక్కడ సంబంధం కలిసింది.

'వాళ్లెక్కడుంటున్నారు?' అనడిగాను.

కావలెను

ఈ క్రింది స్థలములలో ఆంధ్రపత్రిక, ఆంధ్రసచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు ధరావతు కట్టగల మ్యాప్ ఏజంట్లు కావలెను.

ఊరు	జిల్లా
బూర్గంపాడ్	ఖమ్మం.
వేంకొండపల్లి	,,
మగుర్	,,
అశ్వారావుపేట	,,
రామన్నపేట	నల్లగొండ
తాండ్రపల్లి	,,
కల్వకుర్తి	మహబూబ్‌నగర్
వనపర్తి	,,
కోటగిరి	నిజామాబాదు

వివరములకు :
మేనేజరు
ఆంధ్రపత్రిక
మద్రాసు

'రఘు వరంగల్లులో ఇంజనీరింగ్ కాలేజీలో పన్జేస్తున్నాడు. అనూరాధ ఉత్తముడికి యిల్లాలై జీవితాన్ని పండించుకుంటుందని ఆశపడ్డాను. కాని—ఆ ఆశకూడా నెరవేర లేదు.'

ఆగేడతను.

అనూరాధ నలభై రోజుల క్రితం రాసిన ఉత్తరం నా కళ్లముందు కదలింది

'నా బ్రతుకు దాని దారిన అది నడిచింది అది నన్ను మోసగించింది' అని రాసింది అనూరాధ.

'నేను తాగినరోజున అనూరాధ కన్పించింది అనూరాధని ఆ సిట్యుయేషన్‌లో చూస్తానని అనుకోలేదు.'

అతనిగొంతు వొణుకుతోంది.

* * *

రాజుబాబు ఆరోజున ఆఫీసుకు వొస్తూంటే కనిపించింది అనూరాధ. రఘూ, ఆమె హైదరాబాదు వచ్చారని అనుకున్నాడు చాలాకాలం తరవాత కనిపించింగి గదాని పిలిచాడతను. రిక్షా ఆపుచేసి మాట్లాడింది. తనతో రమ్మంది.

అనూరాధ రాజుబాబు ఒళ్లోపడి భోరున ఏడిచింది. రాజుబాబు శిల అయిపోయాడు. జరిగిందంతా అతనికి కలగా ఉంది

అనూరాధ మేనత కొడుకును ప్రేమించలేదు కట్టుకున్నవాడిని ప్రేమించలేదు. ప్రేమించినవాడికోసం సలక్షణమైన సంసారాన్ని వదుచుకు వచ్చింది.

అతనిపేరు ప్రసాదరావు

ప్రసాదరావు చాలాకాలం రాజుబాబు స్వగ్రామంలో మేనమామల యింట్లో పెరిగాడు. అప్పుడే అనూరాధకూ అతనికీ జత కుదిరింది.

ప్రసాదరావుకు బోలెడంత ఆస్తి ఉంది. బోలెడన్ని వ్యసనాలున్నాయి. నగరంలో బంగారం పండే బిజినెస్ ఉంది. అతను హైదరాబాదులోనే ఉంటున్నాడని విని ఆమె అతని దగ్గరకు వచ్చింది. మంచి మాటలాడి ఆమెను లోబరుచుకున్నాడు.

తనూ, ప్రసాదరావూ పెళ్లిచేసుకోవాలని తహతహలాడిపోయింది అనూరాధ అప్పటికే అతనికి పెళ్లైంది. ఇద్దరు పిల్లలు.

పది రోజులు గడిచాక తాగిన మైకంలో ప్రసాదరావు సంగతి చల్లగా బయట పెట్టాడు.

ప్రసాదరావు సర్వగుణభూషితుడు అనూరాధ క్రమంగా గ్రహించింది—తను జీవితంలో మోసపోయానని

జీవితంలో మోసపోయానని చెప్పుకుని ఏడ్చింది అనూరాధ.

'నువ్వు నన్ను నిజంగా ప్రేమించావు. పెళ్లి చేసుకోవాలనుకున్నావు పాపిష్టి దాన్ని నీ జీవితం నాశనం చేశాను ఆయన నన్ను చేసుకున్నారు. పూలతో పూజించారు ఆయనను మోసం చేశాను కడకు—ఒక తాగుబోతునీ, జూదగాడినీ నమ్మకని నా జీవితాన్ని నాశనం చేసుకున్నాను' అని ఏడ్చింది అనూరాధ

రాజుబాబుకు కళ్లనీళ్ల పర్యంతమైంది. అనూరాధ కన్నీళ్లు తుడిచాడు గాఢంగా కౌగలించుకున్నాడు

'రా అనూ! ఈ పాపకూపంలోంచి దూరంగా వెళ్లిపోదాం వెర్రి వ్యామోహాలకు లోబడిపోయి నువ్వు మోసపోయావు. నువ్వు కన్నీటితో, కష్టాలతో బ్రతుకు గడపడం నేను సహించలేను. నీ జీవితం నిన్ను దగా చేసింది. ఈ స్థితిలో నిన్ను వదలలేను. రా! ఎక్కడికైనా వెళిపోదాం' అన్నాడు రాజుబాబు.


అనూరాధ అందుకు ఒప్పుకోలేదు.

'నేను ఒక మనిషిని నమ్ముకున్నాను. ఆయనకూ అన్యాయం చెయ్యలేను. నా గీత యిలా ఉంది యిలానే జరగనీ! పండంటి సంసారాన్ని బజారుపాలు చేసుకొని ఈ నరకంలో అడుగుపెట్టాను. ఇంతకన్నా కష్టం ఇంకేం రాదు. నేను చేసుకున్నదానికి సరైన ఫలితం అనుభవించాలి. నన్ను మళ్లీ మామూలు జీవితంలోకి తీసుకెళ్లకు. నన్ను యిక్కడే ఉండిపోనీ' అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది అనూరాధ.

అందమైన అనూరాధ అలా ఏడవడం అతను సహించలేకపోయాడు జీవితంలో నీతిని పోగొట్టుకున్న అనూరాధ ప్రేమించిన వాడికోసం అన్నీ వదులుకున్న అనూరాధ. ఆ అనురాధకోసం రాజుబాబు కొట్టుమిట్టాడిపోయాడు


* * *

'అనూరాధ జీవితం అన్యాయమైపోయింది గురూగారూ! కథల్లో జీవితాలకూ నిజమైన జీవితాలకూ తేడా ఉంటుందని అనూ రికగ్నైజ్ కాలేదు. ప్రేమ ప్రేమ అంటూ వెర్రి వ్యామోహంలో పడిపోయింది. ఎంత చెప్పినా వినిపించుకోలేదు నాతో రానంది రాత్రే నేను తాగేను సార్! మనశ్శాంతికోసం, జరిగిందంతా మరిచి



ప్రాణిపథం

జమ్మి కోనేటిరావు



నిజం చెప్పాలంటే ఎంత అసహ్యంగా ఉన్నా గబ్బిలాలు మనకు ఎంతో ఉపయోగకరమైనవి. ఎన్నో కీటకాలను సంహరించి పంటలను రక్షిస్తూ ఉంటాయి కాని దక్షిణ అమెరికాలో నివసించే వాంపైర్ గబ్బిలం మాత్రం అతి ఘోరమైంది ఇది చిన్నదే. కేవలం మూడు అంగుళాల పొడవుంటుంది రెక్కలు ఆరేడు అంగుళాలుంటాయి ఇది పగలంతా గుంపుల్లో గుహల్లో నివసిస్తుంది. రాత్రి బయటకు వచ్చి పశువుల మీదకు దాడి చేస్తుంది. వాటిని కరచి రక్తం పీల్చి వేస్తుంది. వెచ్చని రక్తం దీని ఆహారం గుర్రాలు గొర్రెలే కాకుండా మానవుడు కూడా దీని దాడికి గురి అవుతాడు. అంతేకాదు. దీనివల్ల 'పిచ్చికుక్క' వ్యాధి అని మనం పిలిచే 'రేబీస్' క్రిమి దురదృష్టకరమైన ఆ పశువుల్లో ప్రవేశిస్తుంది. లక్షలాది పశువులు ఏటేటా చనిపోవడం కోట్లకొలది డాలర్ల నష్టం కావడం సంభవిస్తోంది.

దశాబ్దాల తరబడి శాస్త్రజ్ఞులు దీన్ని అరికట్టడానికి కృషి చేస్తూనే ఉన్నారు. ఇటీవల వారు ఒక మంచి ఆయుధం కనుగొన్నారు. ఈ గబ్బిలానికి అత్యంత ప్రీతికరమైన ఆ 'రక్తం' మీదనే ఈ ఆయుధాన్ని ప్రయోగిస్తున్నారు డైఫెనాడియోన్ అనే ఈ మందు గబ్బిలానికి రక్త స్రావం కలగజేసి మరణం తెచ్చిపెడుతుంది. ఈ మందు పశువులకి ఇవ్వడం వల్ల, అది పశువుల రక్తంలోకి పోతుంది. పశువుకు దీనివల్ల హాని కలగదు 3 రోజుల్లో ఆ మందు విసర్జించబడుతుంది కాని రక్తం ద్వారా దాన్ని పీల్చుకొన్న గబ్బిలం చనిపోవడం సంభవిస్తుంది అంతేకాదు చచ్చిపోయిన ఈ గబ్బిలాన్ని మిగతా గబ్బిలాలు నాకతాయి. దీని వల్ల వాటి శరీరంలోకి కూడా ఈ మందు చేరుతుంది. అలా వాటి మరణం అంచెల మీద పోతుంది

పోడంకోసం తాగేను అనూరాధ లైఫ్‌లో సుఖంగా ఉంటుందనుకున్నాను. నరకంలో తోసి నన్ను మోసగించింది. భాగ్యనగరంలో ఉంటే, అనూరాధ పడే కష్టాలు చూడాలి. అందికే తెల్లవారుతూనే మా ఊరికి బయలుదేరాను.

బాగా చీకటిపడింది ఆ చీకట్లో జామి చెట్లు నల్లగా ఉన్నాయి. పైన ఆకాశం దట్టమైన మేఘాలతో నల్లగా ఉంది.

వాళ్లిద్దరు

రాజాబాబు మనసూ నల్లగా ఉంది,

ఇంటికి బయలుదేరాం.

నా ఆలోచనలన్నీ అనూరాధ మీదికి మళ్లాయి. ఆమెను ఒకసారి చూస్తే బాగుణ్ణు. అందానికి చపలత్వం అనాదిగా వస్తున్న గుణవిశేషమే. అయినా—అనూరాధ కథ విచిత్రంగా ఉంది. అసహజంగా ఉంది.

తనను ప్రాణాధికంగా ప్రేమించిన బావను గుర్తించలేకపోయింది. కట్టుకున్నవాడిని, కళ్లలో నిలుపుకుని పూలతో పూజించుకుంటున్నవాడిని ప్రేమించలేకపోయింది. పుస్తకాలు నేర్పిన ప్రేమ వ్యసనంలో పడి, పైపై మెరుగులే నిజమన్న భ్రమలో, ప్రేమకోసం త్యాగం చేస్తున్నానన్న మాయలో పడి, మోసపోయింది. ఆమె ఒక విధంగా అమాయకురాలు.

అనూరాధ అందమైనదే. ఆమె మనస్సు మాత్రం అందమైంది కాదు ప్రేమకోసం తన జీవితాన్ని ఆమె త్యాగం చేసింది కాని —ఆమెకోసం యిద్దరు మంచివాళ్లు మోసపోయారు ఆ విధంగా ఆమె నిజంగా దుర్మార్గురాలు.

ఆ చీకట్లో, రాజుగారు మెల్లగా చెప్పాడు—

'అనూరాధ నాదే అనుకున్నాను. కాకుండా పోయింది. నా ఆశ ఆ బాధ నిత్యాగ్నిహోత్రంలా ఉంది అది మరిచిపోడానికి ప్రయత్నించాను. నేను కాకపోయినా అనురాధైనా హాపీగా, సంతృప్తిగా బతుకుతోందన్న సంతోషం ఉండేది. ఆ సంతోషంతోనే చిరునవ్వులు నేర్చుకున్నాను నా బాధను మరిచిపోడానికి మాటిమాటికీ హాస్యాలాడడం నేర్చుకున్నాను. అనూరాధలాగే నేనూ సుఖంగా, హాయిగా బ్రతుకుతున్నానన్న భ్రమలో నటించాను జరిగిపోయిందంతా ఒక డ్రామా గురూ! నా నవ్వులన్నీ చిరునవ్వులైపోయాయి. అనూరాధ జీవితం అమావాస్య అయిపోయింది. దాని బ్రతుకు ఎందుకూ కొరగాకుండా పోయింది. నాకీ చిరునవ్వులూ వొద్దు — ఈ డ్రామా వొద్దు ఐ కాంట్ యాక్ట్ ఎనీ మోర్. నేను రాజబాబును కాను గురూగారూ! ఆ పేరుతో ఎప్పుడూ పిలవకండి. నా అసలు పేరు వరసరాజు. వరసరాజనే పిలవండి సార్!'

ఆ ఆవేశం చూస్తే ఆశ్చర్యం వేసింది.

అతని గుండెలు కన్నీరు కార్చడం ఆ చీకట్లో అతి స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. ●

సినిమా

కృష్ణ—మంజుల!

తమిళ నటుడు ఎం. జి. ఆర్. తో అయిదేండ్ల ఒప్పందం తీరిన పిమ్మట, మంజులను తెలుగులో బుక్‌చేసిన మొదటి వ్యక్తి ఎవరు? ఆదుర్తి సుబ్బారావుగారు.

రవి కళామందిర్ పేరిట ఆయన నిర్మిస్తున్న 'మాయదారి మల్లిగాడు' చిత్రం దాదాపు సగం పూర్తయింది. ఈస్ట్‌మన్ కలర్‌చిత్రం యిది. ఈ చిత్రానికి ఎస్. ఆర్. నంది, రామకృష్ణారావు, మహాదేవన్ వరుసగా రచన్ను, ఛాయను, సంగీతాన్ని నిర్వహిస్తున్నారు.

అన్నపూర్ణా ఫిలింస్ విడుదల చేసే యీ చిత్రంలో కృష్ణ—మంజుల ముఖ్య జంటగా నటిస్తున్నారు. ప్రధాన పాత్రలను నాగభూషణం, అంజలీదేవి, కె. వి. చలం పోషిస్తున్నారు. జయంతికి మంచి పాత్ర లభించింది.

హీరో కృష్ణది వెరైటీ పాత్ర అట. కథకూడా ప్రేక్షకుల్ని ఆకట్టుకునేదిగా వుందట. ఆదుర్తి చిత్రం అంటే జనంలో ఒక ప్రత్యేకమైన క్రేజు వుంది. ఈ క్రేజు యీనాటిదా? 'తోడికోడళ్లు' నాటినుండి యీ పేరు ఆయనకు వుంటూనే వుంది. పద్మనాభం, రాజబాబు, సాక్షి రంగారావు, వీళ్లావుండ హాస్యానికి కొదవేముంటుంది?

శోభన్—మంజుల

రవీంద్రా ఆర్ట్స్ పిక్చర్స్ యిప్పటికి ఆరు చిత్రాలను నిర్మించియున్నారు. ప్రేక్షకుల అభిమానాన్ని ఆర్జించిన నిర్మాతలలో తమ్మారెడ్డి కృష్ణమూర్తి ఒకరు.

జనవరి 1 న తమ్మారెడ్డిగారి ఏడవ చిత్రం పాటల రికార్డింగులో ప్రారంభమైంది. విజయాగార్డెన్ థియేటర్లో డాక్టర్ నారాయణరెడ్డి వ్రాసిన పాటను, సుశీలచేత, సంగీతసారథి చలపతిరావు పాడించారు.

'అల్లనేరేడు చెట్టుకాడ అమ్మలాల,
శేత నేరేడు పొడిచేదు అమ్మలాల'
అన్నదే సి. నా. రే. వ్రాసిన పాట.


'జీవనతరంగాలు'లో వాణిశ్రీ


'జీవితం'లో శారద శోభన్‌బాబు.

'ఈస్ట్‌మన్ కలర్'లో నిర్మించబడే ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచన్ను, చలపతిరావు సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

ఈ చిత్రంలో శోభన్, మంజుల, ఎస్వీ రంగారావు, గుమ్మడి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం, రాజబాబు, అల్లు రామలింగయ్య, రమాప్రభ, ముక్కామల ముఖ్య పాత్రధారులు.

'దత్తపుత్రుడు' చిత్రానికి దర్శకత్వం వహించి, శెభాష్ అనిపించుకున్న టి. ఎల్. బాబు ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తారు. లక్ష్మి విడుదల.

నాగేశ్వరరావు—మంజుల!

నటసామ్రాట్ నాగేశ్వరరావుతో కూడా మంజులకు ఛాన్సు తగిలింది. ఒక్కుమ్మడిగా యింతమందితో కథానాయికగా నటించే అవకాశం మంజులకు రావడం, ఆమె చేసుకున్న అదృష్టం అనే చెప్పాలి.

ఉమా ప్రొడక్షన్స్ నిర్మించబోయే కొత్త చిత్రంలో అక్కినేని, మంజుల నటిస్తున్నారు.

తమిళంలో విజయఢంకా మ్రోగించిన 'బాబు'ను నిర్మాత భట్ తెలుగులో తీస్తున్నారు. ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు. ఆచార్య ఆత్రేయ రచన్ను, వెంకటరత్నం ఛాయను, మహదేవన్ సంగీతాన్ని నిర్వహిస్తున్నారు.

సినిమా

ఫిబ్రవరిలో షూటింగు సారధి స్టూడియోలో ప్రారంభమవుతుంది. అన్నపూర్ణా ఫిలింస్ విడుదల చేసే ఈ చిత్రంలో ఎస్వీ రంగారావు, నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబు, రోజారమణి ముఖ్యపాత్రలను పోషిస్తారు.

'మంచికుటుంబం' తర్వాత 'షావుకారు' జానకికి సరైన పాత్ర ఈ చిత్రంలో దొరికింది. ఈమె యిదే పాత్రను తమిళంలో అద్భుతంగా పోషించియుంది. మరొక ప్రధాన పాత్రను కొత్తనటి లత పోషిస్తుంది.

నాగేశ్వరరావుకి జతగా లత!

చిత్రకల్పన ప్రారంభించిన రంగుల చిత్రం గోదావరి నదిపై షూటింగు జరుపుకుంటూ వుంది.

పయనించే పడవలో జరిగే కథ యిది. లోగడ 'భారతి' మాసపత్రికలో వచ్చిన 'జనతా ఎక్స్‌ప్రెస్' కథ ఈ చిత్రానికి ఆధారం. ముళ్లపూడి రచన్ను, మహదేవన్ సంగీతాన్ని సమకూర్చే ఈ చిత్రానికి 'బుద్ధిమంతుడు' ఫేం బాపూ దర్శకుడు. ఛాయాగ్రహణాన్ని వి. ఎస్. ఆర్. స్వామి, నృత్యాన్ని పసుమర్తి కృష్ణమూర్తి నిర్వహిస్తున్నారు.

కథానాయిక వేషాన్ని కొత్త అమ్మాయి లతకి యిచ్చారు, నిర్మాత, దర్శకుడు ఈమెను తెలుగుతెరకి పరిచయం చేస్తున్నది చిత్రకల్పనా యూనిట్టే. ఈమె ఎవరోకాదు. ఆనాటి కమలాకోట్నీస్ అక్క కుమార్తే నట.

పై చిత్రంలో నాగభూషణం, అల్లు రామలింగయ్య, రాజబాబు, సాక్షి రంగారావు, మాడా, రావికొండలరావు, ధూళిపాళ, పొట్టి ప్రసాద్, కాకరాల, సూర్యకాంతం, రాధాకుమారి, రోజారమణి ముఖ్య పాత్రధారులు.

ఈ చిత్రంలో నటించేవాళ్లు ఎవరికివారు 'కథ చాలా బాగుంది, తాము ధరించే పాత్ర బహుమంచిది' అన్నారు నాతో.

ఇందులో మరొక విశేషం ఏమిటంటే... నాగేశ్వరరావుకు యువగాయకుడు రామకృష్ణ అన్ని పాటలను పాడడం. మొదటి షెడ్యూలులో ఏడుపాటలు చిత్రీకరించబడడం లక్ష్మి విడుదల.

మమత

ఈ పేరును తన మొదటి చిత్రానికి స్థిరపరచినట్టు, కృష్ణాకిశోర్ ప్రొడక్షన్స్ అధినేత శేఖర్‌బాబు చెప్పారు.

కథ ఆయనదే. మాటలు పినిశెట్టి వ్రాస్తున్నారు. సంగీత సారధ్యాన్ని మహదేవన్, ఛాయను జి. కె. రాము నిర్వహిస్తున్నారు. కృష్ణ, జమున, కృష్ణంరాజు, సూర్యకాంతం, సత్యనారాయణ, రాధాకుమారి, చంద్రమోహన్, రమాప్రభ, హేమలత, మిక్కిలినేని, శ్రీదేవి ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

అదేమి అదృష్టమోగాని, జమునకు దొరికే పాత్రలన్నీ క్లిష్టమైనవి, ప్రేక్షకుల్ని మెప్పించేవిగా వున్నాయి.

గత సంవత్సరం కూడా వెరైటీ వేషాలను వేసిన ఏకైకతార జమున అనడం ఉచితం.

శేఖర్‌బాబు నిర్మిస్తున్న 'మమత'లో వేడమ్ ధరిస్తున్న పాత్ర, ఆమె నటజీవితపు అంతస్తును పెంచేదిగా వుంది.

ఈ చిత్రాన్ని ఏప్రిల్‌లో విడుదల చెయ్యాలని తలంపు జోతీ శేఖర్‌బాబుకు వుంది.

'మమత' చిత్రానికి ఘనతను చేకూర్చడానికి పి. చంద్రశేఖరరెడ్డి ఎంతో కృషి సలుపుతున్నారు.



'ప్రేమపక్షులు' కొత్తదర్శకుడు విస్సపరెడ్డి, కొత్తహీరో ప్రకాష్.



అన్ని తల నూనెలు మీ కేశములను దువ్వినవి
దువ్వినట్లు ఉంచుతాయి, కాని

స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

ఒత్తుగా, నిగనిగలాడే మరియు ఆరోగ్యమైన కేశములను
మీకు కలిగిస్తుంది, కేశములు దువ్వినవి
దువ్వినట్లు ఉంచుతుందని వేరే చెప్పాలా!



అందువలననే ప్రతి ఏడూ ఎక్కువ కుటుంబములు సువాసనగల
స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ వాడుకను ప్రారంభిస్తున్నాయి!

Shilpi HPMA 27a/72 Tel]

సినిమా

శారద

కోతి డిస్ట్రిబ్యూషన్‌లో విడుదలయ్యే చిత్రం యిది. అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైసెస్ రాఘవరావు నిర్మిస్తున్న చిత్రం యిది. ఊర్వశి శారద నాయికగా నటిస్తున్న చిత్రం యిది. కాశీనాధుని విశ్వనాధ్ దర్శకత్వం నెరపుతున్న చిత్రం యిది. బొల్లిముంత మాటలను, చక్రవర్తి సంగీతాన్ని, అంకిరెడ్డి కూర్పును, జి. కె. రాము ఛాయను నిర్వహిస్తున్న చిత్రం యిది.

'నేను ఎన్నో పాత్రలను పోషించియున్నాను. గాని యిందులోని పాత్ర నన్ను ఉక్కిరి బిక్కిరి చేసింది. నా మనస్సుకు హత్తుకుపోయింది. మరువలేను ఈ పాత్రను; మరపురాదు ఈ పాత్ర.' ఈ మాటలను నాయిక పాత్రధారి శారద వెల్లడించింది.

'శారద' నాయకుడిగా శోభన్‌బాబు, అతగాడి అర్ధాంగిగా జయంతి, నటిస్తున్నారు. ముఖ్యపాత్రలను సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు పోషిస్తున్నారు.

'డిశంబరు 12 నుండి జనవరి 3 వరకు రాజమండ్రి సమీపాన జరిగిన షూటింగుతో, చిత్రం దాదాపు పూర్తయింది. మరొక్కపాట చిత్రీకరణ మాత్రం మిగిలియుంది' అన్నారు నిర్మాత రాఘవరావు.

టీమ్ స్పిరిట్‌వున్న కొద్ది సంస్థలలో అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైసెస్ ఒకటి.

నీడలేని ఆడది!


నవశక్తి ప్రొడక్షన్స్ పూర్తిరంగుల్లో ప్రారంభించిన చిత్రం షూటింగు పూర్తయింది. పర్వతనేని గంగాధరరావు నిర్మించిన ఈ చిత్రానికి 'నీడలేని ఆడది' అన్న పేరును పెట్టారు. ఈ చిత్రానికి విద్వాన్ కణ్వశ్రీ రచనను, సత్యం సంగీతాన్ని, ఎస్. ఎస్. లాల్ ఛాయను, సూరన్న కళను నిర్వహించారు.

ఈ చిత్రంలో పాత తారలు కనిపించరు. అందరూ కొత్తవారే. నాటకానుభవం వున్న వారిని, తెరకు పనికివచ్చేవారిని ఆంధ్రదేశం పర్యటించి, ఎన్నుకున్నారు నవశక్తి గంగాధరరావు, ఈ చిత్రం జోతీద్వారా విడుదలవుతుంది. రషస్ చూసిన తనకు పరిపూర్ణ తృప్తి యేర్పడింది, అన్నారు నిర్మాత. ఈ చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడు.

స్టుడియో జోలికి వెళ్లకుండా, ఆంధ్రదేశంలోని ముఖ్యనగరములందు వెలసియున్న భవంతులందు పూర్తి షూటింగును జరిపించడం ఈ చిత్రంలోని విశేషం. ఇలా జరగటం యిదే ప్రథమం.

ఈ చిత్రంలోని నాయికపాత్రను కుమారి ప్రభ, నాయక వేషాన్ని నరసింహరాజు ధరించారు. సహాయభూమికలను సమర్థవంతులైన నటీ, నటులు పోషించారు.

నవశక్తి తలపెట్టిన యీ మంచిపనికి, ప్రేక్షకులు అండగా నిలబడి చిత్రాన్ని ఆదరిస్తే, పరిశ్రమలో మరికొందరికి ఇలాంటి ప్రయోగంచేసే ధైర్యం వస్తుంది.



సుందరం మూవీస్ 'ఊరికి ఉపకారి' విడుదల సందర్భంలో విజయవాడ హోటల్ నటరాజ్‌లో జరిగిన ఇష్టాగోష్ఠిలో సంగీత దర్శకుడు సత్యం, నిర్మాత ఎం. ఎస్. రెడ్డి, చలం, దర్శకుడు కె. ఎస్. ఆర్. దాస్.

బి. వి. బిజీ!

'మట్టిలో మాణిక్యం' విజయం ఆ చిత్రదర్శకుడు బి. వి. ప్రసాద్‌కి కొత్త బాటను యేర్పరుస్తుంది. అనుకున్న వ్యక్తులు అనేకులు వున్నారు. వారు అనుకున్నవి, యిప్పుడు నిజం అయ్యాయి. ఇప్పుడాయన మూడు చిత్రాలకు దర్శకులయ్యారు.

అంతా కొత్తవాళ్లు నటించిన నవశక్తి కలర్‌చిత్రం ఒకటి. శ్రీ భాస్కరచిత్ర నిర్మించే చిత్రం మరొకటి.

ఈ సంస్థకు పుండరీకాక్షయ్య అధినేత. ప్రధాన పాత్రలను ఎన్టీరామారావు గుమ్మడి పోషిస్తారు. ఈ చిత్రానికి గొల్లపూడి మారుతీరావు రచన. టి. వి. రాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. నటరత్న అంగీకరించిన కొత్త చిత్రాల్లో యిదొకటి.

దర్శకుడు బి. వి. ప్రసాద్ ఫల్గుణా కంబైన్స్‌వారి 'రాముడే దేముడు' చిత్రాన్ని చిత్రీకరిస్తున్నారు. పి. ఏకామేశ్వరరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాజశ్రీ రచన, మధు ఛాయను, సత్యం సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో వాణిశ్రీ, చలం, నాగయ్య, ఎస్వీరంగారావు ముఖ్యపాత్రధారులు. ఎం. కె. రాధా నిర్వహణలో రయారావ్వ యీ చిత్రం లక్ష్మీద్వారా విడుదలవుతుంది. ఇప్పటికి రెండుసెట్లలో షూటింగు జరిగింది. ఒకపాట, చలంపై చిత్రీకరించడం జరిగింది. ఈ చిత్రాన్ని ఏప్రిల్‌లో విడుదల చెయ్యాలని వుంది; నిర్మాత ఏకామేశ్వరరావుకు.

హనుమాన్‌గా చలం!

'రాముడే దేముడు' చిత్రంలో చలం రామభక్తుడు, హనుమాన్ పాత్రను పోషిస్తున్నారు. రావణాసురుడి వేషాన్ని నాగేష్ వేస్తున్నారు.

ఈ చిత్రంలో సెడుని మిషాలపాటు 'లంకాదహనం' దృశ్యనాటిక ఒకటుంది. కొవరాజా


శుభ్రమైన బట్టలను ధరించే

రెండు కోట్లకు పైగా ప్రజలు

501 సబ్బును మాత్రమే

ఉపయోగిస్తున్నారు.

- వారికి తెలుసు. 501 సబ్బుతో ఉతికిన బట్టలు శుభ్రంగా, కాంతివంతంగా ఉంటాయని.
- 501 సబ్బుతో ఎక్కువ బట్టలు ఉతకవచ్చు మరియు వాటిని రాతిమీదవేసి కొట్టవలసిన పనిలేదు.
- 501 సబ్బు మిగతా సబ్బులకంటె ఎక్కువ రోజులు వస్తుంది.



కోట్లకొలది ప్రజలకు పసందైన
సబ్బును మీరూ వాడండి

BENSON 4646 TEL

ప్రాశారు దీనిని. ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించే దృశ్యాల్లో యిదొకటి.

సినిమా

పంతులమ్మగా జయలలిత!

శ్రీ రమణచిత్ర యింటర్నేషనల్ నిర్మించిన 'దేవుడమ్మ' చిత్రంలో చలం సరసన జయలలిత నటించింది. ఇందులో యీమెది పంతులమ్మ వేషం. చలం చెల్లెలి పాత్రను లక్ష్మి పోషించింది. తన నటజీవితంలో మరపురానిపాత్ర యిది, అంటూంది లక్ష్మి.

'దేవుడమ్మ' చిత్రంలోని పాటలు, వాటికి నృత్యం సమకూర్చిన మెట్టులు, శ్రోతలను హిట్టెట్లో చేస్తాయి. ఈ చిత్రానికి కె. వి. నందనరావు దర్శకుడు. రాజశ్రీ రచన్ను, మధు ఛాయను నిర్వహించారు. శ్రీ ఫిలింస్ విడుదల.

దీని తర్వాత 'మంచినీళ్ల మంగయ్య' నిర్మాణం ప్రారంభం అవుతుంది, అన్నారు సంచలన నటుడు చలం.

నిజరూపాలు

'దేవుడమ్మ' దర్శకుడే యీ చిత్రానికి నిర్దేశకుడు. అంటే నందనరావు అన్నమాట.

ఉదయభాను ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రం యిది. పరిశ్రమయొక్క అనేకశాఖలను ఒక పట్టుపట్టిన ఆనందమోహన్ యీ సంస్థకి మేనేజింగ్ పార్ట్‌నర్‌గా వుండడంవల్ల, నిర్మాణం క్రమశిక్షణతో సాగుతూవుంది.

సినిమా విడుదలకు ముందే, రషస్ స్థితిలోనే ప్రాతికేయులకు 'నిజరూపాలు' చూపించి, వారి సూచన సలహాలను పాటిస్తాను అని చెప్పిన ఒకే వ్యక్తి కె. వి. నందనరావు అనుకుంటాను.

కథ

డబ్బు, డబ్బు! దానికోసం ఎలాటి దారుణం చెయ్యడానికైనా వెనుకాడరు మానవులు. స్వార్థంతో యీ మానవ సముదాయం పేరుకొనియుంది.

జమిందారు ఆస్తికి ఎసరుపెట్టాలని ఎందరెందరో ఎన్నో రకాల ప్రయత్నాలు పన్నుతారు. ఆత్మీయులనుకున్నవాళ్లు అనుకూల శత్రువు లవుతారు. అయినవాడు, అనుకున్న పెద్దకొడుకు ప్రేమించిన వనిత కోసం యిల్లు వదలి వెళ్ళాడు. ఆ అదను చూచి, జమీందారును హత చేశారు, ఎవరో. ఆ నేరం పెద్దకొడుకుపై పడింది.

హత్య చేసింది ఎవరు? అసలు యింతటి ఘోరాన్ని తలపెట్టిన దెవరు? అసలైన నేరస్తులను పట్టుకోవడం ఎలా? అంటూ పెద్దకొడుకు, అతడి భార్య పరిశోధన ప్రారంభించారు? హంతకుడ్ని పసిగట్టి పట్టుకున్నారా? అతడు ఎవరు? ఈ ప్రశ్నకు సమాధానమే 'నిజరూపాలు' చిత్రం. ఈ చిత్రాన్ని బి. సరోజినీ సీతారామ్, కేశవరాయుడు నిర్మిస్తున్నారు. లక్ష్మి నారాయణ విడుదల.

ఎస్వీఆర్-రామకృష్ణ

'నిజరూపాలు' చిత్రంలో తండ్రిగా ఎస్వీరంగారావు, (మొదటి భార్య) కుమారుడిగా రామకృష్ణ నటిస్తున్నారు. రామకృష్ణ వలచిన వనితగా విజయనిర్మల కనిపిస్తుంది. సూర్యకాంతం, రంగారావుకు రెండవభార్య. ఆమె కడుపున రాజబాబు పుట్టాడు. ఆమె సోదరుడు వేషం నాగభూషణంది. విజయనిర్మల తండ్రిపాత్రను అల్లు రామలింగయ్య ధరిస్తున్నారు. సహాయపాత్రలను ప్రభాకరరెడ్డి, జయకుమారి, నిర్మల, సుజాత, సూర్యకళ పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆదివిష్ణు మాటలను హనుమంతరావు సంగీతాన్ని



'తాతా-మనవడు'లో రాజబాబు అంజలీదేవి.

నేమకూరుస్తున్నారు. కథను 'గొప్పవారి గోత్రాలు' శేషగిరిరావు వ్రాశారు.

వారసురాలు విజయనిర్మల

హరికృష్ణా ఫిలింస్ నిర్మిస్తున్న 'వారసురాలు' చిత్రం ఎనిమిది రీళ్లు వచ్చింది. టైటిల్ పాత్రను విజయనిర్మల పోషిస్తుంది. రవుడీ రత్తయ్యగా రామకృష్ణ నటిస్తున్నారు. ఒక ముఖ్యభూమికను ఎస్వీరంగారావు ధరిస్తారు. ఈ చిత్రానికి ఎడిటింగు, దర్శకత్వంను బి. హరినారాయణ చూస్తున్నారు. ఈ చిత్రంద్వారా జయరేఖ (ఫణిశ్రీ) అనే కొత్తనటిని, రెండవ నాయికగా పరిచయం చేస్తున్నారు, నిర్మాత బి.వి. కృష్ణమూర్తి.

'ఇల్లాలు' హీరో కె. వి. నాగేశ్వరరావు చేత ఈ చిత్రంలో విలన్ వేషం వేయిస్తున్నారు, నిర్మాత.

బాలయోగి

ఎడిటరు+డైరెక్టరు అయిన బి హరినారాయణ చేస్తున్న మరొక చిత్రం యిది. ఈ చిత్రం షూటింగు డిశంబరు 30 న గోల్డెన్ స్టుడియోలో ప్రారంభమైంది.

అమర్‌చంద్ మూవీస్ నిర్మించే చిత్రం యిది. పేరునుబట్టి యిదొక భక్తిరసంతో కూడిన కథ అని తెలుస్తుంది గదూ! ఈ చిత్రాన్ని నటుడు అమర్‌నాథ్ పూజ్యశ్రీ కృష్ణానందస్వామి ఆశీర్వచన బలంతో మొదలెట్టారు.

'బాలయోగి' చిత్రానికి రాజశ్రీ రచనన్ను, సత్యం సంగీతాన్ని, అప్పారావు ఛాయను, దిలీప్‌సింగ్ కళను నిర్వహిస్తున్నారు కథానాయకుల పాత్రను అమర్‌నాథ్, రామకృష్ణ పోషిస్తున్నారు.

'నర్తకి - గృహిణి'

ఈ చిత్రంలో నర్తకిగా, గృహిణిగా విజయనిర్మల నటిస్తూంది. ముఖ్యభూమికలను గీతాంజలి, ఛాయాదేవి, అల్లు రామలింగయ్య, కె కె. శర్మ ధరిస్తారు.

మొదటి షెడ్యూలు 8 రోజులు జరిగింది రెండుపాటలు చిత్రీకరింపబడ్డాయి. ఒకటి విజయనిర్మలపైన, మరొకటి అమర్‌నాథ్‌పైన.

'అమరసందేశం' అమర్‌నాథ్ 'బాలయోగి'ద్వారా మరొక పూవు పూపాలి.

'తాతా—మనవడు'లో విజయనిర్మల

ఎంతో వైవిధ్యమున్న పాత్రను అత్యద్భుతంగా పోషించింది, అన్నారు ఆ చిత్రకథకుడు దాసరి నారాయణరావు.

తాతగా ఎస్వీరంగారావు ఆ పాత్రలో లీనమై నటించారు, అన్నాడు మాటలకర్త దాసరి.

టిపికల్ వకీలుగా మ్మడి గుగొప్పగా చేశారు, అన్నారు దర్శకుడు నారాయణరావు.

'ఈ చిత్రంలో సత్యనారాయణ రాజ్‌బాబు, అంజలీదేవి, రేణుక, ఎంత చక్కగా ఆ పాత్రలకు సెంయోగినారో, నేను చెపితే అతిశయోక్తి అనుకుంటారు' అని చెప్పారు ప్రతాప్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ అధినేత కె. రాఘవ.

'ఎవరికి వారేసాటి' అన్నట్టుగా రమేష్ నాయుడు, (సంగీతం), కన్నప్ప (ఛాయ) పనిచెయ్యడం కనిపిస్తుంది.

'తల్లిని, తండ్రిని మరచి, షోకులకు, షికారులకు జీవితాలను అంకితం చేస్తున్న బాధ్యతారహితులైన వ్యక్తులకు ఈ కథ ఒక గుణపాఠం అవుతుంది.'

అసభ్యతగాని, వ్యంగ్యతగాని లేని (పరిశుభ్రత వున్న) చక్కటి చిత్రంగా 'తాతా—మనవడు' రూపొందించబడింది. తారకరామా విడుదల.



'రామరాజ్యం'లో చంద్రకళ.



'నేరము-శిక్ష'లో కృష్ణకుమారి, బాలయ్య.

శ్రీధర్ ప్రొడక్షన్స్!

సినివహా

ఈ సంస్థ నిర్మించిన మొదటిచిత్రం 'జీవితం.'

ఈ సంస్థకి 'అపురూపమైన చిత్రాలు నిర్మించాలి, అవి వీక్షించే ప్రతివ్యక్తి మెచ్చి, అభినందించాలి' అన్న ధ్యేయం వుంది. అది అక్షరాలా అవును అనిపిస్తుంది 'జీవితం' చిత్రం.

ప్రముఖ నవలారచయిత్రి వ్రాసిన 'ప్రేమ సూత్రం'యొక్క తెరరూపమే జీవితం ఈ చిత్రానికి భమిడిపాటి రచన్ను, రమేష్ నాయుడు సంగీతాన్ని, సత్యనారాయణ ఛాయాగ్రహణాన్ని చేపట్టారు. అనుభవజ్ఞుడు, ప్రతిభావంతుడు అని ఎన్నోసార్లు ఋజువుచేసిన కె. ఎస్. ప్రకాశరావు యీ చిత్రానికి దర్శకుడు. ముఖ్యపాత్రలను శోభన్, శారద, జయంతి, కృష్ణంరాజు, కె. వి. చలం, విజయభాను, రోహిణి, వివేకానంద్ పోషించారు. లక్ష్మి విడుదలచేసే యీ చిత్రాన్ని సూర్యచంద్రరావు, గిరిబాబులు నిర్మించారు.

చందన

'మా రెండవ చిత్రం 'చందన'కి సరళ స్వభావుడు, సరదాలబాబు అయిన మా గిరిబాబు దర్శకుడు,' అన్నారు సూర్యచంద్రరావు.

ముమ్ముందు నిర్మించే చిత్రాలను కూడా ఆయనే డైరెక్టు చేస్తారు. ప్రముఖ పంపిణీదారులు శివరామకృష్ణయ్యగారి ఆశీస్సులతో అతిత్వరలో 'చందన' షూటింగు ప్రారంభించదలిచాము, అని చెప్పారు ప్రసన్నవదనంతో శ్రీ సూర్యచంద్రరావు.'

ఫిబ్రవరి 9న 'రామరాజ్యం'

విడుదల చెయ్యదలిచాము, అన్నారు రామ విజేతా సోదరులు.

ఈ సంస్థ నిర్మించిన చిత్రాలన్నీ ఒక ఎత్తు; 'రామరాజ్యం' మాత్రం ఒక ఎత్తు అన్న భావం ప్రేక్షకుల్లో కలిగించే విధంగా దర్శకుడు తన సత్తాను చూపెట్టారు

బిగువైన కథ, సరైన తారాగణం దొరికినప్పుడు, చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడకుండా వుండగలదా? అదే 'రామరాజ్యం' చిత్రానికి వర్తిస్తుంది.

'మమత, అనుబంధాలకు నిలయమైన రామాపురం గ్రామం పురాణ యుగంనాటి 'రామరాజ్యం'కి ప్రతిరూపం లాంటిది. అట్టి ఆలయ సమానమైన నిలయమునందు, విధి ఆడించిన నాటక ఫలితంగా తాత్కాలిక బాధలు యేర్పడినా, చివరకి గ్రామ అభ్యుదయం కోసం అందరూ ఒకటవుతారు.' న్యాయం, ధర్మం, నిజం మనిషికి నిత్యావసరం అన్న సత్యాన్ని చాటిచెప్పే చక్కటి సాంఘికచిత్రం యిది కె. పి. ప్రభాకర్ నిర్మించిన యీ చిత్రం లక్ష్మిద్వారా విడుదలవుతుంది. ముఖ్యపాత్రలను జగ్గయ్య, ఎస్వీరంగారావు, గుమ్మడి, సావిత్రి పోషించారు.

— శ్రీనివాస్ ●



'నిండుకుటుంబం'లో విజయలలిత, కృష్ణ.

పుస్తకాలు

శ్రీ శ్రీనివాస వైభవం

కృతి కర్త: శ్రీ వింజమూరి—గోపాల కృష్ణమాచార్య, 29, ఫస్ట్ మెయిన్ రోడ్డు, గాంధీనగర్, మద్రాసు—20. పాకెట్ సైజు 75 పేజీలు. అమూల్యము.

ఏడు కొండల వాడు, ఏటికోళ్ళు, చెల్లించేవారి కోరికలను ఈడేర్చే వేలుపని పేరు పొందాడు. అందువల్ల ఆయన భక్తులు ఆసేతు హిమాచలం ఉన్నారు. గేయాల మూలంగానూ, సంకీర్తనల ద్వారానూ, వచన పద్ధతినీ, పద్య రూపంగానూ, ఆయనను స్తుతించిన కవులు నాటి నుండి నేటి వరకు ఉన్నారు ఆ శ్రీనివాసుని భక్తులైన శ్రీ గోపాల కృష్ణమాచార్య, యేడు కొండల వేల్పునకు ఏడు పదులు, పద్యాలు ఈ కృతి మూలాన సమర్పించు కున్నారు. ప్రతీ పద్యం చివరా శేష శైలేశ! జగదీశ! శ్రీనివాస!' అనే మకుటం కూర్చబడి ఉన్నది

ఇందులో ఉండే పద్యాలలో శ్రీ గోపాలకృష్ణమాచార్యగారు హృదయ గతమైన తమ ఆవేదనను దేవుడైన శ్రీనివాసునకు విన్నవించు కుంటున్నారు. పద్యాలు సులభ శైలిలో, రసవంతంగా కూర్చబడినవి తమ రచనకు సీస పద్యాన్ని గ్రహించడం కూడా ఉచితంగానే ఉన్నది మచ్చునకు ఒక పద్యం.

'తండ్రివాడవు నీవు' తనయుండ నేనౌదు
రక్షకుండవు నీవు రక్ష్యుడేను,
శేషి వీవౌదువు శేష భూతుడ నేను
భర్తవౌదువు నీవు భార్య నేను
జ్ఞానమ్ము నీవౌదు జ్ఞాత నౌదును నేను
స్వామివి నీవు సేవకుడ నేను
ఆధార మౌదు వీ వాధేయమును నేను
దేహి వౌదువు నీవు దేహమేను
భోక్త వీవౌదు వరయంగ భోగ్యమేను
కలవు నవ విధ సంబంధములు మనలకు
నన్ను వీడంగ జెల్లునే నళిన నాభ!
శేషశైలేశ! జగదీశ! శ్రీనివాస!

ఇందలి పద్యాలన్నీ సులభ శైలిలో ఉండడం వల్ల అందరికీ అర్థం కాగలవు. భగవద్విషయకమైన ఇట్టి రచన చేసి, విద్వత్సభలో వినిపించి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారిచే శ్రీ గోపాల కృష్ణమాచార్య, 'భగవత్కవి' బిరుదాన్ని సంపాదించారు. నాకు తెలిసి నంతవరకూ ఈ బిరుదు విజయ నగర ప్రభువు ఆనంద గజపతి మహారాజులుంగారి ఆస్థాన విద్వాంసులు శ్రీమాన్ ముడుంబై నరసింహాచార్య స్వామివారికి మాత్రమే యీ బిరుదం ఉండినది. తన రచనను భగవత్పరంగా జరిపిన ఈ కవికి ఈ బిరుదు తగి ఉన్నదనే నా ఆశయం.

—"గౌతమ"

'దేవుని దృష్టిలో అంతా సమానులే'

పబ్లికేషన్స్ డివిజన్, రేడియో, సమాచారమంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వం, పేజీలు 134, వెల రూ 2

'పూర్వాచార పరులైన హిందువులు హరిజనుల్ని దారుణంగా నిర్లక్ష్యం చేశారు. అయినప్పటికీ అతను హిందూమతాన్ని యెందుకు అంటి పెట్టుకుని వున్నడా? అన్నది ఆశ్చర్యం కలిగిస్తుంది.' (పేజీ 23)

దేవుని దృష్టిలో అంతా సమానులే, కానీ దేవుడు సృష్టించిన మానవుడే యీ అంతరాలను సృష్టించాడు, అతని దృష్టే వక్రించింది. 1921 నుంచి 1947 వరకూ 'హరిజన్' 'యంగ్ ఇండియా' మొదలైన పత్రికలలో జాతిపిత మహాత్మా గాంధీ ప్రచురించిన రచనల సంకలనం యీ పుస్తకం

'చండాలుడు బ్రాహ్మణుని కంటె తక్కువ వాడైనట్లు భగవద్గీత యే సందర్భంలోనూ ప్రబోధించ లేదు.'

'వేశ్య అయినా, చండాలుడైనా తన హృదయాన్ని పునీతం చేసుకున్నట్లయితే మోక్షాన్ని సాధించవచ్చునని బోధించినది బ్రాహ్మణులే.'

'బెంగుళూరులో కొందరు భారతీయ క్రైస్తవులు నేను సంతోషిస్తాననే వూహతో రాయబారం వచ్చారు నా వద్దకు. నేను వాళ్లతో అన్నాను— యిది బేరాలు సాగించే విషయం కాదు, యిది హిందువులు తమలో తామే సర్దుబాటు చేసుకోవాల్సిన విషయమని'

'హిందూ మతంలో ఒక గొప్ప సంస్కరణ జరుగుతున్న తరుణంలో క్రైస్తవ మిషన్లు, ముసల్మానులు, తమ మతాను యాయుల సంఖ్యను వృద్ధి చేసుకోవాలనే వుద్దేశ్యం విరమించుకోవాలి' ఈ హెచ్చరికకు యెప్పుడూ విలువ వుంది.

హిందూ మతాన్ని క్షుణ్ణంగా అర్థం జేసుకోని అగ్ర కులాల వారు, ఏదో 'పర' వల్ల యితర మతాలను స్వీకరిస్తూ, 'హిందూ మతం యింతకాలం మాకేం చేసిందని' ప్రశ్నిస్తూ తమ తర్యను సమర్థించుకో చూసేవాళ్ళు, 'హిందూమతం మీకేం చేసింది? మా మతం మీకన్నీ చేసిపెడుతుంద'నే వాళ్ళు— అందరూ చదవాల్సిన పుస్తకం యిది కానీ అనువాదం కొన్నిచోట్ల నట్టుకొడుతూ కష్ట పెడుతుంది.

'విద్యా విషయాలలోనూ, గృహ నిర్మాణాది సౌకర్యాలు సమకూర్చటంలోనూ, వుపేక్షిత వర్గాలు పట్ల ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించాలి'

ఇవన్నీ యిప్పుడు ఆచరణలో పెట్టబడుతున్నయ్, ఈ విధానాల ద్వారా హిందూ మతంలో వెనుకబడిన వర్గాలు లేకుండానూ, రాకుండానూ చూడాలి. అప్పుడే హిందూమతం నిజమైన వుచ్చ దశను అందుకుంటుంది.

—శ్రీనాథుడు

ఇద్దరు రచయిత్రులు, మూడు నవలలు:

1. **అంధకారంలో** క్రౌన్ అక్టావో 479 పేజీలు. వెల: రు 9. రచన: శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ. ప్రచురణ: స్వీట్ హోం పబ్లికేషన్స్ 5—4—776, అబిడ్స్, హైదరాబాద్—1

2. **మనసు చూపిన బాట—గృహలక్ష్మి** ఏమెస్కో పాకెట్ బుక్ — 280 పేజీలు వెల రు. 2 50, రచన: శ్రీమతి సి. ఆనందారామం, ప్రచురణ: యం శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మద్రాసు, సికిందరాబాద్.



పూనా ఆంధ్రసంఘంవారు యిటీవల కుమారి వెల్లోరాడై నిర్మల భరతనాట్య ప్రదర్శన ఏర్పాటుచేసిన సందర్భంలో తీసిన చిత్రం. ఈ సందర్భంగా సంఘంవారు ఒక సావనీర్ కూడా విడుదల చేశారు.

అంధకారంలో. ఆ అంధకారంలో.. సంఘానికీ, ప్రభుత్వానికీ కనపడని ఆ గాఢాంధకారంలో, ఒకవేళ, కనపడ్డా ఎవ్వరూ పట్టించుకోని ఆ కటిక చీకటి రాత్రిలో — ఆ కాళరాత్రిలో ఒక పువ్వు పూసింది. ఆమే చిన్నరాజేశ్వరి.

ఆమెకు తండ్రి ఉన్నాడు. కాని— అతనికి కూతురు అక్కరలేదు. తల్లి —రాజేశ్వరి ఉండేదే కాని చచ్చిపోయింది 'నే చచ్చిపోయాక నా బిడ్డకి తల్లివీ, తండ్రివీ, భగవంతుడివీ అన్నీ నువ్వే' అని అప్పలకొండ చేతుల్లో ఆ నిసుగును పెట్టిపోయింది రాజేశ్వరి. ఇది చిన్నరాజేశ్వరి కథ.

ఇరవై తొమ్మిదేళ్ల వృద్ధురాలు రాజేశ్వరి. పన్నెండు సంవత్సరాల పాటు శరీర వ్యాపారం చేసింది. పదిహేను సార్లు కడుపులు దించుకుంది వికృతమయిన రోగాలు ఎన్నో అనుభవించింది ఇది రాజేశ్వరి వ్యథ. ఈ వ్యథకి కారకులెవరు?—

ఆమె తల్లి రాధా?— రాధ ప్రేమించిన, రాముడా?—అనాథగా అలమటించిన కన్నకూతుర్ని—రాధని చేరదియ్యని ఆమె తండ్రా? రాధ పోషణ భారం వహించి, ఆమెనీ, ఆ తరవాత 'ఆమెకు' కూతురుయిన రాజేశ్వరినీ విలాస వస్తువులుగా వాడుకున్న పెద్దిరాజా?— పెళ్లి చేసుకుని సుఖపెడతానని మాట యిచ్చి, మాట తప్పి ఆమె జీవితంతో చెలగాటమాడిన రాఘవరావా?— ఆమె కాపరం చూసి, కళ్లలో నిప్పు లోసుకున్న పార్వతమ్మా?— ఆమె అందాన్ని ఆస్వాదింప వచ్చిన సత్యన్నారాయణా? —జీవనోపాధికి దారి చూపించిన సుబ్బమ్మా?, —ఎప్పుడూ ఒక్కలా ఆదరించిన అప్పలకొండా?

ఆరా తీస్తే అందరూను. లేకుంటే ఎవరూ కాదు.

రాజేశ్వరి తల్లి —రాధ పెద్దిరాజుకు ఉంపుడుగత్తెగా మాత్రం ఉండిపోయింది. కాని — రాజేశ్వరి ప్రపంచంలో మొగరాయుళ్ల నందర్నీ చూసింది. వాళ్ళందరికీ సుఖాన్నిచ్చింది వాళ్లందరి కౌగిళ్లలోనూ ఇమిడిపోయి అందరి రోగాలనూ తనలో జీర్ణం చేసుకుంది ఆమెలో సంతోషమూ, విచారమూ అన్నీ చచ్చాయి.

ఆమెనే పురుగును చూసినట్టు చూసిన సమాజం ఆమె కూతురు —చిన్నరాజేశ్వరికి మాత్రం సానుభూతి నిస్తుందా?— అందుకే తన వారసురాలుగా ఆ పసికందుని అప్పలకొండ చేతుల్లో పెట్టి పోయిందామె.

నర్తకి అన్నట్టు— ఈ నవల చదవాక 'రాజేశ్వరి కూతురుంది చూశారూ? ఆ చిన్నిముండని లోకం చితకతొక్కకుండా నేనేవిధంగా సహకరించగలిగినా సిద్ధమే' అని ముందుకువచ్చే వాళ్లెంత మంది ఉన్నారూ?—

హస్తకాలు

తెలుగు నవలా సాహిత్యానికి 'అంధకారంలో..' ఒక కొత్త వెలుగు.

* * *

'నాకు నీ మీద వున్నది ప్రేమకాదు పగ, ద్వేషం, కసి అమాయకురాలయిన మా అమ్మ మీద అపనిందలు వ్యాపింప చేశావు ఆడిపోసుకున్నావు అలాంటి అపనిందలకే నువ్వూ ఆహుతయి మగ్గిపోతుంటే చూడాలని నా ముచ్చట. మా అమ్మ నాకు దూరం కావటానికి కారకులెవరు?— నువ్వు నువ్వే నీ కారణంగా అమ్మకు అంత్యక్రియ లయినా చెయ్యలేకపోయాను అందుకే నువ్వు కుమిలి కుమిలి ఏడవాలి ఈ క్షోభ నీకు తెలిసి రావాలి'' అని అక్కసు వెళ్లగక్కాడు దాశరథి తనను మనసారా ప్రేమించిన వాణిని ఛీ అని చీదరించుకున్నాడు. మోసం చేసి ఆమె మనసు ముక్కముక్కలు చేశాడు.

చివరికి తెలిసి వచ్చింది— తను మోసం చేసింది వాణిని కాదు తనను తానే మోసం చేసుకున్నాడు. వాణిని ఎంత ద్వేషించాడో, ఎంత దూరంగా తోసివేశాడో, అంత దగ్గరగా — ఆమెకు అంత చేరువగా రావటానికి —ఆమెను, ఆమె పవిత్ర హృదయాన్ని, ఆమె మనసులోని అగాధాన్ని అర్థం చేసుకునేందుకు అంత తహతహలాడిపోయాడు, దాశరథి

వాణికి ఆమె చెల్లెలు రాధ తోడు ఈ అక్కాచెల్లెళ్ల గాథ ఇందులో ఒక జోడు ఇద్దరి మనుగడలు జోడుగా నడిచినా ఎవరి మనసు బాట వారిదే ఎవరి అదృష్టం వాళ్లదే

అయినా — ఆనందారామం కలంలో వాణి ఒక వినూత్న సృష్టి.

—ఇది మనస్సు చూపిన బాట.

* * *

అమ్మ అని పిలవటానికి అర్హురాలు కాదామె ఆమెను నేను ద్వేషిస్తున్నాను తీవ్రంగా ద్వేషిస్తున్నాను నాకే కనక శక్తి వుంటే నా చేతులతో ఆమె పీక నులిమి పారేద్దును కాని— మా నాన్నగారు నా చేతులు బంధించి వేశారు నా ప్రాణ మున్నంతవరకు ఆవిడకి ఏ లోటూ రానివ్వను ''— ఇది కూతురు కుసుమ తన సవితి తల్లి వీణాధరిని వేసిన అంచనా.

'ఆమె నిన్ను అభిమానిస్తోంది నీ కాలు పోయినందుకు ఎంతో బాధపడింది తన రక్తం ఇచ్చి అయినా నిన్ను దక్కించుకోవాలని తాపత్రయ పడింది' ఇది వీణాధరిని గురించి రఘు వెల్లడించిన సత్యం

వీణాధరి రఘుని మనసారా ప్రేమించింది కాని పెళ్లాడలేకపోయింది. ప్రభాకరరావుని పెళ్లాడింది కాని ప్రేమించలేకపోయింది ప్రభాకరరావు ప్రమాదవశాత్తు మరణించాక రఘుని పెళ్లాడదామని ఉబలాట పడింది కాని రఘు మరొక మగువకు మూడు ముళ్ళూ వేసేశాడు.

కథ మరెన్నో మలుపులు తిరిగాక—'రఘూ! నువ్వు నా ఊపిరివి నా ప్రాణానివి నా సర్వస్వమూ నువ్వే అయినా నేను నీకేమీ కాను. మానవుడి సామాజిక జీవనానికి ప్రథమిక చిహ్నం గృహం. గృహలక్ష్మిగా అతని జీవితాన్ని పాలించే అధికారం అతని భార్యకు మాత్రమే వుంది' అని వీణాధరి తను జీవితంలో నేర్చుకున్న గుణపాఠం— లోకానికి ఒక సందేశం.

—శివకుమారి ●

బాలయోగీశ్వర్

(37వ పేజీ తరువాయి)

వుంది. మరి బాలయోగీశ్వర్‌ని వయసు పదనాల్గు సంవత్సరాలే గదా!

కీర్తిశేషులయిన తన తండ్రిపేరుమీద ఢిల్లీ రామలీలా మైదానంలో జరిగే 'ప్రపంచశాంతి సమావేశా'నికి బాలయోగీశ్వరులు వేంచేశారు. మూడు రోజులు జరిగే ఈ ఉత్సవానికి రెండులక్షలమంది ఆయన 'భక్తులు' వస్తారని అంచనా.

పశ్చిమదేశాలనుంచి భారతదేశానికి ఆధ్యాత్మిక చింతనతో వచ్చేవారు సాధారణంగా జులపాలరాయుళ్ళు. కాని బాలయోగీశ్వరుని భక్తులు అంటకత్తెర వేయించుకుని గురువుగారిని అనుసరించవలసివచ్చింది.

ఏనిమిదినెలలు అమెరికాలో ఆధ్యాత్మిక బోధచేసి తమ భక్తులను జంబోజెట్లమీద 'పుణ్యభూమి'కి తీసుకువచ్చిన బాలయోగీశ్వర్ మొత్తంమీద తనకీ, తనభక్తులకీ, తన సమాజానికి చిక్కులు తెచ్చిపెట్టాడు.

దివ్యకాంతి ఉద్యమ నినాదాలు అందించే పత్రిక 'ధర్మక్షేత్ర కురుక్షేత్ర' భారతదేశానికి బాలయోగీశ్వరుని 'రేపటి రాజా'గా పేర్కొంటోంది. (అమెరికాకు లేదా ఆ అదృష్టము!)

బయట ప్రపంచముతో సంబంధము లేకుండా 24 గంటలూ ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోగల బాలయోగీశ్వర్ కష్టనష్టాలనుంచి ఎలా తేలగలడో వేచిచూడాలి!

—టి. ప్రసాద్ ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1, and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3
Editor : S. Radhakrishna.



నటి, నర్తకి షెరిల్‌గ్రన్‌వాల్డ్‌కి వేగంగా కారు నడపటం ఇష్టంలేదు. కాని ఈమెకి వివాహాలన్నా వాటికి సంబంధించిన విషయాలన్నా ఆసక్తి ఎక్కువ.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

